THE ANDHRA PATRIKA-MADRAS.

హైదరాబాదులో మిగిలివున్న డిటిన్యూలసంఖ్య 14 మాత్రమే

—3 వ పేజీ

ఆంధ్రపత్రిక

సక్రమరూపంలో బహుస్థాన విక్రయసుంకం పునరవతరణ

—6 వ పేజీ

Regd. No. M, 1118 సంపుటం 39. సంచిక 251 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO. శనివారం 13-12-1952 వెల 1 అణా. హోలీ 0-1-2.

పార్లమెంటు ఉభయసభలకు ఖోస్లాకమిటీ నివేదిక సమర్పణ



పొట్టి శ్రీరాములుగారు. ప్రాయోపవేశం 54 వ రోజున మధ్యాహ్నం 12-30 గంటలకు తీసిన ఫొటో.

'తుదివరకూ దీక్ష సాగుతుంది'

మంత్రుల అప్రస్తుత జవాబులు

అసెంబ్లీలో ఆక్షేపణ

మదరాసు, డిశంబరు 18 అసెంబ్లీలో ఈదినం ప్రశ్నోత్తరముల సందర్భంలో కొందరు మంత్రులు తెలుగులో వేయబడిన ప్రశ్నలకు సరిగా అర్థం తెలియకపోతే నోటీసుమ అయినా అడగకూడదు లేదా ప్రశ్నను తిర్గురాచేయించుకొని అయినా జవాబు చెప్పాలిగాని "చాంతాడెక్కడుందంటే కొండపీడు వాళ్లా గూరం ఉన్నదని" చెప్పేట్లు అప్రస్తుతమైన సమాధానాలు యివ్వరాదని శ్రీ కృష్ణస్వామిగారు పాయింట్ ఆఫ్ ఆర్డర్ మూలాన ఆక్షేపణ తెలిపారు. స్పీకరుగారు మంత్రు లేవిధమున సమాధానమివ్వాలని తెలపటానికి తన చేయి బాణాలరం లేదని మంత్రుల వైఖరి పట్ల అభ్యంతరం లేకపోతే బడ్జెటు సమావేశంలో ఒకకోత తీర్మానం ప్రతిపాదించి ప్రభుత్వమును ఓడించుటకు ప్రయత్నించవచ్చునని సలహాఇచ్చారు.

పొట్టిశ్రీరాములుగారిసంకల్పం: ధైర్యచర్యలుకూడదనిహెచ్చరిక

మదరాసు, డిశంబరు 12 : "నేను పూర్తిగా గాంధీగారి పద్ధతుల్లో యీ ఉపవాసాన్ని తుదివరకూ సాగించదలిచాను. ఈ సందర్భంలో ఎక్కడా ఏవిధమైన చర్యలు జరగరాదని నేను విన్నవిస్తున్నాను. కొన్ని దౌర్జన్య చర్యలు జరుగుతున్నట్లు వింటున్నాను. అట్టివి ఎంతమాత్రం జరగకూడదు" అని శ్రీ పొట్టి శ్రీరాములుగారు నిన్న సాయంత్రం శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులుగారు తమను దర్శించినప్పుడు అత్యంత హీనస్వరంతో మాట్లాడుతూ చెప్పారు తమకు స్పృహతప్పడం సంభవిస్తే ప్రాయోపవేశానికి భంగం కలిగించేవని ఏదీ చేయవద్దని వైద్యబృందానికి ప్రత్యేక విజ్ఞప్తి చేశారు వీరి పరిస్థితి క్షణం క్షణం క్షీణించి ప్రమాదకరంగా పరిణమిస్తున్నది.

శ్రీ ప్రకాశంగారు నిన్న సాయంత్రము రెండు గంటలకు శ్రీరాములుగారిని చూడటానికి వెళ్లారు. శ్రీరాములుగారి మంచానికి కాళ్ళవైపున్న కుర్చీలో శ్రీ ప్రకాశంగారు మరికొంచెం ప్రక్కగా శ్రీ పాంబమూర్తిగారు ఆసీనులైనారు.

ప్రకాశంగారు వచ్చారని వారి మేనల్లుడు శ్రీ యన్. ఆర్. గుప్తాగారు చెప్పేసరికి చేతులు పైకెత్తి నమస్కరించారు. రెండు నిమిషాల పాటు అంతా నిశ్శబ్దంగా వున్నారు తరువాత శ్రీరాములుగారు మాట హీనస్వరంగా వచ్చినందున, వారిమేనల్లుడు ప్రకాశంగారికి వారన్నమాటలను పైకి చెబుతూవచ్చారు. గొంతుక పుండుగా ఉన్నది. శ్రీరాములుగారు పంతులుగారికి యీమాటలు తెలియజేశారు: అందరూ అనేకవిధాల అనుకొంటున్నారు. ఎవరన్నా ఎవరు కాదన్నా నేను సంపూర్ణంగా గాంధిగారి పద్ధతులపై యీకార్యాన్ని సాధించేవరకు ఉపవాసం చేయబూనుకున్నాను. కనుక నాఉపవాసం సఫలమయ్యేవరకు సాగిస్తాను.

ఎట్టి హింసాత్మకమైన పనులుగాని జరుగకూడదు. అట్టివి యేదైనా జరిగితే వాటికి బాధ్యత ప్రభుత్వానిదే. దురంతాలకు పూనుకుంటే భావి ఆంధ్రరాష్ట్రానికి విఘ్నం. కాబట్టి శక్తియుతంగా ఆంధ్రులు తమ హక్కులను సాధించుకోవాలి. దురంతాలు చేసేవారిని కనిపెట్టాలి ప్రజలు ఎంతమాత్రము మోసపోరాదు. ఇపుడు కొందరు వాయకులు, పార్టీలు, ప్రజలను భ్రమపెట్టవచ్చు అయితే పగలురాత్రి కాగు రాత్రిపగలు కాదుకదా?" తరువాత శ్రీరాములుగారు యీ లోకం

(2-వ పేజీ చూడుడు)

'దీక్షవిరమించివాయ కులకుఅవకాశంఇవ్వండి'

శ్రీరాములుగారికి హైద్రాబాద్ ముఖ్యమంత్రితంతి

హైదరాబాదు, డిసెంబరు 11 · "ఉపవాసం విరమించాలని కోరుతూ హైదరాబాదు ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణరావుగారు పొట్టి శ్రీరాములుగారికి ఒక తంతి ఇచ్చారు.

"మీ ఉపవాసదీక్ష దేశానికంతా ఆందోళనమూ, మనకక్కేశాన్ని కలిగిస్తున్నది. పరిహర్దు నిర్ణయసంఘాన్ని వెంటనే ఏర్పరచుటకున్ను, హామీయిచ్చినప్రకారం తిగినటువంటి ఇతర చర్యలు తీసుకొనుటకున్ను పండిట్జీ సిద్ధంగాఉన్నారు. కాబట్టి దయచేసి ఉపవాసం చాలించి వాయకులందరికీ ఒక అవకాశిమి"మ్మని రామకృష్ణరావుగారు ఆ తంతిలో శ్రీరాములుగారిని కోరారు.

పరిహర్దు నిర్ణయసంఘం తక్షణం నిర్మిస్తానని, నిర్వివాదప్రాంతాలతో ఆంధ్రరాష్ట్రాన్ని తక్షణం నిర్మించడానికి సిద్ధంగా ఉన్నానని పండిట్ నెహ్రూ హామీయివ్వడం ఆయన లక్ష్యసాధనకు అనుగుణమైన చర్యయే కాబట్టి శ్రీరాములుగారిచేత ఎలాగైనా ఉపవాసం విరమింపజెయ్యమని రామకృష్ణరావుగారు ప్రకాశం, బులుసు పాంబమూర్తి, ఆంధ్రమహాసభ అధ్యక్షులు హరిసర్వోత్తమరావుగార్లకు కూడ తంతులిచ్చారు.

భారత-పాకిస్తాన్ సంబంధాలు

పాక్ ప్రధానమంత్రి అభిభాషణ

లండన్, డిశంబరు 11. కాశ్మీరు సమస్య సంతృప్తికరంగా పరిష్కారం కానంతవరకు ఇండియా, పాకిస్తాన్ల మధ్య సహవాసం అంటూ పొసగదని నేడు ఇచ్చట ఒకసభలో పాక్ ప్రధాని ఖ్వాజా నజీముద్దిన్ వ్యక్తంచేశారు

ఆసియాలో శాంతి వుండాలంటే, ఇండియా పాకిస్తాన్ల మధ్య సహవాసం వుండాలి ఆ సహవాసం మరి కాశ్మీర్ సమస్య తేలితేనే కుదరదు. పైగా ఈ సమస్యను తేల్చకపోతే త్వరలో ప్రపంచ శాంతికి భంగం వాటిలే సూచకాశం వుంది అంగువల్ల సమితి దీన్ని వెంటనే పరిష్కరించాలి అని ఆయన అన్నారు.

కార్మిక భీమా పథకం

మంత్రి గిరిగారి ప్రసంగం

న్యూఢిల్లీ, డిసెంబరు 11 : భారతి ప్రభుత్వ కార్మిక శాఖామంత్రి శ్రీ వి. వి. గిరిగారు ఈవేళ యిక్కడి కార్మిక భీమాసంస్థ రజత సమావేశంలో ఉపన్యసిస్తూ, కార్మిక భీమా పథకాన్ని నిర్వహించడానికి కావలసిన వ్యవస్థ అంతా తయారై సిద్ధంగా వుందనీ, ఈ పథకం ఢిల్లీ కాన్పూర్ లలో ఇదివరకే అమలు జరపబడిందనీ చెబుతూ, కార్మిక భీమా సంస్థవారు ఈ విషయంలో చేస్తున్న కృషిని కనపరచుచున్న ఆపకృషీ ప్రశంసించారు. ఈ పథకాన్ని వీలైనంత త్వరలో బొంబాయి పంజాబులలోకూడా అమలు జరపాలని ప్రభుత్వం వుద్దేశిస్తున్నది. బొంబాయి రాష్ట్రంలో ఈ పథకం క్రింద వైద్యులకు ఎంత పారితోషికం ఇవ్వాలి అనే విషయమై పేచీవచ్చినట్లున్నా వారు కోరుతున్నంత ఫీజు చెల్లించే శాఖతు కార్మిక భీమాసంస్థకు లేదనీ ఆయన అన్నారు. ఇక ఈ పథకాన్నిగురించి కార్మికులు చేస్తున్న విమర్శలివి:- ఈ పథకాన్ని అనుసరించి కార్మికులశేగాని కార్మికులకు టుంబాలకు వైద్యసౌకర్యాలు లభించదు. కార్మికులకుకూడా ఆసుపత్రులలో అధికారులు వలసిన సౌకర్యాలు ఏర్పాటుచేయలేక పోతున్నారు. పెద్ద పెద్ద కంపెనీలు కొన్ని ఈ పథకం క్రింద లభించే సౌకర్యాలకంటేఎక్కువసౌకర్యాలే కార్మికులకు ఏర్పాటు చేస్తున్నవి. ఈ పథకం మూలంగా ఆయా కంపెనీలలో కార్మికులకు లభిస్తున్న అట్టి అదనపు సౌకర్యాలకు మోసంరాకుండా చూడాలి.

సందికొండ, పులిచింతల, సిద్ధేశ్వరం ప్రాజెక్టుల నిర్మాణంద్వారా కృష్ణాలోయ ఆర్థికాభివృద్ధి

కృష్ణాపెన్నార్ నిరుపయోగమని స్పష్టీకరణ: నందికొండవల్ల మూడేళ్లలోనే ఫలితాలు

న్యూఢిల్లీ, డిసెంబరు 12 : కృష్ణాతీరస్థ ప్రాంతం సమగ్రాభివృద్ధికిన్నీ, కృష్ణానదీజలాలను సరిగ్గా వినియోగానికి తీసుకురావడాన్నిగూర్చిన్నీ, కృష్ణాపెన్నారు ప్రాజెక్టు తాలూకు సాంకేతిక సంఘంవారు కృష్ణానదిమీద మూడు డాములు కట్టాలని సిఫార్సు చేశారు.

ఈ కట్టవలసిన డాముల క్రమం ఈ విధంగావుంది. (1) సిద్ధేశ్వరం (2) నందికొండ (3) పులిచింతల. ఈ వరసలో కిట్టాలని ఈ సంఘంవారు సిఫార్సు చేశారు. ఖోస్లా కమిటీ నివేదికను నేడు ప్రభుత్వం పార్లమెంటు సభ్యులకు అందజేసింది.

ఇక కృష్ణా పెన్నారు ప్రాజెక్టు విషయమై వీరు ఇచ్చినతీర్పు ఇది "ప్రస్తుతం నిర్మించాలని పథకం వేసిన విధంగా కృష్ణా పెన్నారు ప్రాజెక్టును నిర్మించనేరాదు దాని స్థానే, ఈ కమిటీవారు చేసిన ప్రతిపాదనలను అనుసరించి, ఈ కృష్ణానది ప్రాజెక్టుల తాలూకు పని జరగవలసివుంది."

"కృష్ణా పెన్నారు ప్రాజెక్టు యోగ్యా యోగ్య నిర్ణయం నిమిత్తం నియమించిన ఈ సాంకేతిక సంఘం వారు నేడు తమ నివేదికను పార్లమెంటుముందు వుంచుతారు. ఈ నివేదికలో కృష్ణా తీరాభివృద్ధికిగాను, తన్నదీజల వినియోగాన్నిగూర్చి తాము చేసిన సిఫార్సులను అమలు జరిపి పట్టయితే కృష్ణనీరు సద్వినియోగానికి రావడమేకాక, తక్కువఖర్చుతో ఎక్కువ నేలను సాగుకు తీసుకురావడం సాధ్యమౌతుందని గూడా వీరు పేర్కొన్నారు.

వీరి సిఫార్సులలో మొదటిది నందికొండ డామును గూర్చింది. ఈ నందికొండడామును పూర్తిచేయడానికి 10 సంవత్సరాలు పడుతుంది. అయితే, పని ప్రారంభించిన అనంతరం మూడు సంవత్సరాలలోనే ఇది కొంత ఫలితానికి వస్తుంది.

కాకినాడ వైస్‌చైర్మన్

శ్రీమతి ఎం. సి. పాల్ ఎన్నిక

కాకినాడ, డిసెంబరు 12: ఈ పురపాలక సంఘ ఉపాధ్యక్షు పదవికి శ్రీమతి ఎం. సి. పాల్ గారు, 5 ఓట్ల మెజారిటీతో ఎన్నికైనారు.

విదేశీద్రవ్యంలోకి స్వేచ్ఛగా స్టర్లింగ్ మారకానికిఅవకాశం: కామన్వెల్తు ప్రధానుల ప్రకటన

లండన్, డిసెంబరు 11 : కామన్వెల్తురాజ్యాల ప్రధాన మంత్రులు ఆర్థిక సమస్యలనుగురించి లండన్‌లో జరుపుతున్న సంప్రతింపులు సమాప్తమైనవి. సమావేశాంతాన ప్రధాన మంత్రులు, "స్టెర్లింగును ఏ విదేశీ ద్రవ్యంలోకి పడితే ఆ విదేశీ ద్రవ్యంలోకి స్వేచ్ఛగా నిర్నిబంధంగా మార్చుకోవడానికి అవకాశం కల్పించటం అవసరం. కాని ఈ మార్పు ఒక్కసారిగా జరగాలంటే, సాధ్యమయే విషయం కాదు; క్రమంగా కొంతకాలంమీద ఈ పరిణామాన్ని సాధించవలసివుంటుంది," అని నేడు ఒక సంయుక్త ప్రకటనలో తెలియజేశారు

ఇంకా ఇలాకూడా ప్రకటించారు

"ఈ అవకాశం ఎంత త్వరలో కల్పించగలుగుతాము అనేది ముఖ్యంగా ఈ క్రిందజెప్పిన 8 విషయాలమీద ఆధారపడి వుంటుంది

ఒకటి, కామన్వెల్తుదేశాల పరస్పర సహకారం, స్వయంకృషి.

రెండు, ఆయా దేశాలు అవలంబించే వాణిజ్య విధానాలు ప్రపంచ వ్యాపారాభివృద్ధికి అనుకూలించేవిగా వుంటాయా లేక వ్యతిరేకించేవిగా వుంటాయా" అనేది.

మూడు, అంతర్జాతీయ ద్రవ్యనిధి ద్వారాను ఇతరంగాను స్టర్లింగుప్రాంతానికి లభించే సహాయం

ఈ పదిరోజులూ తమలో తాము సంప్రతింపులు జరుపుకొని తీయాలని చెప్పిన పథకం ఏ జాతులేవుందో దాన్ని అమెరికా ప్రభుత్వం యూరోపియన్ దేశాల ప్రభుత్వాలుకూడా అమోదించటం అవసరమనీ ఈ పథకానికి వారి ఆమోదాన్ని తన్నిర్వహణలో వారి సహకారాన్ని పొందడానికి తాము ప్రయత్నించవలసి వుంటుందని, కామన్వెల్తు ప్రధానులు నిశ్చయించారు.

ప్రపంచ ప్రజల యోగక్షేమాలు అభివృద్ధి కావాలంటే, ప్రపంచవాణిజ్యం సర్వతోముఖంగా విస్తరించాలి. ఇట్లా దీనిని విస్తరింపజేయడానికి కామన్వెల్తు రాజ్యాలు స్వయంగా ఏమి యితర దేశాలతో సహకారం ద్వారా ఏమి పర్యవసానాలు కృషిచేస్తాయి. తమకొక ప్రత్యేకమైన ఆర్థికకూటమిని నిర్మించుకోవాలనే ఉద్దేశ్యం ఏ కోశాన లేదని ప్రధాన మంత్రులు స్పష్టంచేశారు. వచ్చే సంవత్సరంలో స్టెర్లింగుప్రాంతపు నిల్వలను పెంపొందించ గలందులకై తాము ఎట్టి విధానాలను అవలంబించవలసి వుంటుందీ అనే విషయమై ప్రధానమంత్రులంతా ఏకీభావంతో కొన్ని నిర్ణయాలు చేశారు. విదేశవస్తువుల దిగుమతులపై నిర్బంధాలను పడలించే తరుణం యింకా రాలేదనీ, కాని ఆర్థిక స్థితి బాగుపడ్డకొద్దీ, కామన్వెల్తు దేశాలు అన్యోన్యం చేసుకొనే దిగుమతులపై నిర్బంధాలు క్రమంగా తొలగించేయాలని సమావేశంలో నిర్ణయించడమైంది కామన్వెల్తు దేశాలకు అభివృద్ధి పథకాల నిర్వహణలో తోడ్పడే నిమిత్తం ఒక ఋణసహాయ నిధిని ఏర్పాటు చేయడానికి బ్రిటన్‌లోని పెద్ద పెద్ద వ్యాపారసంస్థలు కొన్ని సమాలోచనలు జరుపుతున్నట్లు ఈ ప్రతిపాదనను తాము హృదయపూర్వకంగా అమోదిస్తున్నట్లూ ప్రధాన మంత్రులు తెలియజేశారు. కామన్వెల్తు రాజ్యాలకు అదనపు పెట్టుబడి లభింపజేయడానికి బ్రిటిషుప్రభుత్వం తాను చేయగల ప్రయత్నం అంతా చేస్తానని హామీయిచ్చింది. అయితే కామన్వెల్తు దేశాలు తమ విదేశీ వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవ

(2-వ పేజీ చూడుడు)

కాంగ్రెస్ అధ్యక్షతకు నెహ్రూ సమ్మతి

కార్యదర్శి బల్వంతరాయ్ మెహతాకు లేఖ

న్యూఢిల్లీ, డిసెంబర్ 12: జనవరిలో జరగబోయే 58 వ అఖిలభారత కాంగ్రెస్‌మహాసభకు అధ్యక్షత వహించటానికి గత సం॥ అధ్యక్షుడు పండిత నెహ్రూ నేడు అంగీకరించారు. ఈ సమ్మతిని తెలుపుతూ కాంగ్రెస్ కార్యదర్శి బలవంతరాయ్‌గారికి నెహ్రూ ఒక లేఖను వ్రాశారు.

కాంగ్రెసు సంస్థకు అధ్యక్షత వహించే గౌరవం పండిత నెహ్రూకు లభించటం ఇది ఆరోసారి.

1929 లో లాహోర్ కాంగ్రెసుకు ఆయన మొదటిసారి అధ్యక్షుడయినాడు కాంగ్రెస్ పూర్ణస్వరాజ్ తీర్మానాన్ని అమోదించింది ఆయన నాయకత్వం కిందనే

తాను మొదట అధ్యక్షుపదవిని తిరిగి స్వీకరించటానికి ఇష్టపడలేదనీ, కాని నిర్ణయాన్ని మార్చుకో బలపరిచిన సహచరులు ఇచ్చిన సలహా విజ్ఞప్తియుక్తమైనదని తనకు తోచి సమ్మతిని ఇస్తున్నానని ఆయన తెలియజేశారు

అధ్యక్షుపదవికి వచ్చిన నామినేషన్లలో తన ఒక్కటి పేరుమాత్రమే మిగిలివున్నదని నెహ్రూకు తెలుపుతూ బలవంతరాయ్ వ్రాసిన లేఖకిది జవాబు.

సమితి ఉద్యోగుల్లో కమ్యూనిస్టు సిబ్బంది

న్యూయార్కు, డిశంబరు 11. విశ్వరాజ్యసమితి తన సిబ్బందిలో ఉన్న అమెరికన్ కమ్యూనిస్టులు గూఢచారి చర్యలు జరపకుండా తగిన కట్టుదిట్టాలు చేయకపోతే, అమెరికన్ కాంగ్రెస్ సమితికిచ్చే ధనాన్ని నిలిపి వేయవచ్చునని అమెరికన్ ప్రతినిధుల్లో ఒకరయిన సెనేటర్ అలెగ్జాండర్ వైలీ నేడు ప్రకటించారు.

సమితికి డబ్బును అమోదించేటప్పుడు కాంగ్రెసు ఒక కాల పరిమితిని పెట్టి ఆలాగుగా పై కట్టుదిట్టాలు జరగాలనీ, లేకపోతే డబ్బును నిలిపివేయకూడదనీ ఒక షరతును విధిస్తుందని ఆయన తెలియజేశారు.

రైల్వే పోలీసు సిబ్బంది ఖర్చు రాష్ట్రమే భరిస్తున్నది

అసెంబ్లీలో ముఖ్యమంత్రి రాజాజీ ప్రకటన

మదరాసు, డిసెంబరు 12. రైల్వే పోలీసు క్రిందఅయ్యే ఖర్చును రాష్ట్రమే భరిస్తోందని ముఖ్యమంత్రి ఇవ్వాళ అసెంబ్లీలో శ్రీ పి. వెంకటసుబ్బయ్య ప్రశ్నకు సమాధానంఇచ్చారు.

"రైల్వే ఆదాయమునుండి, కేంద్ర ప్రభుత్వం ఈ ప్రభుత్వానికి ఏమీ ఇవ్వటంలేదు "అర్డరు పోలీసు" క్రిందఅయ్యే నికరఖర్చులను సూపరైజింగ్ సిబ్బందిక్రిందఅయ్యే ఖర్చులో వాలబవంతుమాత్రం. రైల్వేల ఆదాయమునుండి ఈ ప్రభుత్వానికి ఇస్తున్నారు పెద్దఖర్చు తీసుకొనివెళ్ళే ఖజానాపెట్టెల బందోబస్తుపాయుధ పోలీసులక్రిందఅయ్యే నికరఖర్చులను ఇండియా ప్రభుత్వమునుండి మదరాసీసుకుంటున్నాం. ఇదేగాక పూర్వపు సంస్థానప్రాంతాలనుండా వెళ్ళే రైలు మార్గములకు సంబంధించి క్రైంపోలీసు క్రిందఅయ్యే ఖర్చుక్రింద ఇండియా ప్రభుత్వం సాలీనా రు. 20 వేలు విరాళముగ ఇస్తోందనికూడ ముఖ్యమంత్రి తెలియజేశారు.

మద్రాసుప్రభుత్వం సిఫార్సు చేసిన సప్లిమెంటరీ స్కీములు

మదరాసు, డిసెంబరు12 : సప్లిమెంటరీ స్కీములలో చేర్చుటకు ఈ క్రింది ప్లానులు ప్లానింగ్ కమిషన్‌కు శిఫార్సు చేయబడినవని పబ్లిక్ వర్కుల మంత్రి శ్రీ రంగారెడ్డి ఇవ్వాళ అసెంబ్లీలో తెలియజేశారు.

ఇరిగేషన్ క్రింద

అని.- (1) కృష్ణా పెన్నారు స్టేజి I (2) బైగై, (3) గండికోట (4) అమరావతి రిజర్వాయర్ (5) కన్జిరపు జా ప్రాజక్టు (6) పత్తినూరు ప్రాజక్టు (7)బుడమేరు రిజర్వాయర్ (8) కృష్ణగిరి రిజర్వాయర్ (9) పస్యాభివృద్ధి, మైనర్ ఇరిగేషన్ ప్రాజక్టులు (10) రామపాదసాగర్ స్టేజి I (11) తుంగభద్ర హైలెవల్ చానెల్

విద్యుచ్ఛక్తి క్రింద- (1) పెరియార్ హైడ్రోఎలెక్ట్రిక్ స్కీము (2) కుందా హైడ్రో ఎలెక్ట్రిక్ స్కీము (3) కృష్ణా పెన్నార్ ప్రాజక్టు స్టేజి I

తుంగభద్ర హైలెవల్ కాల్వతప్ప మిగిలిన స్కీములు 1951 ఆగస్టు 13వ శిఫార్సు చేయబడ్డాయనీ తుంగభద్ర హైలెవల్ చానెల్ స్కీము 1952లో శిఫార్సు చేయబడిందనీ శిఫార్సులు తత్సంబంధమైన నివేదికలను సభవారికి అందజేయుటకు వ్యయప్రయాసలు ఎక్కువవుతుందని కూడ మంత్రిగారు విశ్వనాథంగారికి తెలియజేశారు.

అవసరం కలిగినప్పుడు జ్ఞాపకముంచుకొనండి

కవిరాజ్ ఎన్. ఎన్. సేన్‌వారి

వసంతకుసుమాకర రసం

అతిమాత్రమునకు ప్రశస్తమైన శాస్త్రీయ చికిత్స అతిశీఘ్రంగా గుణమిచ్చును

కవిరాజ్ ఎన్ ఎన్ సేన్‌వారి

సిద్ధమకరధ్వజ

శ్రేష్ఠమైన సువర్ణ కొరుధము, మకరధ్వజకంటె శాలుసురెట్లు గుణవ తరమైనది. వరముల బలహీనత, నీరసము, తలదిమ్ము, జ్ఞాపకశక్తి తగ్గుట, పటుత్వహీనత, అలసట, విచారము మున్నగువాటికి అమోఘ నివారిణి ఎటువంటి ఆరోగ్య స్థితిలోనైన దివ్యమైన ఫలితములతో వినియోగపడుచున్నది.

కవిరాజ్ ఎన్ ఎన్. సేన్ వారి

చ్యవనప్రాశ

బలహీనత, ఊపిరితిత్తులు, రొమ్ములబలు, దగ్గు, క్షయము, శ్వాస బలహీనత మున్నగువాటికి రామబాణము.

కవిరాజ్ యన్. యన్ సేన్ & కో. లిమిటెడ్,

18/1 & 19, లోయర్ చిట్పూర్ రోడ్డు, కలకత్తా-1.

గంటల పంచాంగం

శుభమస్తు సం॥ మార్గశీర్ష బ॥ ఏకాదశి 1952 సం॥ డిసెంబరు 13 శనివారం
॥ ఏకాదశి ప 12-8 స్వా 24-0 వర్జ్యం ప 11-37 ల 1-15 కు.
బ॥ ద్వాదశి డిసెంబరు 14 ఆదివారం
ఆ॥ ద్వాదశి ప 12-0 స్వా ఉ॥ 6-39 విశాఖ శే 6-22 వర్జ్యం ప 12-8 ల 1-39 కు.

ఆంధ్రపత్రిక

ఉదయమే యిచ్చిన యొక్కపత్రిక
యుద్ధరియు తన మనంబున కగు జా
కాడుంకు నవపేయుటకొరకు కరాయజము
నరబుధర్మపరమం కెల్లన్-(మహాభారతము)

శుభమస్తు సం॥ మార్గశీర్ష బ॥ ఏకాదశి
శనివారం

శ్రీరాములుగారి ప్రాయోపవేశం

శ్రీ పొట్టి శ్రీరాములుగారు ఎందుకు ప్రాయోపవేశం చేస్తున్నారో ప్రధానమంత్రి తెలుసుకోలేదని ప్రకాశంపంతులుగారు ఆరోపించారు. కావచ్చు. పోని ప్రకాశంపంతులుగారైనా శ్రీరాములుగారు ఎందు నిమిత్తం ప్రాయోపవేశం చేస్తున్నారో తెలుసుకునేందుకు ప్రయత్నించిరా? 'లేదు' అనే ఈ ప్రశ్నకు వారి ప్రసంగాలు, ప్రకటనలు సమాధానమిస్తున్నవి. ప్రకాశం పంతులుగారే కాదు, ఆంధ్ర నాయకులు ఎవ్వరూ కూడా శ్రీరాములుగారి ప్రాయోపవేశ లక్ష్యాన్ని గ్రహించినట్లు కన్పింపదు. గ్రహించివుంటే ఈ నెల 7 వ తేదీన నగరంలో జరిగిన ఆంధ్ర పరిషత్తు లట్టి నిష్ప్రయోజన కరమైన తీర్మానాన్ని చేసి వుండదు.

శ్రీరాములుగారి ప్రాయోపవేశ లక్ష్యాలను వివరిస్తున్నామనుకుంటూ స్వామిసీతారాం ఒక ప్రకటన చేశారు. తమ ఈ వివరణకు ఆధారం ప్రాయోపవేశాన్ని ప్రారంభిస్తూ శ్రీరాములుగారు చేసిన ప్రకటనేనని స్వామిసీతారాం పేర్కొన్నారు. అక్టోబరు 19 వ తేదీన శ్రీరాములుగారు చేసిన దీర్ఘ ప్రకటనను ఆంధ్ర నాయకులు మరొకసారి శ్రద్ధగా పరిశీలింపవలసిన అవసరం వున్నట్లు, స్వామిసీతారాం, ప్రకాశం పంతులుగార్ల ప్రకటనలను గమనించిన వారందరికీ కన్పిస్తుంది "మద్రాసు సమస్యా పరిష్కారానికి ఎలాంటి బాధ్యతను తీసుకొనునని ప్రధాన మంత్రిగానూ, కాంగ్రెస్ అధ్యక్షుడుగానూ పండిట్ నెహ్రూ స్పష్టం చేశారు. అట్టి పరిస్థితులలో, సత్యాగ్రహం ద్వారాగాని, ప్రాయోపవేశం ద్వారాగాని పండిట్ నెహ్రూకు ఇష్టం లేనివనిని వారిచేత చేయించడానికి ప్రయత్నించడం నిరుపయోగం" అని శ్రీరాములుగారు తమ 19 వ తేదీ ప్రకటనలో స్పష్టం చేశారు.

ముందు జరుగవలసిన కార్యక్రమాన్ని గురించి శ్రీరాములుగారు ఈ విధంగా ప్రకటించారు. "మద్రాసు భవిష్యత్తు విషయమై (సర్వజన) సమ్మతమైన ఒడంబడికను సాధించడానికి తీవ్రమైన ప్రయత్నాలు జరుగవలసి యున్నవి మద్రాసు నగరంలోనూ, తిత్తిరిప రాష్ట్రంలోనూ వుంటున్న ప్రజల అపేక్షలకు భంగం కలగని విధంగా ఒక ఒప్పందం కుదుర్చుకునే నిమిత్తం బాధ్యతకిల్లి ఏ యీమాను వర్తులైనాంధ్రులు-తమిళులు సమావేశం అయ్యేటట్లు చేయాలి. వారు ఒక ఒడంబడిక కుదుర్చుకునేటట్లు చేయాలి మద్రాసు నగరాన్ని ఆంధ్రులకు, తమిళులకు ఉమ్మడిగా వుండేటట్లు చేయడం ద్వారా ఈ ఒప్పందం కుదురుతుందని నా విశ్వాసం ఇది ఎలా జరగాలన్న విషయాన్ని నేను ప్రజలకు వదిలివేస్తున్నాను."

శ్రీరాములుగారు ఈ ప్రకటనలో మద్రాసు చీఫ్ కమిషనరు రాష్ట్రంగా ఏర్పడాలనిగాని, మద్రాసు రాజధానిగానే ఆంధ్రరాష్ట్రం ఏర్పడాలనిగాని ఎక్కడా కోరలేదు మద్రాసు సమస్యపై ఆంధ్రులకూ, తమిళులకు ఒప్పందం కుదరక పోవడమే రాష్ట్ర నిర్మాణానికి ప్రధాన ప్రతిబంధకంగా పండిట్ నెహ్రూ పేర్కొన్నారు గనుక, అట్టి ఒప్పందాన్ని సాధించేందుకు ప్రయత్నాలు జరిగేటట్లు చేయడమే శ్రీరాములుగారి ప్రాయోపవేశ ప్రధాన లక్ష్యం. అట్టి ఒప్పందం కుదిరిన తరువాత రాష్ట్రం రాగలదని శ్రీరాములుగారి విశ్వాసం.

శ్రీరాములుగారు ప్రాయోపవేశాన్ని విరమించేటట్లు చేయడానికి, వారి ప్రాణాలను రక్షించుకోడానికి ఆంధ్ర నాయకులు మద్రాసు భవిష్యత్తు విషయమై తమిళ నాయకులతో సంప్రతింపులు ప్రారంభించవలసియుండెను కాని ఆంధ్రనాయకులు ఎవ్వరూ అట్టి ప్రయత్నం చేయలేదు. ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి సంబంధించిన యావత్తు సమస్యలను ఆంధ్ర నాయకులతో చర్చించడానికి శ్రీ కామరాజ నాడార్, డాక్టర్ సుబ్బరాయన్ ప్రభృతులు సిద్ధంగానే వున్నారు ఆంధ్ర నాయకులే తక్షణ కర్తవ్యాన్ని నిర్ణయించుకోలేకుండా వున్నారు ఇది అత్యంత శోచనీయం.

అయితే ఈ సందర్భంలో శ్రీరాములుగారు, ఆంధ్ర నాయకులు ఒక్క విషయాన్ని గ్రహించవలసివుంటుంది నిర్వివాద ప్రాంతాలతో రాష్ట్రాన్ని పొందడానికి అవకాశం లభించినప్పుడు, ఆ అవకాశాన్ని జారవిడచి మద్రాసు కొరకు ఆందోళనచేయడం నేల విడిచి సాముచేసినట్లే అవుతుంది. ఈ విషయాన్ని మాత్రం ఆంధ్ర నాయకులు మనస్సులో వుంచుకునే ఏనిర్ణయమైన చేయవలసి వుంటుంది.

పండిట్ నెహ్రూ రాక సందర్భంలో ఖర్చు

64 వేలని మేల్కొటే ప్రకటన

హైదరాబాదు, డిసెంబరు 11. ప్రధాని పండితనెహ్రూ ఇటీవల ఇక్కడికివచ్చిపోయిన సందర్భంలో ప్రభుత్వానికిఅయిన ఖర్చు మొత్తం రూ. 68, 859 లని ఆర్థిక మంత్రి మేల్కొటేగారు నేటి శాసనసభలో పి. డి. యఫ్. సభ్యుడు జి. హనుమంతరావుగారికి తెలియజేశారు. (స్వ. వి.)

హైద్రాబాదు కాంగ్రెసు అధ్యక్షత

రామానందతీర్థ-జనార్దనరావ్ దేశాయిగార్ల మధ్యపోటీ

హైదరాబాదు, డిసెంబరు 11: అయిదుమంది అభ్యర్థులపైకి ముగ్గురు ఉపసంహరించుకోవడంతో ఇప్పుడు హైద్రాబాదు కాంగ్రెసు అధ్యక్ష ఎన్నికకు ఇప్పటి అభ్యర్థులు స్వామి రామానందతీర్థ, సంస్థాన కాంగ్రెసు మాజీ కార్యదర్శి జనార్దనరావు దేశాయిగార్లిద్దరిమధ్య పోటీ ఏర్పడింది. అభ్యర్థులని ఎన్నిక ఈ నెల 26 వ జరుగుతుందని రిటర్నింగ్ ఆఫీసరు బక్రాలీ మీర్జాగారు ప్రకటించారు. ఈ ఎన్నిక పోటీమంచి ఉపసంహరించుకొన్నవారు శ్రీ. వెంకటరంగారెడ్డి, బొమ్మకంటి సత్యనారాయణ, మల్లప్ప కొల్లూరిగార్లు. (స్వ. వి.)

దేశంలో సాగుబడిభూమిని పంచితేతలకు 78 సెంట్లు

రిజస్ట్రార్ జనరల్ కరపత్రం

న్యూఢిల్లీ, డిసెంబరు 11: భారత దేశంలో సాగుబడి అయిన ప్రాంతాన్ని జనాభా మీద పంచిచూస్తే తలకు 78 సెంట్లు నికరంగా సాగు అయినట్లు రిజస్ట్రారుజనరలు, జనాభాలెక్కల కమిషనరు ప్రకటించిన పత్రంవల్ల తెలుస్తున్నది

ప్రాంతాల వారీగా తల 1-8 ద్వీకల్పసుట్టలు, కీళభూముల ప్రాంతంలో 1 22 ఎకరాలు, హిమాలయ ప్రాంతంలో 74 సెంట్లు, పశ్చిమ కనుములు, తీర ప్రాంతాలలో 64 సెంట్లు, ఉత్తర మైదాన్ల ప్రాంతంలో 62 సెంటు తూర్పు కనుములు, తీరంలో 48 సెంట్లు సాగు అయిన భూమి ఉన్నట్లు తేలింది.

మొత్తం సాగుబడి అయిన భూమి 26,84,28,964 ఎకరాలు, ఇందులో 8,69,49,988 ఎకరాలు ఒకటికంటే ఎక్కువసార్లు సాగుఅవుతాయి, సాగైన మొత్తం భూమిలో 26%లో వరి 11 9% లో గోధుమ పేళాలు, మిగతా వాటి కాతాలు ఈవిధంగా వున్నాయి. జొన్నలు, బజ్రా, రాగి 28 2 మొక్కజొన్న, కాయధాన్యాలు 27 2 ఆహార పంటలు, చమురువిత్తులు 5.0 9 1 పసుగ్రాసం 4 2 పత్తి 4 5 జూట్ మొదలైనవి 0.8 టీ, కాఫీ, పొగాకు మొదలైనవి 1.5.

ఈ వివరాలన్నీగల ఈ పత్రం పేరు జనాభాలెక్కలపత్ర నెం 2. ఇందులో ఒక కొత్త అంశంకూడా వుంది. దేశాన్ని 5 సమాజ ప్రాంతాలుగానూ, వాటిని తిరిగి 15ఉపప్రాంతాలుగానూ 52 డివిజన్లుగానూ విభజించడమే ఆ అంశం. ప్రదేశస్థితి, శీతోష్ణము, వర్షపాతము, భూహారము, చెట్టుచేమలు, పంటలతేమ-వీటినిబట్టి ఈ విభజన చేశారు.

ప్రాంతాలు (1) హిమాలయ ప్రాంతం, (2) ఉత్తర మైదానాల ప్రాంతం (3) ద్వీపకల్పసుట్టల, కీళభూమి ప్రాంతం (4) పశ్చిమ కనుముల తీర ప్రాంతం. (5) తూర్పుకనుముల, తీర ప్రాంతం. వీటిలో ఒక్కొక్క ప్రాంతంలోగల విశేష వ్యత్యాసాలను బట్టి ఉపప్రాంతాలుగానూ, డివిజన్లుగానూ విభజించారు. డివిజను ఒక్కొక్కటి ఒక రాష్ట్రంగానీ, రాష్ట్రంలో నిండిపోయి వుండే జిల్లాలుగానీ అయివుంటుంది. అండమాన్ నికోబార్ దీవులను మాత్రం పేరేడివిజన్ గా ఏర్పరచారు.

కాశింరజ్వీ కేసుకు రూ. 19½ లక్షల ఖర్చు

హైదరాబాదు అసెంబ్లీలో హోంమంత్రి వివరణ

హైదరాబాదు, డిసెంబరు 11: కాశింరజ్వీపైనా, లాయకాలీ మంత్రివర్గ మంత్రులపైనా పెట్టిన కేసుల విచారణకు మొత్తం మీద రూ. 19,48,499 లకు పైగా ఖర్చయినట్లు హోంమంత్రి మిందూగారు పి డి యఫ్. సభ్యుడైన సయ్యద్ హసన్‌గారి ప్రశ్నకు జవాబుగా నేటి శాసనసభ సమావేశంలో చెప్పిందారు మద్రాసు అడ్వొకేటు వి యల్ యతిరాజుగారికి రూ 3 49,902 లూ, అడ్వొకేట్ జనరల్ కె. వి. డి వి. శ్రీ కుండేగారికి రూ. 20,500 లూ. ఇప్పటి అడ్వొకేట్ జనరల్ రాజా రామయ్యరుగారికి రూ. 1,58 425 లూ చెల్లించినటుకూడ ఆయన చెప్పారు. కాశింరజ్వీపక్షం వాదించడానికి ముగ్గురు లాయర్లను పెట్టారు. వారికి ఫీజుకింద ఇచ్చిన మొత్తం రూ 1,92 600.

(స్వ వి.)

రంగారెడ్డిగారి కౌన్సిల్ సభ్యత్వం రద్దు

అసెంబ్లీలో ప్రసక్తి: తీర్పు అందలేదని స్పీకరు ప్రకటన

మదరాసు, డిసెంబరు 12: ఇవ్వాళ అసెంబ్లీలో శ్రీకాట్రగడ్డ రాజగోపాలరావు (కమ్యూనిస్టు గుడివాడు) అసెంబ్లీ సభ్యులచే కౌన్సిల్‌కు ఎన్నుకోబడిన 24 గురి సభ్యుల ఎన్నిక చెల్లదని ఎలెక్షన్ ట్రిబ్యునల్ తీర్పు ఇచ్చివున్నందున శ్రీయస్ రంగారెడ్డిగారు (అసెంబ్లీ నియోజకవర్గము నుండి కౌన్సిల్‌కు ఎన్నుకోబడ్డారు) ఇక్కడ కూర్చోవచ్చునా అని అడిగారు.

స్పీకరు: తీర్పు కాపు ఇంకా అందలేదు. శ్రీ తెన్నేటి విశ్వనాథం తీర్పు ఇచ్చిన మరుక్షణం నుంచి అమల్లోకి వస్తుంది.

స్పీకరు: ఆసంగతి నాకు తెలియదు. ఎలెక్షన్ కమిషన్ ద్వారా వచ్చేవరకు నేను దానిని గుర్తించలేను.

రంగారెడ్డిగారు గవర్నరుచే నియమింపబడినందున ఇక్కడ కూర్చోవచ్చునని శ్రీవిశ్వనాథం అన్నారు.

స్పీకరు: ప్రజాప్రాతినిధ్యపు చట్టం 106 వ సెక్షను పరించి ఇండియా గెజెటులో ప్రకటించబడేవరకు త్రిబ్యునల్ తీర్పుల్లో అమల్లోకిరావు.

హైకోర్టు రిజస్ట్రారుపై దౌర్జన్యం కేసు

మదరాసు, డిశంబరు 11: నవంబరు 18 వ తేదీని హైకోర్టు రిజస్ట్రారుగారిపై దౌర్జన్యం జరిపిన జార్జిటవును కృష్ణప్ప నాయకన్ అగ్రహారం నివాసి వి. కృష్ణమూర్తి అనే 21 యేండ్ల యువకునికి పదిలుకోరు సెక్షన్ 353 క్రింద నేరానికి ఒక సంవత్సరం కఠినశిక్షను రాజధాని రెండవ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటు శ్రీ పి. వ లేళం చెట్టిగారు విధించారు.

ఆంధ్రరాష్ట్ర సమస్యపై విరామ తీర్మానానికి హైద్రాబాదు అసెంబ్లీ తిరస్కృతి: ప్రతికక్షుల వాకౌట్

హైదరాబాదు, డిసెంబరు 11: ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికై పొట్టి శ్రీరాములుగారు పాటిస్తున్న ప్రాయోపవేశంతో ఏర్పడిన పరిస్థితినిసరించి చర్చించుటకై పి. డి యఫ్. సభ్యుడు యస్. రామనాథకర్ గారు (హనుమకొండ) నేడు హైదరాబాదు శాసనసభలో తెచ్చిన విరామతీర్మానాన్ని తోసివేస్తూ స్పీకరు కాళీనాథరావు వైద్యాగారు రూలింగు ఇచ్చేసరికి ప్రతిపక్ష సభ్యులు సభనుంచి వెళ్లిపోయారు: ఈ రూలింగువల్ల ఆ విషయం చర్చించే అవకాశం తిమకులేకుండా పోయిందనీ, అందువల్ల ఆంధ్రరాష్ట్ర వాంఛపట్ల మా హృదయాభిలాషను 'వాకౌట్' చేస్తున్నామనీ దేశపాండే గారన్నారు.

ఇటువంటి విరామతీర్మానాలే ప్రజాసభలోనూ, మద్రాసు శాసనసభలోనూ ప్రతిపాదించినప్పుడు వాటిని తోసివేస్తూ రూలింగుఇచ్చారనీ, పైగా ఆంధ్రరాష్ట్ర నిర్మాణవిషయం హైదరాబాదు ప్రభుత్వానికి సంబంధించింది కాదనీ, అంగువల్ల దాని సంగతి చర్చించడం అనవసరం గనుక తీర్మానాన్ని తోసివేశామనీ స్పీకరు వైద్యాగారన్నారు. పి. డి. యఫ్. నాయకుడు చక్రపాణి "ఆంధ్రరాష్ట్ర విషయం తెలంగాణా ప్రజకు అతి ముఖ్యమైన విషయం. ఏ వాటికైనా తెలంగాణా ఆంధ్రరాష్ట్రంలో అంతర్భాగంగా కలిసిపోయేదే కాబట్టి ఇది హైదరాబాదు ప్రభుత్వానికి సంబంధించింది కాదని అనడానికి వీలులేదు." అని చెప్పి సభను నుంచి నిష్క్రమించారు. ఫ్రంటు సభ్యులందరూ వెంటనే నాయకుణ్ణి వెళ్లిపోయారు. మరి కాసేపటికి యునైటెడ్ పీపుల్స్ పార్టీ నాయకుడైన అన్నాజీ రావు గవాసేగారులేచి, హృదయాభిలాషగా తన పార్టీకూడ వాకౌట్ చేస్తుందన్నారు. ఆపార్టీ వారంతా వెళ్లిపోయారు. అటు తర్వాత షెడ్యూలు జాతుల ఫెడరేషన్ నాయకుడైన మాధవరావు నిర్లికర్ గారు కూడ తమ బలగంతో సభ్యులతోపాటు నిష్క్రమించారు: స్వతంత్రులు కూడ కొందరు వెళ్ళిపోయారు.

ముఖ్య మంత్రికి కాంగ్రెస్ శాసనసభ్యుల విజ్ఞప్తి

హైద్రాబాదు, డిశంబరు 11: నిర్వివాద ప్రాంతాలతో ఆంధ్రరాష్ట్ర నిర్మాణాన్ని తాముకూడ అభిలషిస్తున్నపంగతినిప్రధాని నెహ్రూకుతెలియచెయవలసిందిగా తెలంగాణాకు చెందిన 25 మంది కాంగ్రెసు యం. ఎల్. ఏ లు ఇవాళ పార్టీనాయకుడైన రామకృష్ణరావుగారికి విజ్ఞప్తి చేశారు. అవిజ్ఞప్తి చేసినవారిలో సురవరం ప్రతాపరెడ్డి, యం యస్. రాజలింగం, ఎస్. ఎల్. శాస్త్రి, జి. విఠల్ రెడ్డి, దవార్ హుసేన్, షకూర్ బేగ్, ఆరిగ రామస్వామి, సంగం లక్ష్మీబాయి గార్లు కూడా వున్నారు

ఆంధ్రరాష్ట్ర నిర్మాణ వాంఛ విషయంలో తెలంగాణా వాసులు ఎల్లప్పుడూ ఆంధ్రుల పక్షమేనని, ఆంధ్ర రాష్ట్రనిర్మాణం విషయమై పండిత నెహ్రూ ముందడుగు వేసి పూనుకోవాలని పొట్టి శ్రీరాములుగారి ప్రాయోపవేశంవల్ల ఏర్పడ్డ అలజడిని పోగొట్టాలనీ వారు ప్రధానిని కోరారు. స్వ. వి.

కొత్త షెరీఫ్

మదరాసు, డిసెంబరు 11: వచ్చే సంవత్సరమునకు శ్రీ పి వి ఎస్. వెంకటాచలం మదరాసు షరీఫ్‌గా నియమించబడ్డారు, వీరు డిసెంబరు 20 తేదీన శ్రీ అనంతరామకృష్ణన్ నుండి భారతీయుడుగా అవుతారు.

విశాఖపట్నం, శ్రీకాకుళము జిల్లాలు

ఏకీకరణ జరగదని రెవెన్యూ మంత్రి ప్రకటన

మదరాసు, డిసెంబర్ 12: రెవిన్యూ మంత్రి ఇవ్వాళ అసెంబ్లీలో శ్రీ గొతు లచ్చన్న ప్రశ్నకు సమాధానం ఇస్తూ విశాఖపట్నం శ్రీకాకుళము జిల్లాలను కలిపివేసే యోచనలేదనీ చెప్పారు.

అయితే ధనాభావంవల్ల ఈ సంవత్సరం శ్రీకాకుళములో ఆఫీసులను నిర్మించలేకుండా వుందని బహుశా అందువలన ఈ దురభిప్రాయం కలిగి వుంటుందని తూడ రెవెన్యూమంత్రి అన్నారు.

అంతర్జాతీయ సంఘ సేవా మహాసభ

ఆహ్వాన సంఘం ఏర్పాట్లు

మదరాసు, డిసెంబరు 10: అంతర్జాతీయ సంఘ సేవ మహాసభ ఆహ్వానసంఘం నిన్న పాయంత్రం రాజాజీహాలు వద్ద సమావేశమైంది కమిటీ సభ్యురాలు శ్రీమతి బాల్లో అధ్యక్షురాలు వహించారు.

మహాసభ కార్యదర్శి శ్రీమతి క్లబ్ వాలా మహాసభ ఏర్పాట్లను విశదపర్చారు.

శ్రీకలెక్టరీ జనరలు ఛటర్జీ మహాసభకు రానున్న ప్రతినిధులను గురించి చెప్పారు. విదేశాలనుండి 270 మంది, దేశం నుండి 900 మంది ప్రతినిధులు వస్తున్నారు:

మహాసభను 14 తేదీ పాయంత్రం గవర్నరు ఉపక్రమిస్తారు అంతకు ముందు డా॥ లక్ష్మణస్వామి మొదలియార్ యూనివర్సిటీ పరీక్షలహాలు వద్ద ప్రదర్శనమును ప్రారంభిస్తారు.

ఈ ప్రదర్శనములో విదేశ వస్తువులు రాజాజీహాలువద్ద ఏర్పాటు చేయదలచిన ప్రదర్శనము భారతీయ వస్తువులు ప్రదర్శించబడుతాయి. 83 కమిటీలు, 500 కార్యకర్తలు మహాసభను ఏర్పాటు చేస్తున్నారు. ప్రతినిధులను అతిథులుగ పుంచుకుంటామని 100 మంది నుండి ఆహ్వానము అందిందని చెప్పారు. ప్రతినిధులకు 15 తేదీన రాజ్‌భవన్ వద్ద 27 తేదీన మేయర్ చేసే విందు జరుగుతుంది. లేడీవెల్లింగ్టన్ టాయిలింగ్ కాలేజివద్ద రాష్ట్రంలో సమాజసేవ సంఘాలు ప్రదర్శనమును ఏర్పాటు చేస్తున్నారు.

ప్రతినిధులకు మహాబలిపురం, కాంచీపురం యాత్రకూడ ఏర్పాటు చేయబడింది.

మహాసభ అధ్యక్షుడు జార్జి పి. హేన్స్ ఇవ్వాళ ఉదయం బొంబాయినుండి విమానంలో వచ్చారు. విమానాశ్రయంవద్ద వారికి గవర్నరు తరఫున మేజరు డి. భగవాన్‌దాస్, మేయరు శ్రీ టి. చంగల్వరాయన్, శ్రీమతి క్లబ్ వాలా వారికి ఘనస్వాగతమిచ్చారు.

ఇవ్వాళ వచ్చినవారిలో జనరల్ కార్యదర్శి జోహాఫర్, ఎ. యం. స్టూర్తిర్స్ (స్కాట్‌లాండ్) యాత్ విలియమ్స్ (ఓహియో) మాడండి హార్డా డో (మహాసభ యూత్ సెక్రటరీ జనరల్) వున్నారు.

వివిధదేశాల ప్రతినిధుల ఆగమనం

మదరాసు, డిసెంబరు 12: అంతర్జాతీయ సంఘసేవా మహాసభ సంస్థాపన అధ్యక్షులైన డా॥ రెనీసాండు గారు (బెల్జియం) యీ వాళ (12 వ తేదీ) ఉదయం బొంబాయినుండి విమానంలో మదరాసు విచ్చేశారు. అదే విమానంలో మహాసభ సెక్రటరీ జనరలు మిస్. బి. బిల్లిమోరియా గారు పాకిస్థాన్ ప్రతినిధులు మహంబూబ్, ఎ. కురేషీడురాని, డా॥ హుసేనీగార్లు కూడా వచ్చారు ఈ ప్రతినిధులకు విమానాశ్రయంలో ఘనమగు స్వాగతం మంసంగబడింది.

కమ్యూనిస్టేతర ఆంధ్రుల మహాసభ

మద్రాసు, డిసెంబరు 11: కమ్యూనిస్టేతర ఆంధ్రుల మహాసభ 18 వ తేదీ మధ్యాహ్నం 2-30 గంటలకు గోఖలే హాలులో శ్రీ ప్రకాశంగారి అధ్యక్షతను జరుగుతుందని శ్రీ స్వామి వెంకటాచలం చెట్టిగారు తెలియజేస్తున్నారు.

హస్తినాపురం

కొత్తకట్టడాలు కట్టరాదని ప్రభుత్వ నిర్ణయం

న్యూఢిల్లీ, డిశంబరు 11: హస్తినాపురమనగా చరిత్రలో ప్రసిద్ధికెక్కిన పాండవుల రాజధాని ఈనాడు మీరట్ అనబడే నగరానికి తూర్పుగా వుండేదని వరిశోధకులు నిర్ణయించినటనున్నూ ఆ క్షేత్రంలో కొత్త కట్టడాలేవీ నిర్మించగూడదని ప్రభుత్వం ఉత్తర్వు చేసినట్లున్నూ విద్యాశాఖామంత్రి మౌలానా అబుల్‌కలాం ఆజాద్ గారు ప్రజాప్రతినిధుల సభలో ఈవేళ వెల్లడిచేశారు. ఇంద్రప్రస్థం ఏ ప్రదేశంలో వుండేదో కనిపెట్టడానికి పరిశోధకులు చేసున్న కృషి యింకా పల్రవదం కాలేదని ఆయన తెలియజేశారు.

ఆహారస్థితి

ఆరుమాసాల కంటే ఇప్పుడెంతో నయం

న్యూఢిల్లీ, డిసెంబరు 12: దేశ ఆహారస్థితి 6 నెలలక్రితం కంటే నేడు చాలా మెరుగుగావున్నదని కేంద్రఆహార మంత్రి రఫీ అహ్మద్ కిద్వాయి నేడు రాజ్యసభలోఅన్నారు

ఆహారపరిస్థితిపై ఒకరోజు చర్చను ఉపక్రమిస్తూ కిద్వాయ్ పరభుంగాస్థితిని ధరల స్థాయినీ, సమీక్షించారు మన ఆర్థిక పరిస్థితులు ఎన్ని 'శిఖరాలు' పలికినా ఆహారపరిస్థితి 6 నెలల క్రితం కంటే నేడు మెరుగుగానే వుంది కొన్ని కరువుప్రాంతాలు మినహాయిస్తే దాదాపు ప్రతిచోటా బజారుధరలు గత డిసెంబరు మొదటివారంలోకంటే ఈ డిసెంబరు మొదటివారంలో చాలా తగ్గివున్నాయి. కరువు ప్రాంతాలలో చవకధర దుకాణాలద్వారా ప్రభుత్వం సహాయపడుతున్నది ధరలు పెరిగాయంటే అందుకు వర్షాభావమే కారణం. కంట్రోలు పడిలేంపువల్ల నష్టపడం పరికాదు.

1958 లో నియ్యం వాడుకొనే ప్రాంతాలకు దేశంలోపండినవియ్యమే పప్పయి చేయగలమని అనుకొంటున్నాము. దిగుమతి చేసినవాటిని అవసరమయినచోటకు వినియోగిస్తాము. మద్రాసులో వర్షాలు కురవనందున 1950 లో కూడా జొన్నలు కొని దిగుమతి చేయాలి. 1951 నుంచి ఈ సంవత్సరానికి మిగిలిన ఆహారధాన్యాలు మొత్తం 18 లక్షల టన్నులు. ఈ యేడాదిని 18 లక్షల టన్నులు వచ్చే యేటికి మిగులుతాయి. ప్రయివేటు వ్యాపారస్తులవద్ద నిల్వలు ఈలెక్కలో చేరలేదు. గోధుమలను ఇంకా కొంత కాలం దిగుమతి చేసుకోవలసి వుంటుంది. మూడు సాలుగు సంవత్సరాలలో పంచవర్ష ప్రణాళికలో ఉద్దేశించిన ప్రకారం వాటి విషయంలోకూడా దేశం స్వయంపోషకం కాగలదు అని కిద్వాయి అన్నారు.

గుంటూరు ఛైర్మన్

శ్రీ చేబ్రోలు హనుమయ్య చౌదరిగారి ఎన్నిక

గుంటూరు, డిసెంబరు 12: గుంటూరుమిటిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ చేబ్రోలు హనుమయ్య చౌదరిగారు గుంటూరు పురపాలకసంఘం అధ్యక్షులుగా ఎన్నికయినట్లు నేడు ప్రకటించబడ్డది. శ్రీ హనుమయ్య చౌదరిగారికి 21 వోటు, ఆయనతోపోటీ చేసిన ప్రజాసోషలిస్టుపార్టీ అభ్యర్థి డాక్టర్ శంకర మల్లికార్జునరావుగారికి 18 వోట్లు వచ్చినవి.

గుంటూరు పురపాలకసంఘం స్పెషల్ ఆఫీసర్ శ్రీ ఎస్. అంకన్నగారి యాజమాన్యాన ఈ ఎన్నిక జరిగింది. సమావేశం ప్రారంభంలో శ్రీ శంకర మల్లికార్జునరావుగారు, తమ సమావేశం పరిగ్గా ఏర్పాటుకాలేదనీ, ఇటువంటి ఎన్నికజరిపే అధికారం ఒక్క రిజిస్ట్రేషనల్ ఆఫీసరుగారికే వున్నదనీ ఒకపాయింట్ ఆఫ్ ఆర్డరు లెవ్వారు. ఎన్నిక విషయంలో కోర్టువారి విచారణలో ఒకరిట్ దరఖాస్తువున్న విషయంకూడా శ్రీ మల్లికార్జునరావుగారు స్పెషల్ ఆఫీసరుకు తెలియచేశారు. అంటిట స్పెషల్ ఆఫీసరుగారు ఎన్నికలకు సంబంధించిన నిబంధనలను సభివారికి వివరంగా తెలియచేశారు.

పిదప హనుమయ్య చౌదరిగారి పేరును చైర్మన్ పదవికి శ్రీ జి. వి. పున్నయ్య శాస్త్రిగారు ప్రతిపాదించగా ఎస్. ఎమ్. సిలార్ గారు బలపరిచారు. డాక్టరు మల్లికార్జునరావుగారి పేరును శ్రీ తిరుపతియ్యగారు ప్రతిపాదించగా శ్రీ ఎస్. అంకమ్మగారు బలపరిచారు. అటు పిమ్మట ఎన్నిక జరిగింది. శ్రీ హనుమయ్య చౌదరిగారికి 21 వోట్లు, మల్లికార్జునరావుగారికి 18 వోట్లు రాగా శ్రీ హనుమయ్య చౌదరిగారు చైర్మన్‌గా ఎన్నికయినట్లు స్పెషల్ ఆఫీసర్ గారు ప్రకటించారు. పోటి చేసిన అభ్యర్థులిద్దరూ వోటు చెయ్యలేదు. (స్వ. వి.)

శ్రీరాములుగారి సంకల్పం

(1-వ పేజీ తరువాయి)

లో సత్యానికి స్థానం ఉన్నదాయని ప్రకాశంగారిని ప్రశ్నించారు. సత్యానికి స్థానం ఎక్కడయని ప్రకాశంగారు బదులు చెప్పారు. దానిపై శ్రీరాములుగారు యీ లోకంలో సత్యానికి స్థానంలేకపోతే తమలోటి వాళ్లకు స్థానంలేదని యీ విషయాలను భావి చరిత్రకారులే వ్రాయవలసి ఉంటుందని అన్నారు.

తరవాతి యీ సంభాషణ అయిపోయాక భాంబమూర్తిగారు ప్రకాశంగారు అక్కడ నుంచి వెళ్లిపోయారు. స్వామిసీతారాముగారీవాళ ఉదయం శ్రీరాములుగారిని చూచి పొంబమూర్తిగారితో కొంతసేపు ముచ్చటించారు.

వైద్యుల ప్రకటన

ఈవాళ 55వ రోజున వైద్యబృందం వారు యీ విధంగా ప్రకటించారు: హృదయధ్వని చాలా బలహీనంగా ఉన్నది పరిగ్గా వినిపించటంలేదు నాడి102. వాంతులుతగ్గలేదువాంతుల్లో పసరు ఎక్కువగా ఉంది. ఎక్కిళ్ళు అలాగే ఉన్నాయి, ఉమ్మి అలాగేపడుతూ ఉంది. గొంతుకపుండుఅయిపోయి నందున ప్రకృతి వైద్యుల సలహా పైలేత కొబ్బరినీరు కొంచం నీళ్లు చేర్చి యివ్వబడుతున్నాయి. శిరోజాల మాత్రం జారీ అయింది. అది బాగా రంగుగా ఉంది.

మనస్సు నిర్మలంగా స్పష్టంగానే ఉంది స్వరం హీనంగానే ఉంది. అయితే వారి పరిస్థితి యింకా అందోళనకరంగానే ఉంది

చూడవచ్చేవారికి శ్రీరాములుగారి మనవి

తమని దర్శించాలనే ఆపేక్షతో ఎవరూ వచ్చి బాధించరాదని శ్రీరాములుగారు విజ్ఞప్తి చేస్తున్నారు. తమ ప్రాయోపవేశ పవిత్రతకు భంగం కలిగించే పనివిధి చేయకూడదని వైద్యచికిత్సలో ఏమైనా చేయదలచుకుంటే కృష్ణంరాజు గారిని సంప్రతిందనిది యేమీ చేయకూడదని ఒకవేళ తమకు స్పృహతప్పినట్లయితే తమ ప్రాయోపవేశానికి భంగం కలిగించే పనివిధి జరగరాదని కోరుతున్నామని వైద్యబృందానికి శ్రీరాములుగారు విన్నవించుకున్నారు అక్కడక్కడి దౌర్జన్యదర్శనలు జరుగుతున్నట్లు తమ కెవిని బరుతున్నాయనీ యే పరిస్థితిలోనూ ప్రజలు అహింసా పద్ధతులనువీమాత్రం విడవకూడదని విన్నవించారు.

కామన్వెల్తు ప్రధానుల ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

దానికి గట్టిగా ప్రయత్నించేవరకు ముందే బ్రిటన్ ఈ ఆర్థికసహాయం చేస్తుంది. అంతేకాకుండా ఏ అభివృద్ధి పథకాల నిర్వహణకోసమైతే బ్రిటన్ నుంచి తాము సహాయాన్ని కోరుతున్నామో ఆ పథకాలక్రింద ఆయా ప్రభుత్వాలు స్వయంగా తగినంత పెట్టుబడి పెట్టాలి. అంటే ఏ ఒక్క పథకానికిగాని దాని క్రింద అయే ఖర్చంతా బ్రిటన్‌దే ఇమ్మని అడిగితే పడదరు.

కామన్వెల్తు రాజ్యాల ప్రధానమంత్రులు మళ్లీ లండన్‌లో ఎలిజబెత్ రాణి పట్టాభిషేక మహోత్సవ సందర్భాన సమావేశం అవుతారు.

భారతప్రభుత్వ ఆర్థికశాఖా మంత్రి శ్రీ చింతామణి దేశముఖ్ గారు ఈ రాత్రి లండన్ నుంచి ఇండియాకు విమానంమీద బయలుదేరారు.

కామన్వెల్తు దేశాలు అభివృద్ధి పథకాల నిర్వహణలో తోడ్పడే నిమిత్తం త్వరలో ఒక కామన్వెల్తు బాంకు ఏర్పాటు చేయబడనున్నట్లు బ్రిటిషు విదేశ

...ములుగారి ప్రాణరక్షణ... అపవ్య కర్తవ్యం

...ధ్ర ప్రాంతాలతో వెంటనే రాష్ట్రస్థాపన ...కాలని ప్రజాసంస్థల, ప్రముఖుల విజ్ఞప్తి

...పంచాయితీబోర్డు ...భ్యర్థన

...డిసెంబరు 8: వెంటనే ...మేర్పరచి శ్రీ పొట్టి ...ప్రాణాలు కాపాడా... ...ని అభ్యర్థిస్తూ హామ... ...తీబోర్డువారు శ్రీ ఎర్రా... ...న్నాధంగారి అధ్యక్షతన ...డొక తీర్మానం చేశారు.

...చిల్లరవ్యాపారస్థుల ...భ్యర్థన

...డిసెంబరు 8: ముదరాసు ...వెంటనే ఆంధ్రరాష్ట్ర... ...పొట్టి శ్రీరాములుగారి ...పాడవలసిందిగా ప్రభు... ...భ్యర్థిస్తూ నెల్లూరుజిల్లా ...స్థులు పెడొక తీర్మానం ...త్వం ఆవిధంగా చేయక... ...తమ పదవులకు రాజీ... ...సిందిగా కోరుతూ తీర్మానం...

...జిల్లాబోర్డు అభ్యర్థన

...జిల్లాబోర్డువారు 8 వ... ...నం ఆముదాలవలసలో, ...క్కంలక్ష్మీనరసింహం... ...న పదవీపేరైపై శ్రీరా... ...మరణదీక్షను బలపరుస్తూ, ...రవాంధ్రమైన ప్రత్యేక... ...వెంటనే నిర్మించి శ్రీరా... ...పాణాలను కాపాడాలని ...ప్రభుత్వాలను కోరుతూ... ...తీర్మానాన్ని... ...తిపాదించారు.

...ధ్యాయుల అభ్యర్థన

...లోని వివిధ ప్రాథమిక... ...పాఠ్యాయలు, 6 వ... ...ఎర. ట్రైనింగు స్కూలు... ...క టీచర్లు (సీనియర్... ...గారి అధ్యక్షతన సమావే... ...సును చీఫ్ కమీషనర్... ..., నిర్వివాద ప్రాంతా... ...ఆంధ్రరాష్ట్రం నిర్మించి... ...ప్రాణాలను కాపాడ... ...తీర్మానమనేశారు.

...సంఘం విజ్ఞప్తి

...మహిళాసంఘ సభ్యు... ...తేదీ బి. జోగులమ్మ... ...సమావేశమై, సత్వర... ...నిర్మాణానికి, కేంద్ర... ...వులు పూనుకొని, ...ములు గారి ప్రాణాలను... ...యాలక్ష్య సాధనకు, ...దీక్షకు ఉద్యమం సాగిం... ...విస్తూ తీర్మానం చేశారు. ...కాంతమ్మ, ఉడు... ...బాయి గారలు సభలో...

...ం మునిసిపాలిటీ ...జ్ఞప్తి

...డిసెంబరు 10: భీమునిపా... ...లిటీ ఆంధ్ర నిర్మాణ... ...కే చర్యలు తీసుకొని శ్రీ... ...ములు గారి ప్రాణము... ...ప్రభుత్వమును కోరుతూ... ...మును చైర్మన్ శ్రీ కే... ...కుణారావు ప్రభుత్వానికి... ...స్తి నిర్మాణమునకు పం... ...వాలని విజ్ఞప్తి చేశారు.

...రత భాషారాష్ట్ర... ...కార్యదర్శి విజ్ఞప్తి

...డిసెంబరు 11: ఆంధ్ర... ...నిమిత్తం ప్రాయోపవేశ... ...చిన శ్రీ పొట్టి శ్రీరాము... ...విరమించవలసిందిగా... ...భా. భాషా రాష్ట్ర సమి... ...శ్రీ కే జి. తోక ఒక... ...సంపించారు.

...రంలో హర్తాళ్

...ములుగారి ప్రాయోపవే... ...నుభూతి సూచకముగా... ...గ్రామములో హర... ...డినది

...రంలో హర్తాళ్

...లుగా ప్రాయోపవేశం... ...రాములుగారి పట్ట... ...అలక్ష్యము చూపు... ...అనమ్మతి సూచకంగా, ...వ తేదీన హర్తాళ్ జరు... ...దయం ఊరేగింపు జరి... ...ప్రాంతాలతోఆంధ్రరా... ..., శ్రీరాములుగారి ప్రా... ...గాడవలసిందిగా, ప్రభు... ..., ఆంధ్ర నాయకులకు... ...పంపించారు.

...పలో హర్తాళ్

...లో శి తేదీన పూర్తి... ...ంది. నిల్వాపురంనుంచి... ...దించేటపాటిండి నర్సా... ...ంధ్ర రాష్ట్ర సత్యా... ...ందున, 2 గంటలు ఆల... ...ంది. ఈ బండిని పాల... ...డా ఆపివట్లు తెలు...

...హాయం కాలం, పత్రి... ...ర్తి గారి అధ్యక్షతన... ...లో వివిధపక్షాల బహి...

...మేశ్వరుని ప్రార్థిస్తూ తీర్మానం చేశారు నగరంలో సంపూర్ణమైన హర్తాళ్ జరుపబడినది. శ్రీయుతులు ఆర్. రామదాసు, కె. సీతారామస్వామి, వి. బాలకృష్ణశాస్త్రి, సి. హెచ్. సూర్యప్రకాశరావు, ఆర్. జోగారావు, ఎ. గంగయ్య ప్రభృతుల సభలో ఉపన్యసించారు. స్థానికప్రజాపార్టీ, విద్యార్థులు, జట్కా బండ్లవారు ఊరేగింపులు జరిపారు.

పాలకొండ విద్యార్థుల సమ్మె

శ్రీరాములుగారి ప్రాయోపవేశమునకు సానుభూతి సూచకంగా స్థానికబోర్డు హైస్కూలు విద్యార్థులు 8వ తేదీన, సమ్మెచేశారు. డిటెన్షన్ విధానాన్ని రద్దు చేయమని కోరడం గూడా యీ సమ్మెఉద్దేశ్యాలలో ఒకటి. ఉదయం షుమారు 700 మంది విద్యార్థులు నినాదాలు చేసుకుంటూ పట్టణ ముఖ్యవీధులనుండా ఊరేగింపు జరిపారు. సాయంత్రం 4 గంటలకు గరిమెళ్ళ కామేశ్వరావుగారి అధ్యక్షతన బహిరంగ సభ జరుపబడింది. శ్రీయుతులు ఆర్. అన్నప్పనాయుడు, కె. డి. ఎస్. ఆర్. పోమయాజులు, యం. పత్యం, ఎ. వెంకటనాయుడు ప్రభృతులు ఆంధ్రరాష్ట్ర ఆవశ్యకతను గురించి డిటెన్షన్లను రద్దు చేయవలసిన అవసరం గురించి ప్రసంగించారు: ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి తక్షణం ఉపక్రమించి, శ్రీ రాములు గారి ప్రాణాలను కాపాడాలని భారత ప్రధానమంత్రికి, తదితర ముఖ్యులకు తంతి విజ్ఞప్తులు పంపుటకు తీర్మానించారు.

కలకత్తా మద్రాసు మెయిలు ఆటకాయింపు

స్థానిక మున్సిపల్ హైస్కూలు విద్యార్థులు 8వ తేదీ ఉదయం, పొట్టి శ్రీరాములుగారి దీక్షకు సానుభూతి సూచకంగా పమ్మెచేశారు. ఎస్. ఎస్. ఎస్. రాజుగారు మూడవమలుపాటు విరాహారదీక్ష నిర్వహించారు. విద్యార్థులు ఊరేగింపుతో స్టేషనుకువచ్చి, కలకత్తా మద్రాసు మెయిలుబండిని, 10 నిముషములపాటు ఆపివేశారు. సాయంత్రం గాంధీమార్కెట్టులో జరిగిన బహిరంగసభలో పత్రిర ఆంధ్రరాష్ట్ర నిర్మాణాన్ని కాంక్షిస్తు తీర్మానం చేశారు.

ఉత్తరమద్రాసు రాజధానిగా ఆంధ్ర రాష్ట్రం

అమలాపురం కోనసీమ కళాశాల పాఠశాల సమితి ఆధ్వర్యాన కిసుపాటి శ్రీరామశర్మగారి అధ్యక్షతన జరిగిన సభలో ఉత్తరమద్రాసును ముఖ్యపట్టణంగా చేసి, మిగత నిర్వివాదప్రాంతాలతో ఆంధ్రరాష్ట్రం యేర్పాటు చేసి శ్రీరాములుగారి ప్రాణాలు కాపాడవలెనని కేంద్రప్రభుత్వాన్ని అర్థిస్తూ తీర్మానించారు. శ్రీ రాములు గారికి ఆయురారోగ్యములను ప్రసాదించవలసిందిగా భగవంతుని ప్రార్థించారు.

రాష్ట్రసమస్యస్వప్రయోజనాలకు వినియోగించవద్దు

ఆంధ్రలోని వివిధ రాజకీయ పక్షముల జాయకులు, ఆంధ్రరాష్ట్ర సమస్యను, తమ తమ రాజకీయపక్షముల ప్రయోజనాలకువినియోగించుకొనుచు ఏకాభిప్రాయమునకు రాజాలనందుకు చింతిస్తున్నామని, రాష్ట్రసమస్య, రాజకీయ ప్రమేయం లేని, ఆంధ్ర నాయకులచేతనే పరిష్కరింపబడగలదని అభిప్రాయపడుచున్నామని అభ్యర్థులు ఆంధ్ర గీర్వాణ కళాశాల విద్యార్థులు, పండితులు ప్రిన్సిపాల్ అప్పారావుగారి అధ్యక్షతన సమావేశమై తీర్మానం చేశారు. రాష్ట్రసమస్యను సాధ్యమైనంత త్వరలో పరిష్కరించాలని కేంద్రప్రభుత్వాన్ని అర్థించారు.

'ప్రాయోపవేశం విరమించాలి'

పసల సూర్యచంద్రరావుగారి విన్నపి

మద్రాసు, డిసెంబరు 11: శ్రీ పసల సూర్యచంద్రరావు (ఎం. ఎల్. ఎ.) గారు ఇల్లా వ్రాస్తున్నారు. "ప్రస్తుత పరిస్థితులలో నిర్వివాద ప్రాంతాలలో ఆంధ్రరాష్ట్రం ఏర్పరుస్తామని పండిత నెహ్రూ చేసిన ప్రకటనకు మనం అంగీకరించడం అవసరమని నా స్వాంతి అభిప్రాయం. పాత అభిప్రాయాలకే పట్టుపట్టుకూర్చుంటే మన చిర మనోరథం ఈతేరక అవకాశం మించి పోయిం దేమోనని నేను భయపడుతున్నాను. శ్రీరాములు గారు ప్రధాని పలహారాను పాటించి, ఉపవాసాన్ని విరమించి, ఆంధ్రులకు వారిసేవను దక్కించగలరని ఆశిస్తున్నాను."

ఆంధ్ర మహాసభాధ్యక్షులు గాడిచర్ల హరిసర్వోత్తమరావు గారు నెహ్రూ ప్రకటనకు హర్షాన్ని తెలుపుతూ ఇల్లా అన్నారు. 'ప్రకాశం పంతులు రెడ్డిగారలు మద్రాసు ఆంధ్రరాష్ట్రంలో చేరాలని దానికి పట్టుబట్టడం లేదు. మద్రాసును ప్రత్యేకరాష్ట్రం చెయ్యాలనే కోరుతున్నారు. ఆంధ్ర మహాసభకూడా మద్రాసు లేకుండా ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి అంగీకారం తెలిపింది. పూర్తి అంగీకారం కుదరాలంటే ఎప్పుడూ సాధ్యపడదు. నిర్వివాద ప్రాంతాలతో రాష్ట్రాన్ని ఏర్పరచాలి. శ్రీరాములుగారు వ్యవహారాలు పరిష్కారం చేయడానికి ఉపవాసాన్ని విరమించాలని విన్నవిస్తున్నాను."

ప్రాయోపవేశం విరమించాలి

పిఠాపురంలో, 9వ తేదీన మునిసిపల్ పౌరదీక్షితులుగారి అధ్యక్షతన జరిగిన బహిరంగసభలో పొట్టి శ్రీరాములు గారు దీక్ష విరమించి వికృతిఉద్యమానికి పాటుకర్తవ్యం వహించాలని అర్థిస్తూ తీర్మానం చేశారు. ఆప్రకారం తంతి విజ్ఞప్తి పంపబడినది. ఆరోజు ఉదయం విద్యార్థులు శ్రీరాములు గారి దీక్షకు సానుభూతి సూచకంగా, సమ్మెచేశారు. కుకానాలు కాఫీహోటళ్ళు, సినీమాలు మూసివేసి హర్తాళ్ జరిపారు.

"శ్రీరాములుగారి ప్రాణాలను రక్షించండి"

చీరాలపట్టణంలో వివిధ రాజకీయ పార్టీల యాజమాన్యములవారు 7వ తేదీ సాయంకాలం గడియార స్తంభంవద్ద మైదానంలో బహిరంగసభ జరిగినది. శ్రీయుతులు కడలి జగ్గారావు కోటరాములు (కాంగ్రెసు), పి. శ్రీరాములు (కమ్యూనిస్టు), బి. వి. విఠల్ (పా. బ్లాకు), అక్కల కోటయ్యగారలు పొట్టి శ్రీరాములుగారి కళారదీక్షతో ఆంధ్రరాష్ట్ర నిర్మాణావశ్యకతనుగురించి ఉపన్యాసాలు చేశారు. ఆంధ్రరాష్ట్రమును తక్షణంనిర్మించి శ్రీరాములుగారి ప్రాణాలను రక్షించండి అని, కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలను అర్థిస్తు తీర్మానాలు చేశారు. ఆంధ్రనాయకులు ఏకాభిప్రాయమునకువచ్చి నిర్వివాదప్రాంతాలతో రాష్ట్రనిర్మాణానికి సమ్మతించవలెనని తీర్మానంలో అర్థించారు. 8వ తేదీన శ్రీరాములుగారి దీక్షకు సానుభూతి సూచకంగా సంపూర్ణమైన హర్తాళ్ జరుపబడినది. పట్టణపౌరకారదయితులు ఆర్. డి. నాథంగారి అధ్యక్షత సమావేశమై, శ్రీ రాములు గారి ప్రాయోపవేశమునకు సానుభూతి ప్రకటిస్తూ, నిర్వివాదప్రాంతాలతో తక్షణం ఆంధ్రరాష్ట్రాన్ని నిర్మించవలసిందిగా కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలను అర్థిస్తూ తీర్మానం చేశారు గుంటూరు పురపాలక సంఘానికి ఎన్నికైన జి. వి. పున్నయ్యశాస్త్రిగారిని అభినందించారు.

జరిగిన బహిరంగసభలో పొట్టి శ్రీరాములు గారు దీక్ష విరమించి వికృతఉద్యమానికి పాటుకర్తవ్యం వహించాలని అర్థిస్తూ తీర్మానం చేశారు. ఆప్రకారం తంతి విజ్ఞప్తి పంపబడినది. ఆరోజు ఉదయం విద్యార్థులు శ్రీరాములు గారి దీక్షకు సానుభూతి సూచకంగా సమ్మెచేశారు. కుకానాలు కాఫీహోటళ్ళు, సినీమాలు మూసివేసి హర్తాళ్ జరిపారు.

హైద్రాబాద్ లో డిటెన్యూలు

ప్రజాసభలో ప్రశ్నలకు హోంమంత్రి సమాధానం

న్యూఢిల్లీ, డిసెంబరు 11: 'నవంబరు 30 తేదీన హైదరాబాదులో 68 స్థిరడిటెన్షనులో వుండిరి. 49 మంది డిటెన్యూల విడుదలకు హైదరాబాదు ప్రభుత్వం యిప్పుడు ఉత్తరువులు జారీచేసింది' అని హోంశాఖ మంత్రి డాక్టరు కట్జూ నేడు ప్రజాసభలో శ్రీ వైష్ణవ్ గారి ప్రశ్నకు సమాధానమిస్తూ తెలిపారు.

చైనా రిపబ్లిక్ అధ్యక్షునికి మంత్రుల అభినందన

చైనీస్ రిపబ్లిక్ వార్షికోత్సవ పండర్భమున యిద్దరు పెర్పూనమంత్రులు చైనీస్ ప్రజా రిపబ్లిక్ అధ్యక్షునికి అభినందన సందేశాలు పంపారు. ఈ సందేశాలను కేంద్రప్రభుత్వంద్వారా పంపలేదు' అని పంథానాథముంత్రి డా॥ కట్జూ నేడు ప్రజాసభలో శ్రీ కే.సుబ్రహ్మణ్యంగారి ప్రశ్నకు సమాధానమిస్తు తెలిపారు. ఈ సందర్భమున డా॥ కాట్జూ ఇంకా యిలాఅన్నారు: 'అంతర్జాతీయ మర్యాదల పనిపరించి విదేశీయ రాజ్యాల అధిపతులకు రాజ్యాధిపతే సందేశాలు పంపాల్సి వున్నది. కనుక పెర్పూనమంత్రులిద్దరు చైనీస్ రిపబ్లిక్ అధ్యక్షునికి పంజెశేం పంపడం ఆచారానికి అనుగుణం కాదు.'

ముత్రులపై చర్య యేమన్నా తీసుకున్నారా? అని అడగ్గా లేదని కట్జూ

గారు సమాధానం చెప్పుతూ, ఇకముందు అవకతవకలు జరగకుండ ఆశించారు. ఇట్టి విషయాల్లో అవలంబించాల్సిన పద్ధతి విషయమై మంత్రుల దృష్టికి తీసుకొనివస్తామని గూడా డా॥ కట్జూ సభ్యులకి హామీ యిచ్చారు.

రాష్ట్ర ఆహార పరిస్థితి

అసెంబ్లీలో చర్చ

గురువారం మధ్యాహ్నం సమావేశమైనప్పుడు శ్రీ ఎస్. నేమయ్యగారు మాట్లాడుతూ ఆహారసమస్య పరిష్కారం అవ్వాలనిన ప్రభుత్వం బంజర్లను భూమిలేనివారికి ఇవ్వాలన్నారు. భూమి సంస్కరణలను అమలుజరిపినగాని నెయ్యిమంది నెత్రూలు కూడ ఆహార సమస్యను పరిష్కరించలేరన్నారు. ఫలహారానికి సభ్యులు పడేయుండు శ్రీకాకుళం జిల్లా ప్రతినిధులు అక్కడి ఆహార పరిస్థితిని గురించి చూట్లాడారు.

శ్రీ కూనిశెట్టి వెంకటనారాయణదొర: శ్రీకాకుళం జిల్లాస్థితి రాయలసీమకన్న అధ్వాన్నంగా ఉన్నదనీ, ఆ జిల్లాలోని నీటివనరులను పరిశీలించి సస్యాభివృద్ధి అయ్యేటట్లు ప్రణాళికలు అమలుచెయ్యాలి. ఆహారధాన్యాలు పరిపోయేటంత పరఫరా చేయాలని. విశాఖ, శ్రీకాకుళం జిల్లాలకు ఉమ్మడి ఉద్యోగులను వెయ్యడంకూడదు.

శ్రీ బొజ్జా అప్పలస్వామి: రాష్ట్రంలో ఏర్పడిన దుస్థితికారణం, ధరలతుడో ప్రభుత్వమా, ప్రజలో తేల్చుకోవాలి. రైతులకు వాస్తవంగా లాభించే విధానాన్నే ప్రభుత్వం అవలంబించాలి'

శ్రీ వి. చిదానందం: "కడప జిల్లాలో పంటలు పోయినందువల్ల కిస్తు రేటు మన్ను ఇవ్వాలి. బత్తెలు తౌలూకాలో 1/8 వంతు చోట పూర్తిగా పంట పోయింది. బత్తెలు సిద్ధపటం తౌలూకాల్లో ఎక్కువ గంజికేంద్రాలు తెరవాలి. ఈ సందర్భంలో జిల్లా అధికారులు కైఖరి ఇంకా పరాయకారిగా ఉండాలి. ఒంటిమిట్ట చెరువు బాగు చెయ్యాలి ఇతర ప్రాజెక్టులను నిర్మించాలి."

శ్రీ మదనగోపాలు కేవలింగ్ రద్దు చేయుటవలన ప్రజల కష్టాలు ఎక్కువ అయ్యాయన్నారు.

శ్రీ నారాయణ కురుప్ మాట్లాడిన తరువాత శ్రీ పీసపాటి పుందరీకాక్షచార్యులు మాట్లాడుతూ శ్రీ గోవిందరావుగారి పదరణను బలపర్చారు. ఈ సంవత్సరం నైరుతి వానలు విఫలమయ్యాయి. వాటులఆలస్యమయ్యాయి. పంటలస్థితి పాడుగవుంది. కొన్నిచోట్ల ఊడ్పులే జరుగలేదు. శ్రీకాకుళము జిల్లాలో 2 అణాల పంటకు మించి లేదు. కనుక పైవారు ఇరిగేషన్ స్కీములను సహాయ కార్యక్రమములను ప్రారంభించ వలసిందిగ కోరియున్నాము. ఆహారమంత్రి ఉత్పత్తి తగ్గిపోయిందని అన్నారు, అందుకు బాధ్యులు ఎవ్వరుకో ప్రభుత్వమే అంటాను. బొబ్బిలి ప్రాంతంలో జాగాబట్టి నీటి వనరులు మరమ్మతులు జరుగకపోవడం-చౌకధర డిపోలద్వారా సప్లయిచేసే బియ్యం తినటానికి యోగ్యముగ లేవు వుప్పుడు బియ్యం సప్లయిచేయవలసిన వారికి పచ్చి బియ్యం పచ్చిబియ్యం కావలసినవారికి ఉప్పుడు బియ్యం సప్లయి చేస్తున్నారన్నారు.

శ్రీ కడప కోటిరెడ్డిగారు: జొన్నల తక్కువ 17 లక్షలు వుండిగా 5 లక్షల టన్నులనే కేంద్రము ను ఎందువలన అడిగారో అర్థం కాకుండా వుంది. పరిగా లెక్కలుచేస్తే తక్కువ ఇంకా ఎక్కువ వుంటుంది. బియ్యంకంటె జొన్నల వుత్పత్తి జొన్నల వాడకము పకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. బియ్యం ధరవంతు లఆహారం కమ్యూనిస్టుపరిభాషలో భూర్జువాఆహారంఅన్నారు. రాయలసీమలో పంటలు బాగాపండయ్యాయి తిండిగింజలు కొనుక్కొనేందుకు డబ్బులేదు. బంగారం, బండి, ఆకరుకు ఇత్తడి రాగి పాత్రలను కూడ తాకట్టుపెట్టి అమ్ముకుంటున్నారు. ఒక శ్రీ మంగళేనూత్రము కూడ అమ్ముకొనేందుకు సిద్ధపడింది. కనుక ప్రభుత్వం ఇంకా ఎక్కువ ధనమును ఖర్చు పెట్టాలని అన్నారు.

శ్రీ మాణిక్యసుందరం, శ్రీకాకుళం తిరుమాస్ వారి ఖారీ జిల్లా ఆహార స్థితిగురించి ప్రసంగించారు.

శ్రీ నారాయణమీనన్ మలబార్ లో ఆకలి మరణములుకూడ సంభవిస్తున్నాయన్నారు. ప్రభుత్వం మలబార్ లో ఆహారవిషయమై చాల ఆశ్రద్ధగ వుందని అన్నారు. ఇటీవల వస్తుందనే భీతివలన ఆహారధాన్యములు పెరిగిపోయాయి. జనం కొనుక్కోలేనంతి పెరిగాయన్నారు.

శ్రీ పంచాక్షరం చెట్టియార్: ప్రభుత్వం కంట్రోలు విధానము పూర్తిగ జయప్రదమని చెప్పగలను. ప్రజలందరు హర్షిస్తున్నారని చెప్పగలను. రాయలసీమలో నే గాక రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలపట్ల కూడ ప్రభుత్వం శ్రద్ధవహించాలి ఉత్తర ఆర్కాటులో వచ్చేపంటలు వచ్చేవరకు చౌకధర డిపోలను ఏర్పాటు చేసి, మైలోను ఎక్కువగ సప్లయి చేయాలి. సహాయ కార్యక్రమములను ఎక్కువగ అమలుజరపాలి.

శ్రీ పి. వెంకటసుబ్బయ్య: ప్రభుత్వము వెంటనే ఎక్కువగ చౌకధర డిపోలను ఏర్పాటుచేయాలి. బియ్యం కానులు చోళం ధరలు పెరిగాయి. సామాన్యుడు బ్రతికటం కష్టంగవుంది. కనుక ధరలను తగ్గించేయత్నం చేయాలి. సహకార వ్యయసాయాల సంఘాలను స్థాపించి ఎరువులు, విత్తనాలు మొదలయినవానిని సప్లయి చేయాలి. అందువలన వ్యవసాయ ఖర్చులు తగ్గుతాయి. బంజరు భూములను పాగు చేసుకొనుటకు రైతులకు ఇవ్వాలి. గండికోట ప్రాజెక్టు, కంచాలమ్మగండిప్రాజెక్టు పాగిలేరుప్రాజెక్టుల నిర్మాణమునకు పూనుకొనిన ఉత్పత్తి ఎక్కువ అవుతుందన్నారు.

శ్రీ కే రామయ్యచౌదరి కరువుకు కారణములను చర్చించుట అవసరం. నెల్లూరులో రి లక్షల యకరాలు పాగు అవుతోంది. అందులో 2½ లక్షల యకరాలు కాల్వలక్రింద పాగుఅవుతోంది. ప్రజలు కరువు కాటకాలకు గురికాకుండా వుండాలంటే ప్రభుత్వ ఎక్కువశ్రద్ధ వహించాలి. ఉదయగిరి తాలూకాలో 1200 యకరాలు 32 చెరువుల క్రింద పాగుఅవుతోంది. చెరువులకు మరమ్మతులు జరుగనందువల తాలూకా రైతాంగం దెబ్బతిన్నది. వారిని రక్షించాలంటే ప్రభుత్వం వెంటనే మైనరు ఇరిగేషన్ పనులను నిర్వహించాలి. రోడ్డుపనులనుకూడ జరిపించాలి. జీవన భృతి బుణాలు ఇవ్వాలన్నారు.

శ్రీ యల్. సి.పయస్: కరువురోజుల్లో నీరా వుత్పత్తికి అనుమతి ఇవ్వాలన్నారు.

శ్రీ కె. సుబ్బారెడ్డి: వర్షాధారంవల పాగుఅయ్యే గ్రామాలల్లో ఈ పంట త్సరం పంటలు లేవు. పల్నాడుతాలూకాలో ఇరిగేషన్ పనులపట్ల ప్రభుత్వం అశ్రద్ధ వహించింది. ప్రజలు కొంత డబ్బు ఇస్తామనిఅన్నా ప్రభుత్వం చిన్నచిన్న పనులను కొనసాగించకపోవటం ప్రభుత్వం చేతిగానితనాన్ని రుజువుచేస్తుంది.

శ్రీ యం. వెంకట సుబ్బారెడ్డి: కర్నూలుజిల్లా అందులో ముఖ్యంగ తిరువెళ్ళ, బనగానపల్లి, కోయిలకుంట్ల తాలూకాలలో క్షామం తాండవిస్తున్నది. ప్రభుత్వం క్షామనివారణకు శ్రద్ధగ పనిచేయాలి. భూమి తనఖా బ్యాంకులను ఏర్పాటుచేసి రైతులకు అప్పు లిప్పించాలి. ఎస్టిమేట్లు తయారై సిద్ధంగవున్న స్కీములన్నింటినీ వెంటనే అమలుజరపాలి. కె. సి. కెనాలును అభివృద్ధిచేయాలి.

శ్రీ యం. ఆర్. అప్పారావు: కృష్ణాజిల్లా మెట్ట తాలూకాలో ప్రజలు కొనుగోలుశక్తిలేక బాధపడుతున్నారు. ఈ మెట్ట తాలూకా ప్రాంతములకు సహాయ పనులు ప్రారంభించి సహాయం చేయాలి. క్షామం శాశ్వతముగ నివారణ అవుటకు ప్రభుత్వము పిడ్డేశ్వరం, నందికొండ ప్రాజెక్టులను కొనసాగించాలి. నందికొండ ప్రాజెక్టును నిర్మించిన రాష్ట్ర ఆహార కొరత తీరిపోతుందనీ బుడమేరు, తమ్మిలేరు ప్రాజెక్టులకు పూనుకోవాలని అన్నారు.

శ్రీ పి. వి. శివయ్య: కంట్రోలు రద్దు అయిన తరువాత కష్టాల సంపిణీతప్ప మరేమీ జరుగలేదు. ప్రభుత్వం స్వేచ్ఛా మార్కెటులో పోటీగ నిలబడినా గాని ధరలు తగ్గవు. ఉత్పత్తి తక్కువ అవుటకు ప్రభుత్వం ప్రజలకు జవాబు చెప్పకోక తప్పదు. ప్రాజెక్టులు రాజకీయులకు బలి అయ్యాయి. కురుమ్మతులు లేక కళేబరవల అయిదారు చెరువులకు గిద్దలూరీళ్లు సప్లయి కావటం లేదని అన్నారు.

శ్రీ కే. రాజగోపాలరావు కంట్రోళ్ల రద్దువలన ప్రజలతో సంబంధమున్న వారెవరూ లాభం గర్గిందని అనలేదు. కంట్రోళ్ల రద్దువలన ధరలు పెరిగాయి. ప్రభుత్వమువారి లెవిలిధానము కూడ సరిగా లేదు. కనీసము 10 ఎకరాలవారిని మినహాయించాలనిసూచిస్తున్నాను. కరెక్టరు ధాన్యం తీసుకొనేవరకు అమ్ముకోవటానికి వీలులేదనటం కూడ లెవీ వుత్పత్తిపై లోపం. యెంతకాలం రైతు వేచివుండాలో తెలియదు. చౌకధర డిపోలను ఎత్తివేయకూడదు. మిగులు జిల్లాలమండి ఈసంవత్సరం ధాన్యము సేకరణమతి చేయటంవల్ల మిల్లులకు నష్టం ఏర్పడి వుత్పత్తికి కూడ దెబ్బ తినుతోంది. కనుక జిల్లాలో నే బియ్యం చేసి ఎగుమతి చేయాలన్నారు.

శ్రీ యల్. లక్ష్మణదాసు: కంట్రోలు రద్దువిధానము జయప్రదం అయినదనే నా నమ్మకం. రైతులకు నిటిపరపతి కలుగచేయాలి. శ్రీ కొమరిగుంటలో పనాకార బ్యాంకు నూపర్ సీసు చేయబడింది. ఈ పరపతి లోపములవల ఉత్పత్తిపడిపోయింది. వంశిధార ప్రాజెక్టును నిర్మించిన 8 లక్షల యకరాలు పాగు అవుతాయి. రైతులు 3 కోటు అప్పుకూడ ఇస్తామన్నారు. వాగావళి, జంజావతి ప్రాజెక్టులను నిర్మించాలి. రాష్ట్రమును ఉన్నప్రాంతాలు, లేని ప్రాంతాలు రెండుగ విభజించి లేని చోట్ల పనిజరిగేటట్లు చూడాలి, క్షామమును శాశ్వతముగ నివారించుటకు ప్రభుత్వము పూనుకోవాలి అన్నారు.

శ్రీ జి. కొండయ్య: కంట్రోళ్లు రద్దు అయినవెంటనే ధరలు కొంచెం తగ్గినా తరువాతి గ్రామాల్లో గింజలేకుండా వగరాలకి ఎగుమతి అయి ధరలు విపరీతముగ పెరిగిపోయాయి. ప్రజలకు ముఖ్యముగ హరిజనులకు ముస్లిములకు పనిలేక బాధపడుతున్నారు. ఈవిధంగ గ్రామములలో అరాచకము తాండవిస్తున్నది. ఇటీవల వానపడినా ప్రభుత్వం సహాయ కార్యక్రమములను నిలపకుండా కొనసాగించాలి. మైనరు ఇరిగేషను పనులుప్రారంభించి పనికలిపించి చౌకధర డిపోలను ఏర్పాటుచేయాలన్నారు.

శ్రీ బి. కృష్ణమూర్తిరావు: ఆహారం విషయంలో రాష్ట్రం చాలదుస్థితిలో వుంది. జనాభా పెరిగిందికాని ఆహారోత్పత్తి పెరుగలేదు. ప్రభుత్వము ఆహారోత్పత్తికి పశ్యాభివృద్ధి స్కీములటాంటి. అనేకము అమలు జరపింది. ప్రాజెక్టుల నిర్మాణమునకు ప్రభుత్వం ప్రజలు కొంతఖర్చును భరించాలంటున్నది. రాష్ట్రమును అభివృద్ధి అయిన ప్రాంతం అభివృద్ధికావలసిన ప్రాంతముగ విభజించి పనులను నిర్వహించాలి. జిల్లా ఆహార సంఘములలో సభ్యుల నూదనవలకు అధికారుల ఏమీ విలువ ఇవ్వటంలేదు. ఈవిషయంలో ప్రభుత్వ ఉద్దేశ్యమేమిటో తెలియజేయాలి.

శ్రీ నాగభూషణం: బెల్లారి జిల్లా జొన్నలవిషయంలో మిగులుజిల్లాఅయి నాతాసంవత్సరం కొలమానం బాగుండినందున తిరుగుజిల్లాగమారింది. అయినా ఇతరజిల్లాలకు జొన్నల ఎగుమతి ఆగలేదు, అందువలన ధరలు పెరిగాయి కనుక వెంటనే దిగుమతులను నిలిపివేసి ధరలను అదుపుచేయుటఅవసరం. తుంగభద్ర క్రింద లోయర్ కాల్వకు 1958 జూన్ లో నీరు పప్పయి చేసిన జిల్లాలో జొన్నలపంట చాల ఎక్కువ అవుతుంది. హయ్యర్ లెవల్ కెనాల్ నుకట్టిన బళ్ళారిశీమగాక అనంతపురం కడప జిల్లాలకుకూడ లాభిస్తుందన్నారు.

శ్రీ కె. వి. రామస్వామి: కంట్రోళ్లు రద్దు అయిన వెంటనే ధరలు పెరిగాయి. ధరలను అదుపులో వుంచుటకు ప్రభుత్వం ఏమి చేయబోతోందో? ఉత్పత్తి అధికం కావాలని ఆహార మంత్రి అన్నారు. రైతులకు భూకర్యాలు కలుగచేయని ఎడల ఉత్పత్తి అధికంకాదు.

శ్రీ సుబ్రహ్మణ్య గౌండర్: సేలం జిల్లాకుకూడ జీవ భృతి బుణాలు ఇవ్వాలన్నారు.

శ్రీ పి. నాగిరెడ్డి: అవసరమైనచోట అవసరమైనంత కాలము చౌకధర డిపోలను ఏర్పాటు చేయాలన్నారు.

శ్రీ రామబ్రహ్మంగారు మాట్లాడుతూ ఈ రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానమును కేంద్ర ప్రభుత్వం ఇతర రాష్ట్రాలు అనుకరిస్తున్నందుకు చాలసంతోషం వుందన్నారు. చౌకధర డిపోలలో బియ్యం మంచిది లేకపోయినా పరపెడితే బయట మంచిబియ్యం దొరుకుతున్నందుకు సంతోషించాలి. రాయలసీమలో మెట్ట పైర్లు పాడైపోయాయి ఇటీవల వర్షం పడిందని చెప్పి గంజికేంద్రాలను చౌకధర డిపోలను తీసివేసిన ప్రజా నీకము బాధపడుతుందన్నారు.

శ్రీ టి. లక్ష్మీనారాయణరెడ్డి:- ఆహారమంత్రి మాట్లాడుతూ క్షామమునకు జనాభా అభివృద్ధి కారణమనటం చాల శోచనీయం అన్నారు. పెట్టి ఆహార స్థితికి ప్రభుత్వంపైన కూడ కొంత బాధ్యతవుంది. కంట్రోళ్లు తీసివేయుటవలన ప్రజలకు మేలు ఏమీ జరుగలేదు. రాయలసీమవారు క్షామంతో బాధపడుతున్నారు. ప్రభుత్వం క్షామ కమిషనర్ ద్వారా వచ్చే నివేదికలపై ఆధారపడుతోంది. జీవనభృతి బుణాలను ఇవ్వటం ప్రభుత్వ కనీస ధర్మం. ఆ పనినికూడ ప్రభుత్వం చేయలేదు. బుక్కపట్నం చెరువును మరమ్మతు చేయాలని సూచించారు. శ్రీ పసలశూర్యచంద్రరావుగారు మాట్లాడిన తరువాత స్పీకరు మధ్యాహ్నానికి ఉదయానికి వాయిదా వేశారు.

కెన్యాపట్ల బ్రిటిష్ వలసల మంత్రి వైఖరి

కామన్సులో తీవ్రఖండనకు కార్మికపక్ష సన్నాహం

లండన్, డిసెంబరు 11: కామన్సు సభలో వచ్చేవారంలో (బహుశా మరువారంశాదు) కెన్యాను గురించి చర్చ జరుగుతుంది. ఈ సందర్భంలో వలసశాఖా కార్యదర్శి ఆలివర్ లిటిల్టన్ మీద కార్మికపక్ష సభ్యులే కాకుండా లిబరల్ పార్టీ సభ్యులుకూడా తీవ్రంగా దాడిచేయదానికి నిశ్చయించుకున్నారు. కెన్యాలోను ఆఫ్రికాలోని యితర వలసలలోను ఏర్పడిన ఆర్థిక సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం తీసుకునే చర్యలు తీసుకోవాలంటూ కార్మికపక్షంవారు యిదివరకే ఒక తీర్మానాన్ని దాఖలుచేసి వున్నారు.

కెన్యాప్రభుత్వం

నేడు ప్రదర్శింపబడు చిత్రం
ప్రతిభావాణి
చిన్న కోడలు (తెలుగు)
శామధేను థియేటరు
మైలాపూరు లిమి.

ఈ కంపెనీలో మీరూ పెయ్యండి
ది బాంబే మ్యూచ్యుయల్
స్థాపితము: 1871
కొంకీ మ్యూచుయల్ బిల్డింగ్ హార్నబీ రోడు. బొంబాయి.

ఉదారమైన కమిషన్‌పై ఏజంట్లు కావలెను. లీడ్ ఏజంట్లు: పెద్దన్ను యుడు. ఏ. రామస్వామి ప్రభుత్వ ప్రజర్సు, బొంబాయి మ్యూచుయల్ అసెంబ్లీ, 322-23, లింగిచెట్టి వీధి మద్రాసు-1.

కుష్ఠు * బొల్లి
కచ్చితమైన మందులు, సెగ, పవాయి వ్యాధులకు, గ్యారంటీ చికిత్స. క్యాటలాగుకు చిరునామా. జి. వి. రెడ్డి అండ్ కో, (రిజిస్టర్డు) "భాస్కర నిలయము" గోపాలపురం, తూ. గోదావరి.

స్టాకిస్టులు కావలెను

నెహ్రూ ప్రకటనకు రాజాజీ అపార్థం

నాగిరెడ్డిగారి జవాబు

మదరాసు, డిసెంబరు 11: "వెంటనే ఆంధ్రరాష్ట్రం ఏర్పడాలన్న రాయలసీమ వారితో కూడ స్థానముగ నప్పందం కుదరాలని ముఖ్యమంత్రి శ్రీ సి. రాజగోపాలాచారిగారు నిన్న అసెంబ్లీలో నెహ్రూ ప్రకటనకు-అపార్థం చెప్పటం ఆశ్చర్యకరం వుందని ఆంధ్ర కమ్యూనిస్టు నాయకుడు శ్రీ తరిమెల నాగిరెడ్డిగారు ఇవ్వాళ ఒక ప్రకటన చేశారు.

"రాయలసీమలో వెంటనే ఆంధ్ర రాష్ట్రం యేర్పడాలని, అభిప్రాయం ప్రబలముగ వుందని విషయాన్ని ఇంతవరకు ప్రభుత్వం గుర్తించకపోవటం విచారకరం. కొద్దిమంది కాంగ్రెసువారు, ఏ స్వార్థపరులో ఇందుకు వ్యతిరేకంగ వున్నారేమో! ఇటువంటి ప్రకటనవలన వైమనస్యాలను పృష్ఠించుటయేగాక తిక్కలితంగ ఏర్పడే దుష్పరిణామములను ప్రభుత్వం ఎదుర్కొనవలసి వుంటుందని"కూడ నాగిరెడ్డిగారు అన్నారు.

ఆగస్టు, సెప్టంబర్లలో జరిగిన భూదానాలు

5, 523 మందికి 28, 641 ఎకరాలు

హైదరాబాదు, డిసెంబరు 10: ఈ సంవత్సరం ఆగస్టు, సెప్టెంబరు నెలలలో పంపిణీచేసిన 15 జిల్లాలు మొత్తంమీద 5,523 మందికి భూములేని వీరికి 28, 641 ఎకరాల భూములు దానం చేయబడినట్లు ముఖ్యమంత్రి రామకృష్ణరావుగారు వేటి శాసనసభలో తెలియజేశారు.

హైదరాబాదు పెద్దలతో ఛెస్టర్‌బౌల్సు మంతనాలు

హైదరాబాదు, డిసెంబరు 10: ఇండియాలోని అమెరికా రాయబారి ఛెస్టర్ బౌల్సు, నెటిదినం ముఖ్యమంత్రి రామకృష్ణరావుగారినీ, పంస్థాన పలహారాదు వల్లోడీగారినీ, ప్లానింగుమంత్రి బసవరాజుగారినీ. ఇంకా మరికొందరు అధికారులనూ కలుసుకొని మాట్లాడారు. ఆ సమావేశంలో కమ్యూనిటీ ప్రాజెక్టు పథకంగురించి చర్చింపబడినట్లు విశ్వసింపబడుతున్నది.

మద్రాసు మేయరుకు బాబూ రాజేంద్రప్రసాదు సందేశం.

మద్రాసు, డిసెంబరు 11: తన జన్మదినోత్సవ సందర్భంలో శుభాకాంక్షలు పంపినందుకు భారత రిపబ్లిక్ అధ్యక్షులు శ్రీ బాబూ రాజేంద్రప్రసాదుగారు మద్రాసు మేయరుకు తమ కృతజ్ఞత తెలియజేస్తూ సందేశం పంపారు.

అంతర్జాతీయ కార్మిక సంస్థ వలస కట్టుబాటు

సింహళం ఆమోదించనందున కలుగుతున్న ఇబ్బంది

న్యూఢిల్లీ, డిసెంబరు 10: ఉద్యోగంకోసం వలసవెళ్లే విషయమై అంతర్జాతీయ కార్మిక సంస్థ ఏర్పరచిన కట్టుబాటును సింహళం ఆమోదించకపోవడంవల్ల ఆ దీవిలోని 750 వేల భారతీయ కార్మికులకు బహుళ కలుగుతోందని కార్మికశాఖ డిప్యూటీమంత్రి అబీద్ అలీ నేడు ప్రజాసభలో అన్నారు. సింహళ ప్రభుత్వం ఆ కట్టుబాటును ఆమోదించివల్లయితే జీతాలు, సెలవులు మొదలైనవాటి విషయంలో భారతీయ సింహళ కార్మికుల మధ్య వివక్షత చూపడానికి వీలులేకుండా పోయేదని కూడా ఆయన అన్నారు.

సింహళ ప్రధానికి తాత్కాలిక వాస్తవ్యుల విజ్ఞాపిక

కొలంబో, డిసెంబరు 10: సింహళంలో పౌరహక్కు పొందకుండా వుండే భారతీయుల విషయంలో ప్రభుత్వవిధాన మేమిటో స్పష్టంగా తెలియచేయాలని సింహళ తాత్కాలిక వాస్తవ్యుల సంఘంవారు ప్రధాని సేనానాయకకి సమర్పించిన విజ్ఞాపికలో కోరారు. వలస రాజకీయాల కంట్రోలర్ ఇండియా పౌరులుగానే వుండదలిచేవారు కోరే నివాసానుమతిపత్రాలు ఇచ్చేందుకు అవాధ్యమైన షరతులు పెడుతున్నాడు. ఇట్టి అనుమతులు కోరేవారు ఏయేపత్రాలను అధికారులకు దాఖలు చేయాలో నిర్దిష్టంగా ఎవరూ తెలపడం లేదు. ఇందువల్ల చాలా ఇబ్బందులు కలుగుతున్నాయి. అని వారావిజ్ఞాపికలో తెలిపారు. సింహళ పౌరత్వం పొందనివారు యథాపూర్వంగా నిరాటంకంగా తమ వృత్తులు సాగించు కోవడానికి అనుమతిస్తామని 1947 లో న్యూఢిల్లీలో జరిగిన ఉభయ ప్రభుత్వ సంప్రతింపులలో అప్పటి భారత ప్రధాని హామీ ఇచ్చివున్నారనీ అవిషయాన్ని మనస్సులో వుంచుకొని తాత్కాలిక వాస్తవ్యుల విషయం కూడా సానుభూతితో వ్యవహరించాలనీ వారు కోరారు.

పారిశ్రామిక పెట్టుబడి సంస్థ బిల్లు

సెలెక్టుకమిటీకి బిల్లు

న్యూఢిల్లీ, డిసెంబరు 10: పారిశ్రామిక పెట్టుబడి సంస్థ (ఇండస్ట్రియల్ ఫైనాన్స్ కార్పొరేషన్) చట్ట సవరణ ప్రతిపాదించబడ్డ బిల్లును సెలెక్టు కమిటీకి పంపు స్టేట్స్ కౌన్సిల్ ప్రతిపాదించింది.

అతితీవ్రంగా జరిగిన చర్చకు ఆర్థిక శాఖ డిప్యూటీ మంత్రి ఎం. సి. షా ఘాటుగా జవాబిస్తూ బిర్లా సిమెంట్ మిల్లుకు అప్పు ఇవ్వటంలో కుంభకోణం ఏమీ జరగలేదని ఉద్ఘాటించారు. కార్పొరేషన్ మీద మోపబడ్డ ఇతర ఆరోపణలను కూడ ఆయన ఖండిస్తూ ఆర్థికమంత్రి జెకెముఖ్ లండన్ నుంచి తిరిగి వచ్చిన వెంటనే, అప్పు లివ్వబడిన సంస్థల పేర్లు వెల్లడించే విషయమై ప్రభుత్వం ఆలోచిస్తుందని కూడా ఆయన వెల్లడించారు.

చర్చలో మైసూరు ప్రతినిధి పి. జి. కె. రెడ్డి గారు మాట్లాడుతూ ఈ సంస్థ దగ్గర పారిశ్రామికులు అప్పు తీసుకుని, వాటితో ఉత్పత్తిని పెంచటానికి బదులుగా సాంతిచక్కలను పద్దుకున్నారని విమర్శించారు.

డిప్యూటీ మంత్రి ఎం. సి. షా బిర్లా సిమెంట్ మిల్లును గురించి మాట్లాడుతూ ఆ మిల్లుకు 46 వేల మంది కడుళ్ళు, 864 మరమగ్గాలూ ఉన్నవనీ కిందటి సం॥ 87 లక్షల లాభం వచ్చినదనీ, అందువల్ల దానికి అప్పు ఇవ్వటంలో పన్నేమీ లేదని అన్నారు.

కార్పొరేషన్ అధ్యక్షుడు లాలా శ్రీరాంగారు తనకు వెంటనే సంస్థలకు కార్పొరేషన్ చేత అప్పు ఇప్పించినందుకు విమర్శలు వచ్చినవి.

కార్మికుల ఆరోగ్యరక్షణ

చెన్నపురి, డిసెంబరు 10. పారిశ్రామికులు తమ వ్యవస్థలలో పనిచేసే వారి ఆరోగ్య రక్షణను తగు ఏర్పాట్లు చేయడము మంచి పెట్టుబడిగా రాణిస్తుందనీ, ఆ చేయడం ఏకోదర్మకార్యం కాక, ఒక నైతిక బాధ్యతను నిర్వర్తిస్తున్నట్లు చేయాలనీ ఆఖిల భారత పారిశ్రామిక వైద్యమండలి వార్షిక మహాసభకు అధ్యక్షులవహించిన డాక్టర్ కె. కె. పరేల్ అన్నారు.

ఈ మండలి చతుర్థ వార్షిక మహాసభ నేడు ఇక్కడ ప్రారంభమైంది. మూడు రోజులు జరుగుతుంది. దేశం వివిధ ప్రాంతాలనుంచీ 50 మంది ప్రతినిధులు వాల్గొంటున్నారు.

మైసూరు ముఖ్యమంత్రి కె. హనుమంతయ్య మహాసభను ప్రారంభిస్తూ పారిశ్రామికులు ఈ మండలికి తోడ్పడాలనీ, అది దేశోపాధి మేకాక, వారి స్వంతానికి కూడా హితమయినట్టిదనీ అన్నారు. రిటైరైన డాక్టర్లు ఈ విషయంలో ఆసక్తి వహించి తోడ్పడాలన్నారు. మైసూరులో 7 వేల పైచిలుకు పరిశ్రమలలో 93,475 మంది పనిచేస్తున్నారు. పెద్ద పరిశ్రమలలో సామాన్యంగా ఆరోగ్య వాతావరణం వుంటుంది. ఒక్కొక్క పారిశ్రామిక వ్యవస్థలోనివారు ప్రత్యేకం కొన్ని బబ్బులకు గురిఅవుతూంటారు. అందుకు కారణమేమిటో తెలుసుకొని నివారణోపాయాలు చూపటం, అమలు చేయడం చాలా అవసరం అని ఆయన అన్నారు.

దేశాభివృద్ధి పథంలో మాత్మఘట్టం ప్రారంభం

బికార్ నదిపై ఆనకట్ట నిర్మాణం

కలకత్తా, డిసెంబరు 10: నివాళి కానులేని వంగ వరదులలో ఒకటైన బికార్ నదిని 42 అడుగుల వ్యాసంకల సారంగంలోనికి లాక్షితంగా మరలించి దామోదరవ్యాలీ కార్పొరేషను పొరువదికి మెయిదాన్ ఆనకట్ట నిర్మాణం ప్రారంభించడంతో భారత దేశాభివృద్ధి పథకంలో ఒక నూతన ఘట్టం ప్రారంభ మైనది. డి. వి. సి. వారు నిర్మిస్తున్న పెద్ద ఆనకట్టలలో యిది ఒకటి. లోయ దిగువభాగమును నివాసకరమైన వరదలనుంచి కాపాడడానికి వారు ఈ ఆనకట్ట నిర్మిస్తున్నారు. ఈ ఆనకట్ట నిర్మాణం 1944 సం॥ములో పూర్తిఅయినప్పుడు 10 లక్షల ఎకరాలు పొనులోనికి రావడమేగాక 8 వేలకి లా వాట్ల జల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి అవుతుంది. ఈ ఆనకట్టకోసం ప్రజలల్లో 80 అడుగుల ఎత్తు పెంచింది. 6,700 మైళ్ల కాల్వలుత్రవ్వి పనిగూడా చురుకుగా సాగుతున్నది. నది కుడి పార్శ్వమున 1,110 అడుగుల పొడుగు సారంగం తవ్వారు. తూ. బంజాబు వండలి థ క్రా సారంగం తరువాతి భారతదేశంలో యిదే విశిష్టమైన సారంగం. ఈ సారంగంఎత్తు 91 అడుగులు. వెడల్పు 31 అడుగులు డి. వి. కార్పొరేషనువారు యిదివరకు యిట్టి ఆనకట్టలు రెండు నిర్మించారు. ఇది మూడవది ఇది దేశాన్ని సౌభాగ్యవంతం చేస్తుంది.

తుక్కు ఇనుము కరిగించే సౌకర్యాలు

పార్లమెంటు ఎగువసభలో ప్రశ్నలకు మంత్రుల జవాబు

న్యూఢిల్లీ, డిసెంబరు 10: ప్రజాసోషలిస్టుపార్టీ సభ్యుడు శ్రీ సి. శేగిడ్డిగారు వేసిన ఒక ప్రశ్నమీద, ప్లేట్స్ కాన్సిలులో యీ వేళ తుక్కు ఇనుము ఎగుమతుల విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని గురించి అరగంటసేపు చర్చ జరిగింది. వాణిజ్య కాఖామంత్రి శ్రీ డి. పి. కర్మార్కర్ గారు ప్రభుత్వ విధానాన్ని వివరిస్తూ, మరీ తుక్కురకం ఇనుమును యెందుకు కొరగాని దానినీ, స్వదేశంలోని ఎలెక్ట్రిక్ కొలుములలో కరగించడానికి సాధ్యంగాని దానినీ మాత్రమే విదేశాలకు ఎగుమతి చేయనిస్తున్నామని తెలియజేశారు.

అనంతరం టి. టి. కృష్ణమాచారిగారు చర్చలో కల్గించుకొని, తుక్కు ఇనుమును మక్కలక్రింద వరికి కరగించడానికి మన దేశంలో తగినన్ని కొలుములుగాని వరుకుకు యంత్రాలుగానీ లేవనీ బ్లాక్‌వాంగల్ హీలాగడ్ ప్రాజెక్టులు పూర్తి అయి అదనపు విద్యుచ్ఛక్తి లభిస్తే అప్పుడు కొత్త ఎలెక్ట్రిక్ కొలుములను అవసరమైతే ప్రభుత్వమే ఏర్పాటు చేస్తుందనీ తెలియజేశారు.

'ఎనిమిదికిమించి ఎంట్రీలు స్వీకరించరాదు'

ప్రయివేట్ కాంపిటీషన్లపై బొంబాయిప్రభుత్వ నిబంధన

బొంబాయి, డిసెంబరు 9: ప్రయివేట్ కాంపిటీషన్లు జడిపెందుకు లైసెన్సు తీసుకొన్నవారు ఏ ఒక్క కాంపిటీషనుకు ఎనిమిదికిమించి ఎంట్రీలను స్వీకరించరాదని బొంబాయి ప్రభుత్వం ఒక నిబంధన చేసింది. గాటరీలు, ప్రయివేట్ కాంపిటీషన్లకు సంబంధించిన ఈ నిబంధనలను నిన్న ప్రత్యేక గజెటులో ప్రకటించారు. ఈ నిబంధనల ప్రకారం ఈ రాష్ట్రం పలువల ప్రచురణలయిన పత్రికలలోగానీ, ప్రచురణలలోగానీ వుండే లాటరీలేదా ప్రయివేట్ కాంపిటీషనుకు లైసెన్సు తీసుకోవాలి.

భారతీయ టీ కంపెనీలకు ఆర్థిక సహాయం

న్యూఢిల్లీ, డిసెంబరు 10: 1953 లో టీ పాను బాహాటంగా జరిగేందుకు బాంకులద్వారా తోట యజమానులకు ఆర్థిక సహాయము చేయించాలని ప్రభుత్వము ఉద్దేశిస్తున్నట్లున్నా, బాంకులకు ఇందునిమిత్తమై ఎట్టి గారంటీలు ఇవ్వాలో అనే విషయమై ప్రభుత్వం త్వరలో విచారణ జరపగలదని, వాణిజ్య పారిశ్రామికశాఖా మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారిగారు పార్లమెంటులో ఈ వేళ వెల్లడిచేశారు. బాంకులద్వారా ఈవిధంగా ఆర్థిక సహాయంపొందే కంపెనీలు ప్రభుత్వపు గారంటీకి వివరాలూ, వాటాదార్లకు డివిడెండ్లు పంచకూడదనీ, కార్మికులను పెద్దఎత్తున బర్తరఫు చేయకూడదనీ, ఈరకమైన నిబంధనలను అన్నిటినీ ప్రభుత్వం విధించగలదు. ఈసహాయం ముఖ్యంగా భారతీయకంపెనీలకే ఉద్దేశించబడిందనీ, అవసరమైతే తగిన మరి తులమీద యూరోపియన్ కంపెనీలకు కూడా సహాయం చేయడానికి అభ్యంతరం వుండదనీ, కృష్ణమాచారి గారు తెలియజేశారు. ప్రస్తుతం 275 భారతీయకంపెనీలకు ఇట్టిసహాయం అవసరమైవున్నట్లు ఆయన వెల్లడిచేశారు.

ఇజ్రాయిల్ రాయబారిపై ఆరోపణలు

వెనుకకుపిలిపించాలని పోలెండ్ పక్ష ప్రభుత్వాల కోరిక

తెల్‌అవీవ్, డిసెంబరు 10: వార్సాలోని ఇజ్రాయిల్ రాయబారిని వెనుకకు పిలిపించవలసిందని పోలెండ్ ప్రభుత్వం కోరినట్లు ఇజ్రాయిలు విదేశాంగశాఖవారు ప్రకటించారు. ఈ రాయబారి దక్షవేకియాకుకూడా రాయబారిగా వ్యవహరిస్తున్నాడు. దక్షవేకియా ప్రభుత్వం, ఇతడు తమ అంతరంగిక విషయాలలో కలగచేసుకొంటున్నాడని ఆరోపిస్తూ, ఇతడిని వెనుకకు పిలిపించవలసిందిగా గత శనివారం వారు కోరివున్నది.

మాకార్థర్ ఐసెన్‌హోవరు సంభాషణలు

న్యూయార్కు, డిసెంబరు 10:— అమెరికా అధ్యక్షుడుగా ఎన్నికయిన జనరల్ ఐసెన్‌హోవర్ దేశానికి తిరిగివచ్చాక న్యూయార్కులో జనరల్ డగ్లస్ మాకార్థరుతో కలిసి కొరియా యుద్ధం విషయమై ఆయన అభిప్రాయంకలుసుకొంటూనే యుద్ధవాన 'హెలీ వా'లో వున్న విశ్వసనీయమైన ఒక వర్గం ద్వారా తెలుస్తున్నది.

కే. శే. మాడపాటి రామచంద్రరావుగారు

శ్రీ కృష్ణాచార్యజోషీ సంతాపం

న్యూఢిల్లీ, డిసెంబరు 9. పార్లమెంటులో హైదరాబాదు సభ్యుడైన శ్రీ కృష్ణాచార్యజోషీగారు మాడపాటి రామచంద్రరావుగారి మృతికి గాఢసంతాపం వెల్లడిస్తూ ఈ క్రింది ప్రకటన చేశారు:

"సహచరుడు, స్నేహితుడు అయిన రామచంద్రరావు మృతివార్త ఇప్పుడే విని విస్తాంతిపోయాను. ఆయన ఆకాల మరణం ఒక్క ఆయన కుటుంబానికే కాదు; ఇన్నేండ్లుగా ఆయన సేవ చేస్తూవచ్చిన హైదరాబాదు సంస్థానం మొత్తానికే గొప్పనష్టం. పోరాటపు రోజులలో కాంగ్రెసుకు ఆయన చేసిన సేవలు అమూల్యమైనవి. ఆయన ప్రజా ప్రతినిధులు, కచ్చితమైన నిర్దయుల్లేనము, ఆయన ధైర్యము, ఆయన కార్యశ్రద్ధలు-ఇవే ఆయన జవానురాగాన్ని అంతగా చూరగొనుటకు కారణాలు. తీవితంలో ఆయన ఒక తాత్వికవృత్తి వహించేవాడు. కనుకనే, ఎట్టి కష్ట సమస్యలనైనా (రాజకీయంగానీ, ఇతరంగానీ) ఆవలీలగా ఎదుర్కొనగలిగేవాడు. ఆయన అరవిందుని భక్తుడు. సరూపదేశానుసారంగానే ఆయన తన జీవితాన్ని తీర్చి దిద్దుకొంటూవచ్చేవాడు. ప్రేమలూరితమైన ఆయన స్వభావమూ, ఆ చిరునవ్వు ముఖమూ ఆయన మిత్రులు ఇంతిటంతట మరచిపోలేదు. ఆయనఆత్మకుశాంతి చేకూరుగాక."

ఉస్మానియా ఆంధ్ర విద్యార్థి సంఘ సానుతాపం

హైదరాబాదు, డిసెంబరు 8: మాడపాటి రామచంద్రరావుగారి మృతికి సంతాపం తెల్పుటకై ఉస్మానియా విశ్వవిద్యాలయ ఆంధ్ర విద్యార్థి సంఘం వారు ఒక సభ జరిపి ఈ క్రింది తీర్మానం చేశారు:

"హైదరాబాదు స్టేట్ కాంగ్రెసు సుప్రసిద్ధనాయకులైన మాడపాటి రామచంద్రరావుగారు దేహయాత్ర చాలించుట మనకెంతో విచారకరమైన విషయం. వీరు చేసిన ప్రజాసేవ అపారము. వీరు కళా, సాంస్కృతిక, రాజకీయ రంగములందు అవిరళ కృషి సల్పిరి. హైదరాబాదు నిరంకుశ ప్రభుత్వమును కూలద్రోయుటకు వీరు స్టేట్ కాంగ్రెస్ పోరాటములో జూపిన ధైర్య సాహసములనన్య సామాన్యములు. త్యాగశీలురు, ఆంధ్రాభిమానులు, ప్రముఖరాజకీయ నేతలు, ప్రజాసేవకులు అయిన మాడపాటివారి మృతి తెలంగాణా ప్రజలకు తీరనిలోటు.

శ్రీ వారి మృతివలన దుఃఖితులైయున్న వారి కుటుంబము పట్ల, హైదరాబాదు ప్రజల పట్ల, ముఖ్యముగా తెలంగాణా ప్రజలపట్ల, మా సానుభూతిని, సానుతాపమును తెలుపుచున్నాము, పరమేశ్వరుడు వారి ఆత్మకు శాంతినొసంగుగాక."

న్యూయార్కు, డిసెంబరు 11:— ఇజ్రేలీ వనుకులవారు 'అబ్రహాం గ్రాండ్' దగ్గరకురావడం కనిపెట్టి వుండాల్సిందని బోర్డర్ ప్రాంత తీర రక్షణబృందానికి ఉత్తరువులు జారీ అయినవి. తన తండ్రిని కెలీ అవిన్ మంత్రివర్గంలో నియమించకపోతే వారవను ముంచివేస్తానని ఈ బాబ కెట్టెల్ బెదరించాడు. ఈ బాబను కనిపెట్టి వుండాల్సిందని తీర రక్షణదళం వారు కాపలా నిమిత్తం ఉత్తరువు చేశారు.

కంగుంది జమీందారీ

వ్యవసాయమంత్రికి విజ్ఞప్తి

మద్రాసు, డిసెంబరు 8: శ్రీయుతులు డి. రామబ్రహ్మం, ఎం. ఎల్. ఎ. ఇ. ఎల్. రాఘవ మొదలి, ఎ. కె. హనుమంతరాయ గౌండర్ ఎం. ఎల్. ఎలు ఎల్. సుందరరాజ అయ్యంగార్, జి. రామప్పనెట్టి కుప్పం తాలూకా వ్యవసాయదారుల పూర్వం కంగుంది జమీందారీ గ్రామస్థుల పక్షాన వ్యవసాయ మంత్రికి ఈ క్రింది విజ్ఞప్తిని సమర్పించారు.

"ప్రభుత్వంవారు వశం చేసుకున్న పూర్వ కంగుంది జమీందారీని కుప్పం ప్రధాన కార్యస్థలం కంగుంది జమీందారు గైతులసంఘం గైతుల భాధలను గూర్చి పూర్వం జమీందారుకు ఇప్పటికి ప్రభుత్వానికి నివారణోపాయం విన్నవించుకొని వుంది. పూర్వ జమీందారు గైతుల సంఘమే కుప్పం తాలూకా వ్యవసాయదారుల సంఘంగా మారింది. జమీందారీ రద్దు వాటిమంచి భూముల పట్టేజరుగుతోంది. కంగుంది అడవులకు ఒక దీర్ఘమైనట్టి విచారకరమైన చరిత్ర ఉంది. ఒకానొకప్పుడు దట్టముగా మండిన ఈ అడవులు చాలావరకు మైదానాలయినవి. వెనుకటి జమీందారు మైసూరుగా 1919 సంవత్సరమందు కొన్ని ఆకు వాన్సులో మండినప్పుడు గైతుల పసువులు మేపేందుకు ఎరువుకు కావలసిన పచ్చి ఆకులు తీసుకొనేందుకు వ్యవసాయ పనిముట్లకు వంటచెరుకును కావలసిన కర్రలు యిండ్లు బాగుకుకు మున్నగు వాటిని ఉచితముగా తీసుకొని పోవటానికి రిజర్వు చేయనట్టి అడవిని తిరిగిలంతి భాగమును ప్రభుత్వం ప్రత్యేకించి యుండినది. వెనుకటి జమీందారు తండ్రి గైతులకూ ఆచారం ప్రకారం శాసిన కాకుల్లను పురస్కరించుకొని ఈ విధంగా కొంత అడవి ప్రత్యేకింపబడ్డది.

జమీందారు పరిపాలనాధికారము వహించిన తరువాత ఆయన ఈ రిజర్వు కావి అడవినంతా రిజర్వు అడవిగా మార్చి గ్రామస్థులకు పసువుల మేతకు గానీ కార్యములకు ఏ మాత్రం వసతులు లేకుండా చేశాడు. గైతులు జమీందారుని అన్యాయపైన యత్నమును ప్రతిఘటించడానికి తుదకు ఆయన లొంగివోయి గైతుల మామూలు హక్కులు ఉచితరీతిని భాగటానికి సమ్మతించారు.

ప్రభుత్వం వారు యిప్పుడు అడవులను రక్షించటానికి తిరిగి యత్నం చేస్తున్నందుకు మాకు ఆనందమగుచున్నది. ఈసమయంలో మనకు పూర్వంలాగా సహకారం మొసగుటకు మేము సిద్ధమైయున్నాము.

చిత్తూరుజిల్లా కలెక్టరు జమీందారీ ఎస్టేటు ప్రభుత్వాధీనం అయిన తరువాత భూముల పట్టేచేయించే పని జరపటానికి పూర్వం అడవి ప్రదేశమంతా పూర్తిగా రిజర్వుభాగం క్రిందికి చేర్చివారు. అందునిమిత్తం గైతులు పసువుల మేతకు ఎరువుకుగాను ఆకులు పాండటానికి సౌకర్యము లేక చాలా కష్టపడుచున్నారు. కలెక్టరు యీ విధంగా ఉత్తరువు చేయడంవల్ల గైతులు పనిముట్లకు కావలసిన కలపకు, యిండ్ల సామాను బడియుటకు చాలా యిబ్బంది పడవలసి ఉంటున్నది. వ్యవసాయదార్లు సరిగా వ్యవసాయం జరుపుకోవడం గాని పసువులకు మేత మొదలైన వ్యవహారాలుగాని క్రమంగా నిర్వహించుటలో లేకున్నారు.

భూముల పట్టేరీసెటిల్మెంటు జరగటానికి కనీసం ఒక సంవత్సరమైనా పట్టుంది. పసువులకు మేత ఎరువుకు కావలసిన ఆకులు యింటికి కావలసిన కర్రలు మున్నగు వాటిని గైతులు ఉచితముగా తీసుకోటానికి ఫారెస్టు శాఖవారు అనుమతించే లాగున ప్రభుత్వం ఉత్తరవు చేయాలని ప్రభుత్వమువారు విజ్ఞప్తి చేస్తున్నాము. ఈ ఎస్టేటులోని ఆర్ఎఫ్ వాన్సులో ఉండిన కాలంలో ఉంచినటువంటి రిజర్వు అడవి ప్రత్యేకించి ప్రభుత్వం ధృవపరచాలని కూడా కోరుతున్నాము.

తాతపూడి పంపింగ్ స్కీము

మదరాసు, డిసెంబరు 10: గోదావరి తూర్పుగోదావరి డివిజనులోని బాంక్ కెనాల్ మీద తాతపూడివద్ద పంపింగ్ స్కీమును మంజూరు చేసి గోదావరి నీరు సద్వినియోగ మయ్యేటట్లు చేయవలసిందని రామచంద్రపురం, కాకినాడ తాలూకా గైతుల తరిపున శ్రీ చిట్టూరి వర సింహంగారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

"ఈ స్కీము వలన ఆనకట్ట కిరువైపుల ఆనకట్ట సముద్రము మధ్య వుండే నీరు ఉపయోగముశూన్యమవుతుంది. ఇంతవరకు ఊరికే ఈ నీరు సముద్రం పాలు అవుతోంది, ఈ స్కీము క్రిందకి 86 గ్రామాల్లోని 27 వేల యకరాల ఆయకట్టు వస్తుంది. అందులో 13 వేల యకరాల వరిపంట రెండుపంటలకు నీరు పట్టయి అవుతుంది. స్కీమును మంజూరు చేసిన ఎడల ప్రతిసంవత్సరం బాంక్ కెనాల్‌కు పట్టయి చేసే నీరును కోరింగ సంకటాయపాలెం కాల్వలకు మరల్చి 12 వేల యకరాలకు హామీగ నీరు పట్టయి చేయ వీలవుతుంది. ఆ విధముగ బ్యాంకు కెనాల్ క్రింద 25 వేల యకరాల్లో పాలుకు రెండు పంటలు పండించ వీలవుతుంది. ఈ పంపింగ్ స్కీము అమల్పుటకు అయ్యే ఖర్చు క్రింద ప్రభుత్వానికి అప్పు ఇచ్చుటకు కూడ గైతులు సంసిద్ధముగ వున్నారు. అదీగాక తాతపూడి ఎలెక్ట్రిక్ ట్రాన్స్‌మిషన్ లైనులు వున్న దుర్భరమైన స్థితిలో వున్నందున విద్యుత్ శక్తిలో తిక్కువ ఖర్చులో పంపింగ్ కేంద్రమును నిర్వహించవచ్చును" అని కూడ విజ్ఞప్తిలో పరిపంపంగారు తెలియజేశారు.

పాతపట్నంలో తాలూకా ఆఫీసు భవనాలు

మదరాసు, డిసెంబరు 11: రెవిన్యూ మంత్రి ఇవ్వాళ అసెంబ్లీలో పాతపట్నంలో ప్రస్తుతపు అద్దె యిండ్లకు బదులు తాలూకా ఆఫీసునిమిత్తం కొత్త భవనములు కట్టే ప్రతిపాదన ఏమీ లేదని శ్రీ యలకలాపు లక్ష్మణదాసుగారికి తెలియజేశారు.

శ్రీ లక్ష్మణదాస్: నిర్మాణమునకు ఎంత కాలం తీసుకుంటుందికి?

మ: కట్టాలనే ప్రతిపాదన లేకప్పుడు ఎన్నాళ్లలో నిర్మించబడుతుందని అడ్డగటంలో అర్థంలేదు.

"ప్రత్యేక కానుక"
తెల్లపింగాణి కప్పులు, సాసర్లు
డజన్ రు. 5-8-0.
ప్యాకింగ్, రవాణా ఖర్చులు, అమ్మకం పన్ను అదనం.
మీ ఆర్డరు డజనులలోనే పంపుమా, ఆర్డరు తాలూకు పూర్తి సొమ్ము ముందుగానే పంపవలెను. వివరములకు:
సిరమిక్ ఎక్సుపర్ట్,
గవర్నమెంటు సిరమిక్ ఫ్యాక్టరి, గూడూరు (నెల్లూరుజిల్లా)





మేలైన సబ్బు
పెద్ద బిళ్ళ
కనుకనే మీకును మీ యింటిల్లిపాదికిని ఉత్తమమైనది.
కాంతి, ఆసియా అంతటా ఒక్కటే ఒకటై అఖండంగా ఉత్పత్తిచేసే అత్యంతాధునికమైన యంత్రంమీద తయారవుతున్నది కనుకనే, మేలయినది.
కాంతి బిళ్ళ విరివిగా వాడబడుచున్న తదితర బ్రాండ్లకన్న పెద్దది. ఎంగువల్లనంటే దీని ఉత్పత్తిపద్ధతి బహుపొదుపైనది కనుక కలిసి వచ్చినది. ఎక్కువసబ్బు రూపేణా మీడబ్బుకు ముట్టజెప్పబడుతోంది:
కాంతి సాగటైన సువాసనగలది, మీ చర్మాన్ని సున్నితంగా, ఆహ్లాదకరంగా ఉంచుతుంది.
స్వప్రయోజనకారి
కాంతి
టాయిలెట్ సబ్బు
ఆరోగ్యవంతమైన చర్మానికి, యవ్వనపు కళ, కాంతులకు
ఆయిల్ మిల్సు లిమిటెడ్, వాడాలా, బొంబాయి.
SOM-175

ఇప్పుడు!
బిడ్డల
జలుబులను
తెల్లవారే లోపలే
ఉపశమింప జేయుడు!
ఆహ్లాదకరమగు ఈ ఆయింట్‌మెంటు తక్షణమే 2 విధములుగా శీఘ్రమైన ఉపశాంతి నిచ్చును.
ప్రపంచమంతటా—71 దేశములలో:—విక్స్ వేపోరబ్ ఆబాలంతా మక్కువతో ప్రశ్యాతిగాంచిన మందు. ఇప్పుడు మీరు మీ ఇంటిలోనే వాడి చూడుడు—వడక సమయములో రొమ్ము, గొంతు, వీపుల మీద రుద్దుడు. పిల్లలకు మిక్కిలి ఇష్టమైనది.
అతనికి వెంటనే స్వస్థత చేకూరును:
1. ఉపశాంతినిచ్చు కొపర గుణముగల వాయువులు: ప్రకృతిసిద్ధమైన ఈ అయింట్‌మెంట్‌ను రుద్దినవెంటనే ఉపశాంతినిచ్చు కొపర గుణముగల వాయువులు జనించును. గొంతులోని ఈ వాయువులు శ్వాసించునపుడు లోపలికి పోవుచుండును. అవి తారను తగ్గించి, శ్వాసను సులభపడుటయేగాక, దగ్గునుకూడా ఉపశమింప జేయును.
2. శక్తివంతముగ పనిచేయును: అదే సమయములో శక్తివంతముగ పనిచేయు విక్స్ వేపోరబ్ అల్మారులోనికి చే

కావలెను
ఫిలిము కంపెనీకి

కొత్త తారలకు, ఇతర ఆర్టిస్టులకు గ్యారంటీగా అవకాశం లభించును ఫిలిము, మరియు రికార్డులకు మీరు రు 20/-లు పంపగలిగిన వెంటనే మీకు వ్రాయండి లేకున్న వ్రాయవద్దు

Maharaja Film Company,
12 th Road Khar Bombay 21

మదరాసు రేసులు
1952-53

డిసంబరు సమాచారము

ఆదివారము - 14 డిశంబరు 1952
ఆదివారము - 21 డిశంబరు 1952

"కన్నప్పకో కప్పు"

ఏజెంట్లు కావలెను

కుర్టింగ్స్, కోటింగ్స్, చీరలు, స్త్రీల వస్త్రములు, ఉన్నివస్త్రములకు ఏజెంట్లు కావలెను ప్యాంట్స్ ఉచితము
Western Textiles Ludhiana.

సెంట్రల్ రైల్వే
రైల్వే డాకు మెంట్లు పోయినవి

దిగువ వివరింపబడిన డాకుమెంటు ఆయా రైల్వే స్టేషనులలో కనుపడకుండా పోయినట్లు రిపోర్టు చేయబడినవి. కావ ప్రజలు సదరు డాకుమెంట్లను మోసపు విధముగా వాడకుండునట్లు జాగ్రత్త తీసికొనవలసిన దని హెచ్చరించడమైనది

(1) లబ్రనిట్ - నెం 7489 గల ఫారిక్ గూడ్సు "పెయిడ్" పుస్తకము, ఫోలియో నం. 1 నుండి 100 వరకు గల ఉపయోగించని రికార్డు, రసీదు, జంక్షన్ డిక్రాయో ఇక్ బాయిస్ పాయిల్సు (2) లోండర్ - లోకల్ గూడ్సు "టుపే" పుస్తకము నెం. 64948 ఫోలియోలోని ఇక్ బాయిస్, రసీదు, రికార్డు ఫాయిల్సు (3) సికింద్రాబాద్ - లోకల్ గూడ్సు "టుపే" పుస్తకము నెం 53133 ఫోలియోయొక్క ఇక్ బాయిస్, రసీదు, రికార్డు ఫాయిల్సు (4) అజామాబాద్ - లోకల్ గూడ్సు "టుపే" పుస్తకము, నెం 1.48701 ఫోలియో ఇక్ బాయిస్, రసీదు, రికార్డు ఫాయిల్సు

మద్రాసు కార్పొరేషన్
పెండరు నోటీసు

మద్రాసు సిటీలోని వివిధ ప్రజేశములయందలి, లోకల్ ప్లానింగు పనులకు అవసరమైన 800 యూనిట్లు 1½" గేజు గ్రూనైట్ కంకర సప్లయి చేయుటకు సీలు చేసిన కవర్లలో పెండర్లు, 24—12—1952 తేది పా॥ 8 గంటల వరకు మద్రాసు కార్పొరేషన్ కమిషనరుగారు దాఖలు చేసికొనుదురు

పెండరు ఫారములు, స్పెసిఫికేషనులు గల సెట్టు 1-8 రు 8/-లు చెల్లించి, మద్రాసు కార్పొరేషన్ ఇంజనీరుగారివద్ద సదరు సెట్టు పొందవచ్చును. ప్రతి పెండరు వెంట కార్పొరేషన్ ఖజానాలో బయానా క్రింద రు 800/-లు చెల్లించిన రసీదు జతపర్చి సమర్పింపవలెను. చెక్కులు గాని, ఇతరత్రా డిపాజిట్టు మెంట్లు చేయ మని కోరు మనవులు గాని, పెండర్లు పరిశీలింపు సమయము అంగీకరింపబడవు

రిప్పన్ బిల్డింగ్సు, 10-12-1952 } సి నరసింహం, కమిషనరు

ప్యూమిలెట్
రుచ్యమైనది
గొంతు జబ్బులకు
దేవదారు సంబంధమైనది
ఊపిరితిత్తులను, గొంతుకను అంటురోగములనుండి రక్షించును

బెంగాల్ కెమికల్ వారి పదార్థము

BENGAL CHEMICAL
కలకత్తా బొంబాయి కాన్పూరు
మదరాసు యేజంట్లు:
ఎస్ దేశాయ్ గౌండర్ & కం
41, బందరు వీధి, మదరాసు

నెల్లూరు జిల్లా గుడ్డల వర్తకసంఘ సభ
కంట్రోలు రద్దుకు అభ్యర్థన

నెల్లూరు, డిసెంబరు 8 నెల్లూరు జిల్లా గుడ్డల వర్తక సంఘం ప్రథమ వార్షికోత్సవం శ్రీ వందిపాటి వెంకట నారాయణగారి అధ్యక్షతన ఈ నెల 7 వ తేదిన జరిగింది ఒంగోలు నుంచి శ్రీ పున్నారావు, చీరాలనుంచి శ్రీ పూలుకూరు సుబ్బారావు ప్రభృతుల సేకమంది ఈ సభకు హాజరయినారు గుడ్డలమీద కంట్రోలు ఎత్తివేయవలసిన అవసరం గురించి శ్రీ వెంకట్రామయ్యగారు తమఅధ్యక్షోపన్యాసంలో వివరించారు

శ్రీయుతులు పరుచూరు సుబ్రహ్మణ్యం, తోట వెంకటరంగం, పరిటాల వెంకటవరదయ్య, కూరపాటి వెంకట సుబ్రహ్మణ్యం, జి రాజగోపాల్, కె వంకటలక్ష్మీనారాయణ కూరపాటి వెంకటరమణయ్యగారలుకూడా ప్రసంగించారు సంఘం కార్యదర్శి శ్రీ వి వి వరదయ్యగారు వార్షిక నివేదిక చదివి వినిపించారు ఆ నాటి మధ్యాహ్నం జరిగిన సభలో శ్రీ పాటి శ్రీరాములు గారిపట్ల సానుభూతి ప్రకటిస్తూ ఒక తీర్మానం చేశారు మద్రాసు పట్టణంలో కూడిన ఆంధ్రరాష్ట్రం వెంటనే ఏర్పరచాలని కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలను అభ్యర్థిస్తూ మరొక తీర్మానం చేశారు. ఆంధ్రరాష్ట్రసాధన కృషి చేయగలమని నాయకులందరూ శ్రీరాములు గారికి హామీయిచ్చి నిరాహార దీక్షను విరమింపచేయవలసిందిగా అభ్యర్థిస్తూ మరొక తీర్మానం చేశారు మద్రాసులో కూడిన ఆంధ్రరాష్ట్రం పేర్పడేవరకు తెలుగు కాపసభ్యులు కాపస పథిలను బహిష్కరించాలనీ, అన్నిరకాల వస్త్రాలమీద కంట్రోలు ఎత్తివేయాలనీ, ఇంకా కొన్ని తీర్మానాలు చేశారు

చీరాల వైస్ ఛైర్మన్
ఊటుకూరి సుబ్బారావుగారి ఎన్నిక

చీరాల డిసెంబరు 11 స్థానిక పురపాలక సంఘ ఉపాధ్యక్షులుగా, యునైటెడ్ ఫ్రంటు అభ్యర్థి, పూటూరి సుబ్బారావుగారు ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

ఈ ఎన్నిక నిమిత్తం, పురపాలక సంఘ ప్రత్యేక సమావేశం, యీ ఉదయం చైర్మన్ పడ్డి నాగేశ్వరరావుగారి అధ్యక్షతన జరిగినది అక్కలకోట య్యగారు, యీ సమావేశంలో మొట్ట మొదటగా పాటి శ్రీరాములుగారి ఉపవాసం, ఆంధ్రరాష్ట్ర సమస్యను గురించి, చర్చించాలని, యీ విషయమును గురించియిదివరకే నోటీసు యిచ్చితి నని చెప్పారు. ఈ విషయాలు చర్చించుటకు రేపు ప్రత్యేక సమావేశంజరుగుతుందని, చైర్మన్ గారు చెప్పారు. అంతట ఉపాధ్యక్షుని ఎన్నికకు ఉపక్రమించగా చైర్మన్ చర్య పట్ల అసమ్మతి సూచకంగా అక్కల కోటయ్యగారు సహా 6 గురు కౌన్సిలర్లు సమావేశం నుండి నిష్క్రమించారు ఆ తరువాతి ఏకగ్రీవంగా ఉపాధ్యక్షుని ఎన్నిక జరిగింది

గుడివాడ ఆర్. డి. ఓ అఫీసు ఉద్యోగి అరెస్టు
ఫోర్జరి నేరం చేసిన అనుమానంపై

గుడివాడ, డిసెం 21 ఈ పట్టణ పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు ఎ బసవరాజుగారు, స్థానిక రెవెన్యూ డివిజనల్ ఆఫీసులోని కాపీయిస్టు ఎగ్జామినర్ మందారి తోటాగారిని 9 వ తేదీరాత్రి అరెస్టు చేశారు ఫోర్జరీ, దగాచేసి మోసము చెయ్యి రూపాయలను జేకాడిని అనుమానంపై యీ అరెస్టు జరిగినది

ఆఫీసు సిబ్బంది శాలూకు పరంబరు సెల జీతముల బిల్లు-667-6-0 ఇంపీరియల్ బ్యాంకులో పూర్తి డబ్బుపుచ్చుకొని రమ్మని తోటాకు ఒప్పగించగా, ఆయన, బిల్లులోని అంకె 1667-6-0 గా దిద్ది అంతమొత్తం బ్యాంకునుండి తీసుకొన్నాడని ఆ తరువాతి స్థానిక సబ్ ట్రెజరీలో బిల్లులను మళ్ళీ సరిదూడగా, జీతాలబిలు మొత్తమునకు మించి, బ్యాంకునుంచి చెయ్యి రూపాయిలు తీసుకొనినట్లు తేలినదని యీయనపై ఆరోపణ చేయబడినట్లు తెలుస్తున్నది కేసు దర్యాప్తు జరుగుతున్నది

హైదరాబాదు గజెటెడ్ ఆఫీసర్ల జీతాలు
కోత ఆలోచనలేదని అసెంబ్లీలో ఉద్ఘాటన

హైదరాబాదు, డిసెంబరు 11 నెలకు రూ 800 లకుపైగా తీసే గజెటెడ్ ఆఫీసర్ల జీతాల్లో నూటికి 10 వంతుల కోతకోసే ఆలోచన లేనే లేదని ఆర్థికమంత్రి డాక్టరు జి యస్ మేల్కోటేగారు నేటశాసనసభయందు ప్రశ్నోత్తరాల సమయంలో స్వతంత్ర ఎట్యుడైన కె వి నారాయణరెడ్డిగారి ప్రశ్నకు సమాధానంగా చెప్పారు గజెటెడ్ ఆఫీసర్ల జీతాల స్కేలు ఇటీవలనే సవరింపబడినవనీ, కొందరి విషయంలో తగ్గింపులుకూడ జరిగాయనీ, ఇప్పటిస్కేలు ఇరుపదారుగురి స్టాఫ్‌లలోని స్కేల్తో ఇంచుమించు సమంగానే ఉన్నాయనీ, కాగా, ఇంకా తగించే యోచన ప్రస్తుతానికి లేదనీ ఆయన అన్నారు (స్వ వి)

కృష్ణా జిల్లాలో పంచాయతీ ఎన్నికలు
నాలుగు గ్రామాల ఫలితాలు

విజయవాడ డిశంబరు 10 కృష్ణా జిల్లాలో పంచాయితీ ఎన్నికల ప్రారంభమయినవి ఇంతవరకు నాలుగు గ్రామాల ఫలితాలు ప్రకటింపబడినవి

కొండపావులూరు పంచాయితీ. అధ్యక్షుడు శ్రీకటారు అచ్చయ్యగారు సభ్యులు 1 వ వార్డు పేడిబోయిన సుబ్బారావు, మిరియాల సుబ్బారావు 2 వ వార్డు నున్నం ప్రకాశము తుమ్మల జేమ్సు 3 వ వార్డు బుడిపూడి మోషె, బోసం తిరుపతయ్యగారలు

అజ్జంపూడి పంచాయితీ అధ్యక్షుడు శ్రీ పత్తిపాటి మరియన్నగారు సభ్యులు 1 వ వార్డు ఎన్నికలు జరుగలేగు 2 వ వార్డు గుడిమిల్లి యోహాను, దుడ్డ కొరి పాదులరాయప్పగారలు

వింజరం పంచాయితీ. అధ్యక్షులు శ్రీ జొన్నాదుల నాగభూషణంగారు సభ్యులు 1 వ వార్డు ఆకురాతి కోటేశ్వరరావు, జొన్నాగులసీతారామప్పామి, జొన్నాగుల హరిశ్చంద్రుడు 2 వ వార్డు గొల్లి శ్రీనివాసరావు, పులిసి నాగేశ్వరరావుగారలు

అప్పికట్ల పంచాయితీ: అధ్యక్షుడు శ్రీ కోడాలి వెంకట సుబ్బారావుగారు సభ్యులు: 1 వ వార్డు: కాజ వెంకటరత్నం వెల్లంకి శ్రీరాములు కొల్లరామలింగయ్య 2 వ వార్డు. జాకువరపు కోటయ్య (రిజర్వుడు) కాయల అచ్చయ్య 3 వ వార్డు కీలింరాజు అప్పారావు

బళ్లారిజిల్లా ఎన్నికల ట్రిబ్యునల్

మద్రాసు డిసెంబరు 11: హోలూరు సీతారామరెడ్డిగారి పార్లమెంటు ఎన్నిక చెల్లనేరదని ప్రతిభ్రి గాదిలింగన గౌడుగారు సమర్పించిన అభ్యంతరమీద విచారణ జరిపేనిమిత్తం బళ్ళారిజిల్లా ఎన్నికల ట్రిబ్యునల్ పీఠికక్కడికిచ్చి పాఠులను విచారిస్తున్నారు

నాన్-డెల్టాప్రాంతాలపై సర్‌ఛార్జీ అన్యాయం
ఆర్థిక మంత్రికి విజ్ఞాపన

మదరాసు, డిసెంబరు 10 "నాన్ డెల్టా ఏరియాలలో భూమి అభివృద్ధి నిమిత్తము ప్రభుత్వం ఎల్లాంటి సహాయం చేయనందున నాన్ డెల్టా ఏరియాలలో భూమిపన్నుపై అదనముగా సర్‌ఛార్జి విధించటం అన్యాయం అక్రమం అని కాపసభాసభ్యులు శ్రీయుతులు యం. సుబ్బారెడ్డి, పి చిన్నమరెడ్డి, వి బాలకృష్ణన్, కె ఎస్ లక్ష్మీపతి నాయకర్, యస్. రత్నగౌండర్, కె రామకృష్ణన్, ఆర్థిక మంత్రి, రెవిన్యూ మంత్రులకు వద్దకు ఇటీవల రాయబారంపెట్టి ఒక విజ్ఞప్తిని సమర్పించారు."

"సర్‌ఛార్జీని విధింపు అవసర పరిస్థితులలో విధించవలసిన అత్యవసర పన్ను. అప్పుడు అందుకు అవసరం ఏమీ ఏర్పడలేదు. ప్రభుత్వము భూమి అభివృద్ధినిమిత్తం నాన్ డెల్టా ఏరియాలలోని రైతులకు ఏ విధమైన సహాయం చేయలేదు. వారి ఆర్థికస్థితి యథాపూర్వముగ నేవుంది ఈ ప్రాంతంలోని రైతులకు వ్యవసాయఖర్చులు పెరిగి నిశ్చితమైన ఆదాయంలేక బాధలు పడుతున్నారు. నిశ్చితమైన ఆదాయము నీటివసరులు గల డెల్టా ప్రాంతములతో కలిపి పన్ను విధించబోతున్నారు యాకరాల జమీందారు నాన్ డెల్టా ఏరియాలోని రైతులకు ఆదాయం ఎక్కువ అనటం నిజం కాదు అదీగాక నాన్ డెల్టా ఏరియాలో వ్యవసాయం జూదమువంటిది వరసగా కొన్నిసంవత్సరాల నుండి వానలు లేనందున మెట్ట ప్రాంతాలరైతులకు కష్టాలు, అప్పులు ఎక్కువ అయ్యాయి. నాన్ డెల్టా ఏరియాలలో భూమ్యాములకు నిశ్చితమైన నీటిసప్లయి లేనందున నిశ్చితమైన ఆదాయంకూడా లేదు కనుగ వారి విషయం ప్రత్యేకంగా చూడాలని అని వారు విజ్ఞప్తిలో తెలియచేశారు.

ధాన్యపు లెవీ ఉత్తరువు
సవరణలు సూచన

మదరాసు, డిసెంబరు 10. ధాన్యపు లెవీని 8-6-6 గ మార్చిన రైతులకు ఎక్కువభారముగ వుండెదని సూచిస్తూ ధాన్యపు లెవీవు త్తర్వును హర్షిస్తూ ఆరుగురు సభ్యులు త్రియన్ వెంకటేశ్వరరావు యం గంగయ్యగార్లు ఆహారమంత్రికి ఒకవిజ్ఞప్తిని సమర్పించారు

"లెవీ రేటు జిల్లాజిల్లాకుమారింది అల్లాకాకుండా అన్ని జిల్లాలకు ఒక రేటువుంటే మంచిది అందులో కృష్ణాజిల్లాలో రేటు జాస్తీగావుంది తంజావూరు, ఇతరజిల్లాలకు ఏర్పాటు చేసినతూకంలో తేడానుకూడా తీసివేయాలి. లెవీ చెల్లించక పూర్వం ధాన్యం అమ్మకూడదనే నిబంధనవలన చాల చిక్కువుంది ఇందువలన రైతు మిల్లులవారి దయాదాక్షిణ్యంపై ఆధారపడవలసివస్తుంది లెవీ చెల్లించనివారిని శిక్షించే అధికారం కలెక్టరుకు వున్నందున వారిని ఈ చిక్కు, హింసనుండి తప్పించవచ్చును అన్నిరకాల భూములకు ఒకరేటు నిర్ణయించారు కొత్త పాత ఆయకట్టులకు తేడాచూపించవలసివుంది కొత్త ఆయకట్టును మొదటి మూడేళ్లు మినహాయించి దిగువన పండ్రెండ్రాలలో 2, 3, 4 పంటలు చేయాలి లెవీని నిర్ణయించేటప్పుడు వ్యవసాయ ఖర్చులను పరిశీలించలేదు. కృష్ణా జిల్లాలో 10 యకరాల రైతు వుత్తర్వు ప్రకారం 20 బస్తాలు లెవీ క్రింద ఇవ్వవలసి వుంటుంది అంటే కుటుంబ వాడకమునకు పోను మిగిలే ధాన్యం యాభైతూనా చెల్లించవలసి వుంటుంది ఇది న్యాయంకాదు పగాని గాని మూడవ వంతుగాని స్వేచ్ఛగా విక్రయించుకొనుటకు రైతుకు వదలటం న్యాయం సేకరణ ధరను కూడ మార్కెటు ధరకు అనుగుణముగా పెంచాలి రెండు పంటలు పండేచోట ఏ పంటకు ఆ పంటకు లెవీ రేటును నిర్ణయించాలి తాత్కాలికముగగాని శాశ్వతముగగాని కవులుకు ఇచ్చినప్పుడు లెవీని ఎవరు చెల్లించాలోకూడా నిర్ణయించబడలేదు ప్రభుత్వం ఈ విషయాన్నికూడా నిర్ణయించాలి" అని కూడా వారు విజ్ఞప్తిలో తెలియజేశారు.

మద్రాసు వార్తలు

ఆశయ సాఫల్యం అయ్యేవరకు శ్రీరాములుగారు ఉపవాసం చేయుటకు భగవంతుడు వారికి తన శక్తి సామర్థ్యాలు ఇవ్వాలనీ, మద్రాసును ఉమ్మడి రాజధానిగా, నిర్వివాద ప్రాంతాలతో ఆంధ్ర రాష్ట్రాన్ని వెంటనే ఏర్పరచి, మద్రాసును చీఫ్ కమిషనరు రాష్ట్రంగా భారత ప్రభుత్వం చెయ్యాలనీ బుధవారం మధ్యాహ్నం కిల్పాక్ 'ఆంధ్రలాడ్జి' లో కొన్ని కళాశాలల విద్యార్థులు సి వి. రామకృష్ణ రావుగారి అధ్యక్షతన సమావేశమై తీర్మానించారు ఈ తీర్మానానుసారంగా గురువారం సుమారు 250 మంది దేశీయ వైద్య కళాశాల విద్యార్థులు కళాశాలకు, ఆసుపత్రికి వెళ్ళకుండా మానివేశారు కొందరు విద్యార్థులు శ్రీరాములుగార్ని చూసి తీర్మానాలను అందచేశారు

* * *

నిర్వివాద ప్రాంతాలతో ఆంధ్ర రాష్ట్రాన్ని ఏర్పరచాలనీ, మద్రాసు విషయం అడ్డుగా నుండెదనీ, మద్రాసు విద్యార్థి సంఘ అధ్యక్షులు ఎ కె దండపాణిగారు ఒక ప్రకటన చేస్తున్నారు. శ్రీరాములుగారి స్థితికి తమ సంస్థ ఆందోళన చెందుతోందనీ, వారి అమూల్య ప్రాణాలను కాపాడటానికి ప్రభుత్వం వెంటనే చర్య తీసుకోవాలనీ వారు తమ ప్రకటనలో తెలుపుతున్నారు.

* * *

శ్రీకాకుళం జిలా కాపస సభ్యులు గౌరు లక్ష్మన్న, పీసపాటి పుంపరీకాషాచారి, కూనిశెట్టి వెంకటనారాయణదొర, కె నారాయణ, ఎం పెదిబన్నాయుడు, కె అప్పల నాయుడు, రొక్కం లక్ష్మీనరసింహం, కె వి కూర్మనాయుడు, హనుమంతు సత్యనారాయణదొర, వి చంద్రమూడామణిదేవు, అప్పల నాయుడు, లంకలాపు లక్ష్మణదాసు, పి గున్నయ్య గారలు మద్రాసు ముఖ్యమంత్రి పబ్లిక్ వర్క్సుమంత్రి గారలను బుధవారం మూడు పంచవర్ష ప్రణాళికలో వంశధార ప్రాజెక్టును చేర్చాలని ఒక దీర్ఘమైన విజ్ఞప్తిని సమర్పించారు వివిధమైన దర్యాప్తు జరగటానికి ఉత్తర్వు లివ్వబడినవని పబ్లిక్ వర్క్సు మంత్రి హామీ ఇచ్చారట రైతులు రెండుకోట్లవరకూ ఇవ్వగలరని ఎందువల్ల ప్రభుత్వం దర్యాప్తుఆపిందో తెలియలేదనీ, కేంద్ర ప్రభుత్వం మిగతా దర్యాప్తు చేయడానికి అనుమతించాలనీ, ఈప్రాజెక్టుతో శ్రీకాకుళంజిల్లా ఆహారదుర్భిక్షం తొలగి సస్యధాన్యములం కాగలదనీ విజ్ఞప్తిలో తెలిపారు

* * *

తెన్నేటి విశ్వనాథంగారి, అధ్వర్యాన, గాయకులన్నప్ప, వెంకి సుందరేశ్వరరావు, అత్తిలి వెంకటరావు, పోలవరపు వెంకటరమణ, గుత్తుల రామకృష్ణ అత్తిలి అప్పలస్వామి, ఉరిటి రామయ్య, బొల్లి వెంకన్న గారలు మద్యనిషేధమంత్రి వి. పి పళని స్వామి గౌండర్ గారివద్దకు తుంగళ వారం రాయబారం పల్లి తీపికల్లును పంచదార ఫ్యాక్టరీలలో పంచదార తయారుకు వినియోగించే అవకాశం పరిశీలించవలసిందనీ, ఇట్లా చేస్తే ఏడాదిలో తొమ్మిదివేలు గీతవాళ్లకు పని ఉండగలదనీ తెలియజేశారు మంత్రిగారు సావధానంగా విజ్ఞప్తిని ఆలోచించి వ్యవహరిస్తామన్నారు.

జనవరి ప్రాంతాల్లో మద్రాసులో సాహిత్యపరిషత్తు జరపదలచామనీ, ఇందుకు సాహిత్యాభిమానులంతా అన్నివిధాలా తోడ్పడాలనీ టి పి మీనాక్షీసుందరంపిళ్ళై, డి విశ్వేశ్వరరావుగారలు ఒక ప్రకటన చేశారు ఈ సభను జయప్రదం చేయాలని విజ్ఞప్తిపై సంతకాలు చేసినవారిలో పర్ సీ పి రామస్వామిఅయ్యరు, రాయప్రోలు సుబ్బారావు, తెన్నేటి విశ్వనాథం, బెజవాడ రామచంద్రారెడ్డి, బెజవాడ గోపాలరెడ్డి, డి వి సుబ్బారావు, పాలగుమ్మి పద్మరాజు, కొడవటిగంటి కుటుంబరావు ప్రభృతుల పేర్లు ఉన్నవి

* * *

తంజావూరుజిల్లాలో తుపాను నష్టం వల్ల దెబ్బతిన్నవారిపట్ల రిపబ్లిక్ అధ్యక్షులు డా॥ రాజేంద్ర ప్రసాదుగారు తెలిపిన సానుభూతికి మద్రాసు గవర్నరు శ్రీ ప్రకాశగారు కృతజ్ఞతను తెలుపుతూ సందేశం పంపారు.

* * *

1958 సం॥లో ఈ క్రిందిరోజులు పబ్లిక్ శెలవలగా మద్రాసుప్రభుత్వం ప్రకటించింది జనవరి 1 వ తేదీన శుక్రవారం ఇంగ్లీషు సంవత్సరాది 18 మంగళవారం భోగి, 14 బుధవారం సంక్రాంతి 26 సోమవారం రిపబ్లిక్

విశాలాంధ్ర కమ్యూనిస్టేతర మహాసభ
అధ్యక్షత వహించుటకు ప్రకాశం గారి అంగీకారం

విజయవాడ, డిశంబరు 10 ప్రజా సోషలిస్టు నాయకుడు శ్రీ టంగుటూరి ప్రకాశంగారు యీ నెల 27, 28 తేదీలలో విజయవాడలో జరగనున్న విశాలాంధ్ర కమ్యూనిస్టేతర నాయకుల మహాసభకు అధ్యక్షతన వహించుటకు అంగీకరించారని విశాలాంధ్ర మహాసభ అధ్యక్షులు శ్రీ అయ్యదేవర కామేశ్వరరావుగారు ప్రకటించారు. స్వ. వి

దినోత్సవం ఫిబ్రవరిమాసం 12 వ తేదీ గురువారం మహాశివరాత్రి పండుగ

మార్చి 16 సోమవారం — ఉగాది (మలబారు మినహా), ఎప్రిల్ 8 శుక్రవారం గుడ్ ఫ్రైడే, 18 సోమవారం అరవ సంవత్సరాది, జూన్ 30 వ తేదీ మంగళవారం బ్యాంకులెక్కల అర్ధ సంవత్సరపు ముగింపు (ఇతరప్రభుత్వ ఆఫీసులకు, బ్యాంకుకానీ ట్రెజరీలకు సెలవుగాదు)

ఆగస్టు 15 శనివారం స్వాతంత్ర్య దినోత్సవం 21 శుక్రవారం బక్రీద్, 24 సోమవారం శ్రావణపౌర్ణమి, 25 మంగళవారం శ్రీ నారాయణ గురుదేవ జన్మదినం (మలబారులో మటుకే) 31 సోమవారం శ్రీ జయంతి, సెప్టెంబరు 12 శనివారం వినాయకచవితి, అక్టోబరు 2 వ తేదీ శుక్రవారం మహాత్మాగాంధీ జన్మదినం 7 వ తేదీ బుధవారం మహాళయ అమావాస్య 15, 16, 17 గురు, శుక్ర, శని వారాలు దసరాపండుగలు, నవంబరు 5 వ తేదీ గురువారం నరకచతుర్దశి 6 శుక్రవారం దీపావళి, 20 వ తేదీ శుక్రవారం మీలాదినబి, డిసెంబరు 16 బుధవారం వైకుంఠ ఏకాదశి, 25 శుక్రవారం క్రిస్మస్ 31 గురువారం బ్యాంకులెక్కల సంవత్సరపు ముగింపు (ఇతర ప్రభుత్వ ఆఫీసులకు, బ్యాంకుకాని ట్రెజరీలకు సెలవులేదు) అన్ని ఆదివారాలు, అన్ని పబ్లిక్ శెలవారాలు (దీపావళి సెలలోతప్ప) శెలవు రోజులుగ పరిగణింపబడును.

* * *

ద్రవ్యపంటల (సువాసన ద్రవ్యాల పరిశీలన సంఘంవారు చెన్నరాష్ట్ర పర్యటనను జనవరి మాసానికి వాయిదా వేసుకున్నారు.

* * *

గుంటూరుజిల్లా తెనాలి తాలూకా గ్రామప్రజలు తమ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి క్రింద పేర్కొన్న పరికరాలనూ, వస్తువులను సమకూర్చడానికి తమ సమ్మతిని తెలియచేయగా మద్రాసు ప్రభుత్వం కృతజ్ఞతతో స్వీకరించింది పరికరాలు ఎడి-ఫోల్ సెస్సు-రక్తపు పోటును పరిశీలించే యంత్రం. బిడ్డలను తూచే యంత్రం, డిసెక్టింగ్ ఫోర్సెస్సు 5, 6, 7,-8, రెండు డౌన్సుల చెవి పరీక్షణ -1 బిడ్డల ఉయ్యాలలు-2

రెడ్‌హిల్స్ నీటిమట్టం

మదరాసు, డిసెం 11 చెన్నరెడ్‌హిల్స్ సరస్సు నీటిమట్టం 48.17 అడుగులు ఎసువసప్లయి కాల్వలో 5 2అడుగులు, దిగువసప్లయి కాల్వలో 7 46 అడుగులు నీరు ప్రవహిస్తోంది.

పూండి రిజర్వాయరులో నీటిమట్టం 186 89 అడుగులవరకు పెరిగింది ఇక్కడ 8 సెంట్లవర్షం మాత్రం పడినది.

మద్రాసుకు ఎక్కువగా నీటిసప్లయి

ఇటీవల కురిసిన వర్షాల ఫలితంగా రెడ్‌హిల్స్ నీటిమట్టం బాగా పెరిగింది అందుచేత నగరానికి యిప్పుడు 18 మిలియన్ గ్యాలన్లనీరు సప్లయి అవుతుందని కమీషనరు ప్రకటించారు ఇదివరకు 17 మిలియన్ గ్యాలన్ల నీరు సప్లై అయ్యేది క్రిస్మస్ సెలవలవాటికి 20 మిలియన్ గ్యాలన్లవరకూ పెంచాలని తాను వుద్దేశిస్తున్నట్టు కూడా కమీషనరు తెలియజేశారు.

శ్రీకాకుళం జిల్లాబోర్డు హైస్కూళ్లలో కొత్త కోర్సులు
జిల్లాబోర్డు నిర్ణయం
[స్వకీయ విలేఖరి]

శ్రీకాకుళం, డిసెం 11 ఈ జిల్లా బోర్డువారు, యీ సంవత్సరం పాలూరు, వర్సన్నపేట బోర్డు హైస్కూళ్లలో ఇంజనీరింగుకోర్సు, పాలకొండ, పెర్కలి, పాలకొండబోర్డు హైస్కూళ్ళలో, పెక్రటేరియట్ కోర్సులు ప్రవేశపెట్టుటకు, మొన్న ఆముదాలవలసలో బోర్డు ప్రెసిడెంటు రొక్కంలక్ష్మీనరసింహంగారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో తీర్మానించారు గతసంవత్సరమే, టైఫర్ కోర్సు క్రింద, పోలాకిబోర్డు హైస్కూలులో వ్యవసాయం, పార్వతీపురం బోర్డు హైస్కూలులో ఇంజనీరింగుకోర్సులు ప్రవేశపెట్టారు

జిల్లా బోర్డు హైస్కూళ్ల మిడిల్ స్కూళ్ళనుండి కొందరు ఉపాధ్యాయులకు వర్సన్నపేటలో, పండుగ దివాల్లో సిటిజన్‌షిప్ (పౌరస్వత్వ) శిక్షణయిచ్చుటకు, వీరఘట్టం, కొటబొమ్మాళి, బలిజపేట, తెర్లా, కొత్తూరు మక్కువ, బాడంగి పొందూరు, కళింగపట్నం, కురుపాం, చిన మేరంగి, చాపర, నాపాడు, లింగాలవలస, గర్భాం, ఉర్లాం, కొరసవాడి, పాతపట్నం బోర్డు మిడిల్ స్కూళ్ళ విద్యార్థులకు తోటపరిశ్రమను నేటకు, మొన్నటి ఏమావేశంలో వారు నిర్ణయించారు. శ్రీయుతులు బి వి రామమూర్తి, జి. ధర్మారావు, యం సూర్యారావుగార్లకు మద్రాసు వై ఎం. సి ఏ కళాశాలలో వ్యాయామశిక్షణ యిప్పించేందుకు తెరి 456-8-0 మంజూరు చేశారు

బోర్డు ఆర్థిక పరిస్థితి సరిగా లేనందున ఆంధ్రవిశ్వవిద్యాలయానికి విరాళమివ్వలేమని తీర్మానించారు. విశ్వవిద్యాలయ సెనెట్‌కు, యీ జిల్లాబోర్డుమండి సభ్యుని ఎన్నికొను విషయం వాయిదా వేశారు

జిల్లాబోర్డు 1951-52 సంవత్సర పరిపాలనా నివేదికపై జిల్లాకలెక్టరు అభిప్రాయాలు అధ్యక్షులు చదివివినిపించిన పిమ్మట, నివేదిక ఆమోదింపబడెను

పి. వి. జి. రాజుగారి హర్షం

మద్రాసు, డిసెంబరు 11 సోషలిస్టు నాయకులు పి వి జి రాజుగారు పండిత నెహ్రూ ప్రకటనకు హర్షం తెలుపుతూ శ్రీరాములు ప్రాణాలను కాపాడటానికి నిర్వివాద ప్రాంతాలతో ఆంధ్రరాష్ట్రాన్ని ఏర్పరచాలని ప్రకటన చేశారు.

మద్రాసు, డిసెంబరు 11 మద్రాసు రెవెన్యూమంత్రి ఎం ఎ మాణిక్యవేలు నాయకర్ గారు 12 వ మద్రాసులో బయలుదేరి తిరుచినాపల్లి వెళ్లి 15 వ చేరుతారు.

ప్రొఫెసర్ చార్లెస్ యి. హెన్ట్రీ, కెనడాలోని టొరంటోలో విశ్వవిద్యాలయమున సర్వజన వీధ పాఠశాల డైరెక్టరు వీరు 18-వ తేదీ పా॥ 4 గంటలకు అవడి సమీపమున నున్న తొలి శెల క్యాంపు ప్రారంభోత్సవము జరుపుచున్నారు. మద్రాసు చీఫ్ జస్టిస్ గౌ॥ పి వి రాజమన్నార్ గారు అధ్యక్షత వహించుచున్నారు

1500 ఎకరాల పంట నష్టం
కంభంతాలూకాలో అతివృష్టి ఫలితం

కంభం, డిశంబరు 10 ఇక్కడ 6వ తేదీ నుండి వర్షాలు కురుస్తున్నాయి మొత్తంమీద 8 పదునుల వర్షం కురిసింది పొగాకారు, జొన్నవగైరా పంటలకు యిది లాభకరమే గాని కోతలు పూర్తి అయి భూమిలో వున్న ధాన్యం మాత్రం పూర్తిగా పాడైపోతోంది ఇలా సుమారు యీతాలూకాలో 1500 ఎకరాల దాకా వరి పైరుకు నష్టం జరిగింది రైతులు చాలా ఆందోళన చెందుతున్నారు

మార్కాపురంలో వర్షంవల్ల పైర్లకు నష్టం

మార్కాపురం, డిశంబరు 10 ఇక్కడ 6 తేదీ నాయితూ కురుసుతు పట్టి, వానకురుస్తున్నది ఈ వానవల్ల చెరువు క్రింది మూగాడీలో కోసి కట్టలు కట్టిన పైరు చాలా భాగం నష్టపడినది ఈవాన ఇతర ప్రాంతాల పైర్లకు గూడా ఆటే ఉపయోగం లేదు ఈవరిశే అని ఎండిపోయినవి గనుక

వెంకటగిరితాలూకాలో 29 దుక్కుల వాన

వెంకటగిరి, డిశంబరు 11. ఈ ప్రాంతంలో 1 తేదీ లగాయతూ యీ 10 రోజుల్లోనూ సుమారు 29 దుక్కుల వాన కురిసింది ఈతాలూకా అన్ని గ్రామాల్లోనూ చెరువులు నిండి అలుగులు పారుతున్నవి వరపకాల్వలు పూడిగాలేని చెరువులుపూర్తిగా నృద్ధాపోయింది. వెంకటగిరి చెరువు వరపకాల్వలు కాకినిమడివ, చీకిలేని మిడవలను వెంటనే మరమ్మతు చేయించవలసి ఇరిగేషన్ డబ్ల్యు డి అధికారులకు విజ్ఞప్తులు పంపుకున్నారు.

బళ్లారిలో 2 దుక్కుల వర్షం

బళ్ళారి, డిశంబరు 10: ఇక్కడ కడచిన 24 గం లోనూ దుక్కిపై చిలుకురువర్షం పడింది ఇదివరకు ఒక దుక్కి పడింది ఈవర్షం పైర్లకు తగ

కృష్ణ-ఆనకట్టకు మరమ్మతుల ఖర్చు

మదరాసు, డిసెంబరు 12. పబ్లిక్ పర్యాటకమంత్రి రంగారెడ్డి ఇవ్వాళ అసెంబ్లీలో ఇంతవరకు కృష్ణఆనకట్టకు తాత్కాలిక మరమ్మతుల నిమిత్తం రు 5 లక్షలవరకు ఖర్చుఅయిందని శ్రీయం హనుమంతరావుకు తెలియజేశారు సవివరాలు ఆనకట్టవిచారణ సంఘం వారి నివేదిక చూచిన తెలియగలదని కూడ మంత్రిగారు చెప్పారు.

వేలం అమ్మకము

తిరువన వివరించిన సామగ్రి పుత్తూరు భూమిపమందలి కార్పొరేటి నగరమందు, పేదల వసతిగృహము (Poor Home) నందు 22-12-1952 తేది మధ్యాహ్నము 2 గంటలకు బహిరంగ వేలములో విక్రయింపబడును

1 పంపింగు సెట్టు:
పెట్టర్ 5 హెచ్ పి డీసెల్ ఆయిల్ ఇంజన్, కిర్లోస్కర్ కే ఇ 4-కు జంటెంపబడినది- 8" × 2½" పైపు పంపు.
ఎడ్లు - 2
ఎడ్లబండి - 1
ఎండు గడ్డి - 5 బండ్ల గడ్డి
జనరేటర్ - 150 ఎలెక్ట్రిక్ దీపములు యేర్పాటుకు వీలుగా గల పూర్తి సెట్టు.

అక్ పి. వెంకట్రాయ నాయుడు,
10-12-1952 ప్రెసిడెంటు,
జిల్లా బోర్డు ఆఫీసు, చిత్తూరు

1362 ఫసలీ దాల్వో సాగుబడి హక్కు వేలం ప్రకటన

ఏలూరు సబ్ కోర్టు ఫైలు O. S No 35/44 లోని పిప్పర, కాళిపాడు, ముప్పర్తిపాడు, ముదునూరు గ్రామాదులలోని దావా అయిటములు దాల్వో సాగుబడి హక్కు 15-12-1952 తేది ఉదయం 11 గంటలనుండి పిప్పరలోని శ్రీ సోమేశ్వర స్వామి ఆలయం వద్దను, చివ కోపవరంలోని భూములు 18-12-52 తేది మధ్యాహ్నం 12 గంటలకు చదరు గ్రామంలో కరణంగారి యింటివద్దనూ ఈనెంబరులో రిసీవరుచే బహిరంగముగా రొక్కముకు వేలం చేయబడును

కుప్పా యజ్ఞనారాయణ,
10-12-52 రిసీవరు.

Edited Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press No 7, Thambu Chetty Street, Madras.

సక్రమరూపంలో బహుస్థాన విక్రయ సుంకం పునరవతరణ

బొంబై ముఖ్యమంత్రి మొరార్జీ దేశాయ్ ప్రకటన: వ్యాపారస్థుల బాధ్యతారహిత ధోరణిపై విమర్శ

బొంబయి, డిసెంబరు 11 బహుస్థాన విక్రయసుంకం సక్రమమైన రూపంలో తిరిగి అమలు జరుగుతుందనీ అప్పుడు వ్యాపారస్థులంతా దానికి అనుకూలు రవుతారనే తమ ఆశఆనీ ముఖ్యమంత్రి మొరార్జీ దేశాయి అన్నారు

ప్రస్తుతచట్టం చెల్లనేరదని హైకోర్టునిర్ణయించిన కొద్దిసేపట్లోనే ఒక బిందు జరిగింది ఆ సందర్భంలో మొరార్జీ దేశాయి అక్కడ కూడిన వ్యాపారస్థులను ఉద్దేశించి పైవిధంగా అన్నారు.

మంత్రివర్గ సమాలోచనలు

హైకోర్టు నిర్ణయం తెలిసినవెంటనే ముఖ్యమంత్రి మొరార్జీదేశాయి మంత్రి వర్గ సమావేశం జరిపి పంగతి సందర్భాలు చర్చించారు తర్వాతప్రభుత్వ న్యాయ సలహాదారులను రప్పించి సంప్రతించారు ఆర్థిక మంత్రి జీవరాజ్ మెహతా పరిస్థితిని చక్కబరిచేందుకు వెంటనే చర్య తీసుకోబడుతుందన్నారు. దీనిని వివరించడానికి నిరాకరించారు. సుప్రీంకోర్టులో అప్పీలు పై విచారణ ముగిసేవరకూ ప్రస్తుతస్థితే కొనసాగేటట్లు ఆర్డినెన్సు అమలు జరుపుతారా అన్న ప్రశ్నకుకూడా ఆయన సమాధానం చెప్పలేదు.

'వ్యాపారస్థుల బాధ్యతా రహిత ధోరణి'

బొంబాయి రాష్ట్రంలో కొత్తపన్నులంటే వ్యాపారస్థులు బాధ్యతారహిత ధోరణి ప్రదర్శిస్తున్నారని ముఖ్యమంత్రి నేడు విమర్శించారు భారతదేశంలో ఉన్న ఉత్పత్తి దారుల ఫెడరేషను వార్షికసభలో ఉపన్యసిస్తూ ఆయన వ్యాపారస్థులు తాము ప్రతికూలిస్తే పన్ను విధింపబడదని భావించడం పొరపాటనీ, అట్లా ప్రపంచంలో ఎక్కడా జరగదనీ అన్నారు పన్ను విధింపు విధానంలో ఏదైనా మార్పు కోరేటట్లయితే, వ్యాపారస్థులు ఆచరణ సాధ్యమయిన సూచనలు చేయాలిగాని, పూరికే వదిలితే లాభంవుండదు. దేశం అంతటా ఒకే స్థాయిలో పన్నులు వుండాలనేది అసంభవమైనట్టిది ఏ రాష్ట్రి ఆర్థిక, రాజకీయ, సాంఘిక పరిస్థితులనుబట్టి ఆ రాష్ట్రంలో పన్నులు వుంటాయి. కొత్తపన్నులు వేస్తే, అదినంగా డబ్బు రాబడితేగాని ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించలేదు అయితే, పన్నులు ప్రస్తుత ఆర్థిక వ్యవస్థకు ముప్పు కలిగించకుండా ప్రభుత్వం జాగ్రత్త వహిస్తున్నది. అదినపుపన్ను లద్వారా వసూలయే ప్రతిపైసా ప్రజల ఆర్థిక పరిస్థితులతో బాటుపరచడానికే వినియోగ మవుతుంది. తిక్కుణ ఫలితాలనుబట్టి కాక ఒకటిరెండేండ్లు తాళి చూస్తే ఈ సంగతి తెలుస్తుంది. అని ఆయన అన్నారు.

శాసనంచేసే అధికారం అసెంబ్లీకి లేదు

హైకోర్టు తీర్పు

బొంబాయి, డిసెంబర్ 11 బొంబాయి అమ్మకాలపన్ను చట్టం చేయడంలో రాష్ట్రశాసనసభ తన అధికారాలను మించిపోయిందని, అందువల్ల అది చెల్లదని బొంబాయి హైకోర్టువారు నేడు తీర్పు ఇచ్చారు ఇది నవంబరు 1 వ తేదీనాడు అమలులోకి వచ్చింది ప్రధాన న్యాయమూర్తి, న్యాయమూర్తి శ్రీ దీక్షిత్ ధర్మాసనంవుండి ఈ తీర్పు ఇచ్చారు.

ప్రధాన న్యాయమూర్తి ఈ తీర్పు నుఇచ్చారు దాన్ని చదవడానికి మూడుగంటలుపట్టింది ఈచట్టం ఏఒక్క అంశాన్ని ఈ తీర్పుకు దూరంగా వుంచేందుకు వీలు లేదని, అందుకు కారణం, అందులోవున్న 'అమ్మకం' అన్న మాటయొక్క నిర్వచనం చట్టం పర్యవసర్వత్రా పట్టివున్నందువల్ల, ఈ నిర్వచనాన్ని పురస్కరించుకొని, రాజ్యాంగం పన్నులు వేయరాదని నిషేధించిన వస్తువులమీదగూడా పన్ను విధింపబడటంవల్ల, ఈ చట్టం అంతా చెలదనే చెప్పక తప్పలేదని ప్రధాన న్యాయమూర్తి స్పష్టంచేసారు

ఈ కేసునుగూర్చి సుప్రీం కోర్టుకు అప్పీలు చేయుటకే అధికారాన్ని ఇస్తేందవలసిందిగా బొంబాయి అడ్వకేటు జనరల్ కోర్టువారికి లేఖ వ్రాస్తు పెట్టుకుంటారు ఈ వ్యాజ్యాన్ని బొంబాయిలో 7 మోటారు ఫరంలుకలిపి తెచ్చాయి. ఈఅమ్మకాల పన్ను చట్టం చెల్లుబాటును ఇవిన వాలు చేసాయి.

పెదనందిపాడు హైలెవెల్ చానెల్ స్కీము

మదరాసు, డిసెంబరు 12: పబ్లిక్ పర్యాటక మంత్రి రంగారెడ్డిగారు ఇవ్వాళ అసెంబ్లీలో శ్రీ కె. వెంకయ్య ప్రశ్నకు సమాధానంఇస్తూ కృష్ణ ఆనకట్ట నుండి పెదనందిపాడు హైలెవెల్ చానెల్ స్కీముగురించి ప్రభుత్వము పరిశీలించిందనీ డిపార్టుమెంటు పెద్దలనుండి ఇంకా నివేదిక అందలేదనీ తెలియజేశారు.

ప్రతికూలపక్షం బేపూచీ వైఖరి

పార్లమెంటులో నెహ్రూ విమర్శ. తీవ్ర తర్జన భర్జనలు

న్యూఢిల్లీ, డిసెంబరు 10: ఎల్ ఐ జెడ్ రాణి పట్టాభిషేక సమయంలో భారతప్రధాని నెహ్రూ ఆమెపట్ల విధేయతను ప్రకటించే ప్రమాణం చేస్తారని ఒకజర్మన్ వార్తాపత్రిక ప్రకటించిన వార్తమీద నేడు పార్లమెంటులో ప్రతికూలపక్షం విరామతీర్మానాన్ని తెచ్చింది. దానిని నెహ్రూ తీవ్రంగా ఖండిస్తూ, నిరాధారమయిన ఒకవార్తను తీసుకుని, దానిని గురించి దర్యాప్తు కూడా చేయకుండా వాయిదా తీర్మానాలను ప్రతిపాదించటం చేపూచీ తనాన్ని చాటుతున్నదని నిరసించారు

అసలు ఈఅంశంమీద ప్రతికూలపక్షం పార్లమెంటులో విరామతీర్మానం తీసుకొనిరాబోతున్నారని ఢిల్లీ ఎక్స్‌ప్రెస్ పత్రిక పేటి ఉదయమే ప్రకటించింది. ఆ అంశాన్ని క్రీమతి కృపలానీ సభలో ఉదహరిస్తూ పార్లమెంటు తెలుసుకొనటానికిముందే ఇటువంటి వార్తలను ప్రకటించటం ప్రజాసభ హక్కులకు భంగకరమని అన్నారు ఉపాధ్యక్షుడు అనంతశయనంగారు దీనితో విభేదిస్తూ అవిషయమై విచారణ జరపదలిచామని ప్రకటించారు

పండిత నెహ్రూ మాట్లాడుతూ తాముకూడా అవిషయాన్ని ప్రతిపాదిరచదలచామని అన్నారు అయితే నిరాధారమయినపత్రికావార్తలు ఆధారంగాపెట్టుకొని దానివిషయమై విచారణకూడా చేయకుండా తీర్మానాలు ప్రతిపాదించటమన్నది బాధ్యత లేకుండా ప్రవర్తించటమేనని అన్నారు దానికి ప్రతికూలపక్ష సభ్యులు అనేకమంది ఆక్షేపణలు తెలపటం, కాంగ్రెసు సభ్యులు ఎదురు ఆక్షేపణలు చేయటం మొదలైనవాటితో తర్జన భర్జనలు జరిగినవి.

తాను జర్మన్‌పత్రిక వార్తను నమ్మలేకపోయినందువల్ల విరామతీర్మానాన్ని అనుమతించలేదని డిప్యూటీ స్పీకరు అనంతశయనంగారు అన్నారు

ప్రా॥ హీరేన్‌ముఖర్జీ-మహబేళి క్షికి సంబంధించిన ప్రధానమూత్రాలనే కదిలించివేసే వార్త పత్రికల్లో పడినప్పుడు, ప్రభుత్వం దగ్గరనుంచి దానిమీద అసందిగ్ధంగా జవాబు రాబట్టాలంటే విరామతీర్మానం ఒక్కటే మార్గం మేము శాంతితో నే ప్రవర్తించాము ప్రధానే మాకు చేపూచీతనాన్ని అంటగట్టి తనహద్దులను దాటవెళ్లారు

ప్రభుత్వ మౌనం

ఎన్ సి దటర్జీ-ఈవార్తను(జర్మన్ పత్రిక ప్రకటించినవార్తను) హిందూస్థాన్ టైమ్సువంటి పేరుగల పత్రికే డిసెంబరు 6 న ప్రకటించింది అతడు వాటి పి టి ఐ వార్తాసంస్థ దానిని దేశమంతా ప్రచారంచేసింది అదిజరిగి 5 రోజులయినా ప్రభుత్వం దానిని ఖండించలేదు 5 రోజుల క్రిందట స్వల్పవ్యవధిప్రశ్నను అడగ్గా సమాధానం ఇవ్వలేదు ప్రధాని అవసరంగా లోందరపడ్డారు

నెహ్రూ-దీనిమీద విరామతీర్మానము ప్రతిపాదించటంమటుకు చాలా చాలా విపరీతమూ, అసాధారణము అయిన పద్ధతి

అమెరికన్ అధికార పత్రికలో వార్తే ఇది

చటర్జీ శ్రీమతి కృపలానీలు జర్మన్ పత్రిక వార్తను గురించి ఈవిధంగా వివరించారు

"ప్రధాని నెహ్రూ ఎలిజబెత్ రాణికి విధేయతా ప్రమాణం చేస్తారని ప్రకటించిన జర్మన్ పత్రిక వామయాపాలులేనిదికాదు ఫ్రాంక్‌ఫర్ట్‌నుంచి అమెరికన్ హైకమిషను కార్యాలయం నడుపుతున్న 'నాయ్ ట్సయిటుంగ్' పత్రిక అది అమెరికాలో ముద్రణ రాయిబార సంబంధాలు ఉన్నవి ఇటువంటి అసత్యవార్తను ప్రకటించినందుకు మన ప్రభుత్వం ఆప్రభుత్వాన్ని కనుక్కున్నదా?"

సుచేతా కృపలానీ-ప్రభుత్వం అసత్యవార్తలను ఖండించటం మామూలే ప్రధాని మీమీద అటువంటి నిందలను చేయటం విచారకరం

నెహ్రూ-ఈసమీక్షాలోచనే ఆక్షేపడుతున్నది.

సుచేతాకృపలానీ-నిజం నిజం ఈ విషయంలో ప్రధానిదగ్గర నేను గుణపాఠ నేర్చుకున్నాను.

నగరంలో బస్సుల పెంపకం

మదరాసు, డిసెంబర్ 12. పరిశ్రమలమంత్రి ఇవ్వాళ అసెంబ్లీలో శ్రీ పి శివానందంప్రశ్నకుసమాధానంఇస్తూ నగరములో బస్సులను ఎక్కువచేసే విషయం ఆలోచనలో పరిశీలనలో వుందని చెప్పారు.

ఆళవందారు హత్య కేసు

క్రైంబ్రాంచి ఫోటోగ్రాఫరు సాక్ష్యం

మదరాసు, డిశంబరు 11: ఆళవందార్ హత్యకేసులో యీదినం ప్రానిక్యూషను తరపున సి ఐ డి క్రైమ్ బ్రాంచి ఫోటోగ్రాఫర్ బాబు తమ లేఖన సాక్ష్యమిచ్చారు

తాత్కాలిక చీఫ్ అసిస్టెంటు ప్రానిక్యూటరు మహబూబ్ అలీ ప్రశ్నకు బదులుగా తమ పెనిటెన్షియరీలో 1 వ ముద్దాయి యిచ్చిన చేతి ముద్రలను ఫోటో తీసినట్లు సాక్షి బాబ్యాలం యిచ్చాడు

క్రాసుపరీక్షలో ప్రశ్నలకు సాక్షి సమాధానంయిస్తూ ఆ ఫోటో అసలు ప్రతికి 1½ వంతు పెద్దదగా ఉన్నదని అన్నాడు

యస్ జయరామన్ హెడ్ కానిస్టేబుల్ 23-9-52 నేదీని క్రైమ్ బ్రాంచి ఇన్‌స్పెక్టరు ఉత్తరవుమేరకు తాను పెనిటెన్షియరీకివెళ్లి ముద్దాయి పి పి మీనన్ రెండు చేతుల ముద్రలను తీసినట్లు సాక్ష్యం చెప్పాడు, ఆ ముద్రలను కేసు దర్యాప్తుచేసిన ఇన్‌స్పెక్టరుకు ఒప్పచెప్పాను

క్రాసుపరీక్షలో తమ ముద్దాయి చేతిముద్రలు యేరీతిగా తీసుకొన్నది సాక్షి వివరించాడు నేను నా చేయిని ఆయన చేతిమీద పెట్టి బాగా నొక్కితిని హస్తాన్ని ఆవైపు యీవైపు త్రిప్పి నొక్కలేదు ఈ ముద్రలు మా ఆఫీసులో వ్రాతకు ఉపయోగించే కాగితంమీద తీశానని అన్నాడు

క్రీకే పారంగపాణి అనే ఫోటోగ్రాఫర్ యీల్లా సాక్ష్యమిచ్చాడు నేను కమిషనరు పోలీసు ఆఫీసులో ఫోటోగ్రాఫరుగా 10 యేండ్లనుండి పనిలో మున్నాను 2-9-52 తేదీని పోలీసు ఇన్‌స్పెక్టరు రామనాథయ్యర్ ఉత్తరవు ప్రకారం జనరలు ఆసుపత్రిలో మొండెములేని నొక్కతలను ఫోటో తీయటానికి ఉదయం 9 గంటలకు వెళ్లి రెండు వైపులలో ఆ తలను ఫోటో తీశాను నేను తీసిన ఫోటో లిచే 8-9-52 వ తేదీని ఆ తలలో పంటివరుస తెలిసేలాగున ఫోటో తీశాను 11-9-52 వ తేదీని వెన్నెముకతో చేర్చబడిన తలయొక్క ఫోటో తీశాను 13-9-52 వ తలలో ఎడమ చెవిపోగు రంధ్రముచూపే చిత్రమును, కుడిచెవి చిత్రమునుకూడా తీశాను అదేరోజున తల యెడమవైపుభాగాన్ని ఫోటో తీశాను ఆ రోజునే వెన్నెముకల ఛాయాచిత్రాలనుకూడాతీశాను 15-9-52 సిమెట్రీరోడ్డు నెం. 62 యింటి ఫోటో తీశాను దానిలోని హాలుయొక్కయు, గోడమీదయుండిన రక్తం మరకలయు, వంటగది మార్గముల ఫోటోలు తీశాను వంటగది గోడమీద లంబర్ గదివెళ్లే గోడమీదకూడా రక్తపుమరకలు ఫోటోలలో నెంబర్లతో లాన తెలిసియున్నాము, 19-9-52 వ తేదీన సముద్రతీరమున బకింగ్‌హెల్ టాంకి ఎదురుగానుండి పెద్దగుండ్రాళ్లి ఫోటో తీసితిని 21 9 52 వ తేదీన రిక్షాబండి ఫోటో తీశాను 19-9-52 వ తేదీని ఆళవందార్ పర్సీసు రిజిస్టరులోని ఆయన వ్రేలిముద్రలను ఆపడి మిలిటరీ శాఖలోనుండి ఫోటోలు తీశాను. ఆ వ్రేలి ముద్రలను పెద్దగాచేసి ఫోటో తీసినాను

క్రాసుపరీక్షలో సి మెట్రీ రోడ్డు నెం. 62 గృహం లోపలి భాగములను నేను మధ్యాహ్నం 11 గంటలకు తీసితిని. అపుడు వెలుతురు ఫోటోకు ఎంతకావాలో ఆ రీతిగా నేను కిటికీ తలుపులుమూసి కావలసినంత వెలుతురు మాత్రం ఉంచుకొన్నాను వంటగది గోడలో సున్నము సాఫీగానుండక కఱుకు కఱుకుగా యున్నది. హాలు గోడమీద మార్కు చేయబడిన స్థలంలో రక్తపుమరక యుండడం ఫోటోలో ప్రస్ఫుటంగాలేదు ఆస్థలంలో యు ఓ 47 లోగాని 49 లోగాని యేవిధమైన నెంబరుగాని, వంతకాలుగాని ఫోటోలో కన్పించుటలేదు యు ఓ 58, 51 ఫోటోలలోమాత్రం కొన్ని వంతకాలు కన్పిస్తున్నవి రెండు ఫోటోలలో సున్నం పెళ్లలు క్రిందపడియున్నవి ఆళవందార్ తలను నేను ఫోటో తీసినపుడు దుర్వాసన వేస్తూ ఉండింది నోటిలో నాలుగు దంతాలు పడిపోయి యున్నవి

ప్రానిక్యూషను తరపున సాక్షిగా విచారింపబడిన నాకరు పద్మనాభన్ వారాయణన్‌ను ముద్దాయి అడ్వకేటు శ్రీయస్ కృష్ణమూర్తిగారు నిన్న మధ్యాహ్నం క్రాసుపరీక్ష చేశారు క్రాసుపరీక్షలో పద్మనాభం యీ రీతిగా చెప్పాడు నాకు తమిళం దది వేదుకు వస్తుంది వ్రాయనురాదు నేను కోయంబుత్తూరులో నా అన్నతో ఒక సంవత్సరం ఉండినాను పని లేకుండా పోమరిగా నుండినందుకు నా అన్న నన్ను తిట్టేవారు మద్రాసుకు నేను యే తేదీని లేదా యే రోజున వచ్చానో నాకు జ్ఞప్తిలేదు పంతొంబాయార్ అనే కిల్లీదుకాణదారునివద్ద ఎప్పుడు వెళ్లింది కూడా జ్ఞప్తిలేదు పి పి మీనన్ యింట్లోపనికి ఎప్పుడు చేరినో ఆ పంగతి కూడ తెలియదు నాకు ఆయన జీతంయేమి నిర్ణయించలేదు భోజనంపెట్టి బట్టలు యిస్తానన్నాడు వారు యిట్లు ఖాళీచేయటానికి ఒక నెలరోజులు ముందుగా నే నక్కడ పనికిచేరాను మీనన్ ఇన్సూరెన్సు ఉద్యోగం చేస్తున్నపంగతి నాకు తెలుసు ఆయన కంపెనీ ఎక్కడ ఉండినదీ తెలుసుగాని నే నెప్పుడూ ఆ కంపెనీకి వెళ్లలేదు

మీనన్ యింట్లో ఒకపోళా రెండు కుర్చీలు ఒక పడకకుర్చీ ఒక మేజాబల్ల ఉండినవి. అవి హాలులో ఉంచబడియుండినవి వంటగదిలో ఒక కుళాయియున్నది అయితే అందులో నీళ్లురావు. పడకగదికి ప్రక్కగా హాలులో నేను పడుకుచేవాణ్ణి

రోజూ ఉదయం 5 లేక 5-30 గం॥ లకు నిద్రలేచి వంటచేశాక 8 లేక 8-30 గంటలకు మార్కెటుకు వెళ్ళడం వాడుక. మధ్యాహ్నం 12 గంటలకు భోజనంచేసి నిద్రపోకపోవడమా లేక ఊరక కాలంగడపడమో చేసేవాణ్ణి మీనన్‌యిల్లు పరిసరప్రాంతాలు బాగా తెలుసు బాగా ప్రతిరోజూ ఉదయం సుకుమారన్ కాఫీకి వచ్చేవాడు. ఎప్పుడైనా మధ్యాహ్నం 2 గంటలప్పుడు కూడా అతడు వచ్చేవాడు. పెలవు రోజులలో మీనన్ యింట్లోనుండే సమయమున పయితం ఆయన వస్తూండేవాడు. పామానులు కొనటానికి నేను మీనన్ పెట్టెలోనుండి కావలసిన డబ్బు తీసుకొనేవాణ్ణి మిగిలిన పైకం మళ్ళీ పెట్టెలో నే ఉంచేవాణ్ణి

ఆరోజు బీచికి వెళ్ళాను రాయపురంనుండి బ్రాడ్వేకు అతిదూరాన్ హైకోర్టుకు వెళ్లాను

ప్ర: నీవు ఎన్నోసారి అగావా?

జ: నేను బీచిలో దాదాపు రెండు గంటలసేపు ఆగాను

నేను జీతంక్రింద మీనన్ వద్దనుండి డబ్బుయేమీ బడయలేదు సెంట్రల్ స్టేషన వద్ద ఆయన యిచ్చిన పైకం తప్ప నేను తీసుకోలేదు

అంతితో అవాటి విచారణ ముగిసింది.

క్రీడారంగం:

ఇండియా పాకిస్థాన్ 5 వ వెస్ట్ క్రికెట్

పాకిస్థాన్ బాటింగు ప్రారంభం

కలకత్తా డిసెంబర్ 12 ఇండియా పాకిస్థాన్‌లమధ్య జరుగుతున్న టెస్ట్ క్రికెట్ పోటీలలో కడపటిదయిన 5 వ టెస్ట్ నేడిక్కడ రన్‌జీస్టేడియంలో ప్రారంభమయింది అస్వస్థతవల్ల ఆడక పోవచ్చునని అనుకున్న లాలా అమర్‌నాథ్ కొంత నిమ్మళించి ఇండియా జట్టుకు నాయకత్వం వహించాడు అతడు టాస్ నిగలిచి పాకిస్థానని బాటింగు ప్రారంభించమని కోరాడు

బాటింగు మొదలు పెట్టిన గంటసేపట్లో పాకిస్థాన్ వికెట్ పడంలేకుండా 24 పరుగులు చేసింది ఇండియా జట్టు. అమర్‌నాథ్ (కాప్టెన్) వినూమంకడ్, ఘడ్కార్, ఉమ్రిగర్, పి సేన్, సలాం అహమద్, జి ఎస్ రమ్‌చంద్, వి ఎల్ మంజ్రేకర్, పి రాయ్ డి కె గైక్వాడ్, ఎస్ పి గుప్తే పన్నెండోవాడు దీపక్ శోధన్.

పాకిస్థాన్ జట్టు కర్దార్ (కాప్టెన్) నజీర్ మహమద్, హనీఫ్, జకర్ హుసేన్ ఇంతియాజ్, మహ్మద్, అన్వర్ హుసేన్, ఫజల్ మహమూద్ జల్ ఫికర్ అహమద్, మహమూద్ హుసేన్, అమీర్ ఇలాహీ పన్నెండోవాడు ఇస్రార్ అలీ

ఇంతకుముందు జరిగిన వాలుగు ఆటలలో ఇండియా రెండింటిలోనూ, పాకిస్థాన్ ఒక దాంట్లోనూ గెలిచినవి. మద్రాసు ఆటవాతావరణం డ్రా అయింది. ఈచివరి ఆటలో పాకిస్థాన్ గెలవకలిగితే ఇండియాతో డ్రా చేయకలుగుతుంది లేకపోతే ఇండియా రబ్బర్‌ను పాధిస్తుంది

డేవిస్‌కప్ టెన్నిస్‌లో ఇండియా-ఇటలీ పోటీ

బ్రిస్బేన్ డిసెంబరు 11 ఇంటర్ జోన్ డేవిస్‌కప్ టెన్నిస్ ఫైనల్సు పోటీలు నేడిక్కడ ఇండియా ఇటలీల మధ్య ప్రారంభి మయినవి ఈవేళ జరిగిన సింగిల్స్ పోటీలలో ఇండియా ఒక దాంట్లోనూ, ఇటలీ మరొక దాంట్లోనూ గెలిచినవి

మొదటి పోటీలో ఇటలీ ప్రతినిధి ఫాస్టోగార్డినీ ఇండియా ప్రతినిధి నరేశ్ కుమార్‌ను ఓడించాడు (6-1, 5-7, 7-5, 6-2) రెండవ పోటీలో భారత ప్రతినిధి సుమంత్ మిశ్రా ఇటలీ ప్రతినిధి లోలాండో డెల్ బెల్లోను ఓడించాడు. (7-5, 6-4, 6-1)

నేషనల్ బాస్కెట్‌బాల్

బెంగుళూరు డిసెంబరు 11: నేటి ఉదయం ఇక్కడిమద్రాసుజట్టు నేషనల్ బాస్కెట్‌బాల్ పోటీలలో ఢిల్లీ జట్టును ఒక్క పాయింటు తేడాతో ఓడించింది (23-22) దాదాపు చివరి వరకూ ఢిల్లీ జట్టుదే పైచేయిగా ఉన్నదికాని, మద్రాసు కాప్టెన్ అలెక్స్ చివరి సమయంలో విజృంభించి జట్టు గెలుపుకు తోడ్పడ్డాడు ఢిల్లీ జట్టులో నిర్మల్ సింగ్ ఒక్కడే 91 పాయింట్లను చేశాడు

తిరువాన్కూర్ కొచిన్ జట్టు పంజాబ్ జట్టు (64-27)నూ, పాయుధ బలాలజట్టు బొంబాయి జట్టును ఓడించినవి (55-43) పాయుధ బలాలజట్టులో కపూర్ 20 పాయింట్లను, భీమన్, కాదర్ లు చెరి 12 పాయింట్లనూ, పంజాబ్ ప్రతినిధి అవినాశ్ 12 పాయింట్లనూ పాధించారు బొంబాయి కాప్టెన్ సామువ్వేలు కూడా 12 పాయింట్లను సంపాదించాడు.

నేడు వాలుగోపోటీలో మైసూరు పెల్సాను ఓడించింది (42-30) మైసూరు ఆటగాడు ధరద్వాజ్ 15 పాయింట్లు తీసుకున్నాడు హైదరాబాద్ రాజపుటాజాలు 28 పాయింట్ల తేడాతో ఓడించింది. (61-33) హైదరాబాద్ ఆటగాళ్లలో మహమద్ కాదర్ 15, లతీఫ్ 14, రవూఫ్, హఫీజ్ లు చెరి 8 పాయింట్లను పాధించారు

పాయంకొలం జరిగిన 5 పోటీలలో హైదరాబాద్ మద్రాసునూ (88-24) పంజాబ్ ఢిల్లీనీ (29-28), పెప్సూ బెంగాల్‌నూ (20-14), తిరువాన్కూర్ కొచిన్ రాజపుటానును(44-21) ఓడించినవి

స్త్రీలపోటీలో మైసూరుజట్టు హైదరాబాదుజట్టును 14 పాయింట్లతో ఓడించింది (42-28) మైసూరు తరపున కోమలా లోక నాధన్ 20, వరోనికా కమ్, డెస్మాంటీ చెరి 11 పాయింట్లను పాధించారు హైదరాబాద్ తరపున తీర్ మహమద్ అలీ 1 ఇ, బెట్టీలో బో 11 పాయింట్లను పాధించారు

ఢిల్లీలో జరుగుతున్న ధ్యాన్‌చంద్ కప్ హాకీ టూర్నమెంటులో ఈవేళ ఢిల్లీ భారత జైనిక కేంద్రం జట్టు అలహాబాద్ జిల్లా జట్టును ఒక గోలుతో ఓడించి (1-0) క్వార్టర్ ఫైనల్సుకు వచ్చింది

బిలియర్డ్స్‌లో 409 పాయింట్ల బ్రేక్: లిండ్రం ప్రతిభ

మద్రాసు, డిశంబరు 11. వాలుసరోజులనుంచీ చెన్నపురి ఆంధ్ర మహాసభలో బిలియర్డ్స్ ప్రదర్శనలను ఇస్తున్న ప్రపంచ న్యూకర్ చాంపియన్ హారస్ లిండ్రం ఈ వేళ ఒకే బ్రేకులో 409 పాయింట్లను పాధించి అందరి ప్రశంసలను అందుకున్నాడు నిన్న ఇతడు 847 పాయింట్లను పాధించి దక్షిణభారత కౌన్సును, అంతకుముందు న్యూకర్‌లో 101 పాయింట్లనూ (ఇది మద్రాసు రికార్డు) సాధించాడు

లిండ్రం ప్రదర్శనల్లో ఈవేళ చివరిరోజు. ఈ వేళ అతడు అనేక రకాల ఆటను చూపించాడు

బిలియర్డ్స్‌లో వి. ఎస్ ఫ్రేయర్‌ను ఓడించాడు. (487-174), న్యూకర్‌లో లిండ్రం ఒక ఫ్రేమునూ, పి. వెంకట్రాం ఒక ఫ్రేమునూ గెలిచారు (92-58, 66-78) రెండవ ఫ్రేములో ఇద్దరూ సమానంగా చెరి 66 పాయింట్లు చేశారు వల్ల బంతి (7 పాయింట్లు) ఒక్కటే మిగిలి ఉండగా లిండ్రం తెల్లబంతీ నల్ల పక్కలను 5 సార్లు కొట్టుకుని నల్లబంతిని పంచీలో పడేటట్టు చేయాలని ప్రయత్నించి విఫలుడయినాడు.

ట్రిప్ పాట్‌లు చాలా బాగున్నవి ఈవేళ అతడు దక్షిణదేశ పర్యటన కార్యక్రమం ప్రకారం విశాఖపట్నం బయలు దేరాడు

మద్రాసు రాష్ట్రి టేబుల్ టెన్నిస్ చాంపియన్‌షిప్ పోటీలు

మద్రాసు డిశంబరు 11: డిసెంబర్ 22 వ తేదీ సోమవారంనుంచీ పీపుల్స్ పార్క్ స్టేడియంలో రాష్ట్రి టేబుల్ టెన్నిస్ ఎసోసియేషన్ ఆధ్వర్యాన రాష్ట్రి టేబుల్ టెన్నిస్ చాంపియన్‌షిప్ పోటీలు జరుగుతవి అంతిర్ జిల్లాల పోటీలుకూడ జరుగుతవి.

సహకారశాఖ ఉద్యోగులబదిలీ

మదరాసు, డిసెంబరు 12 సహకారశాఖలోని ఉద్యోగులను మూడేళ్లకొకపారి బదిలీ చేయాలని ప్రభుత్వం వుత్తర్వుచేసిందనీ ఈ వుత్తర్వు ననుసరించి ఎగ్జిక్యుటివ్ ఆఫీసర్లను సహకార సంఘాల ఇన్‌స్పెక్టర్లను ఒకేసారి మూడెళ్లకుమించి వుంచకూడదనీ ఈ వుత్తర్వు నుండి విశాఖపట్నంజిల్లా మినహాయించబడలేదనీ సహకార మంత్రి శ్రీ డి సంజీవయ్యగారు ఇవ్వాళ అసెంబ్లీలో శ్రీ కె గోవిందరావుకు తెలియజేశారు

రేడియో

ఆదివారం డిశంబర్ 14 వ తేదీ

విజయవాడ

ఉ॥ 7 తెలుగున వా॥, 7-15 మదరాసు (బి) వరె 7-30 మద్రాసు (ఎ) వరె, 8 ఆంగ్లమున వా॥, 10 15 పాకిస్థాన్, ఇండియా (క్రికెట్ మాచ్ సమీక్ష)

మ॥ 1 పాకిస్థాన్-ఇండియా(క్రికెటు మాచ్ సమీక్ష), 1 40 హిందీలో వా॥ 1-50 తెలుగున వా॥, 2 పాకిస్థాన్-ఇండియా (క్రికెట్ మాచ్ సమీక్ష), 3-20 పాకిస్థాన్-ఇండియా (క్రికెట్ మాచ్ సమీక్ష), 4 బొమ్మరిల్లు

సా॥ 5-30 మేడూరి పత్యజ్ఞాన ప్రసూనాంబ వీణ, 5-50 చల్లపల్లి రామచంద్రశాస్త్రి, 6-10 స్తానిక ప్రకటనలు వాతావరణం, 6-15 గీతావళి పోణంగిగంగ, సీత, 6-30 గ్రామస్తుల కార్యక్రమం, సీతావిజయ (హరికథ) డి దావయ్యభాగవతార్, 7 తెలుగున వా॥, 7-15 గ్రామస్తుల కార్యక్రమం సీతావిజయం (రెండవభాగం), 7-30 భజన్ (రి), 7-45 విజయవాడరేడియో ఆర్కెస్ట్రా, 8 చల్లపల్లి రామచంద్రశాస్త్రి (గాత్రం), 8-30 మేడూరి పత్య